సాహితీ గత వారంరోజుల పై విహంగ వీక్షణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హిందూజా కుటుంబ సభ్యులు నలుగురికి జైలు శిక్ష 5లో
సవాళ్లు, సంక్షోభంలో ప్రపంచ దేశాలు

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 144 పేజీలు: 10+4 వెల: 8.00

## నీట్ (యుజి) లీకేజీలపై సిబిఐ విచారణ

నేడు జరగాల్సిన నీట్ పీజీ ప్రవేశ వాయిదా

ఎన్టీయే డైరెక్టర్ సుబోధ్‌కుమార్‌ను తొలగించిన కేంద్రం




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్22:** నీట్(యుజీ)-2024 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర దర్యాప్తు కోసం కేంద్ర మంత్రిత్వ శాఖ సిబికి అప్పగిస్తూ శనివారం రాత్రి పొద్దుపోయాక ఉత్తర్వులు జారీ చేసింది. >>2



## 'నీట్' పరీక్షలపై కమిటీ

### ఇస్రో మాజీ ఛైర్మన్ రాధాకృష్ణన్ అధ్వర్యంలో ఏర్పాటు

**హైదరాబాద్, జూన్22, ప్రభాతవార్త:** దేశంలో నీట్, నెట్ పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలు, అవకతవకలు జరిగిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఆందోళన చెందుతున్న వేళ.. కేంద్రం రెమిడీ చర్యలను ప్రారంభించింది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో సంస్కరణల కోసం కేంద్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఇస్రో మాజీ ఛైర్మన్ కె రాధాకృష్ణన్ అధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది. రెండు నెలల్లో నివేదికను ఇవ్వాలని కోరింది. కమిటీలో రాధా కృష్ణన్‌తోపాటు ఎయిమ్స్ ఢిల్లీ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జేబీరావు, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ కె రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సల్, ఐఐటీ ఢిల్లీ డీన్(స్టూడెంట్ ఎఫైర్స్) ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్రవిద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్ మిగిలిన సభ్యులుగా కొనసాగుతారు. కమిటీ తన నివేదికలో ప్రవేశ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం కోసం ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్రం ప్రకటించింది. పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలు, డేటా సెక్యూరిటీ ప్రోటోకాల్స్‌లో పురోగతి, జాతీయ టెస్టింగ్ >>2

నీట్ లికేజి సుత్రధారి సంజీవ్ ముఖియా 5లో



రైల్వేప్లాట్‌ఫామ్ టికెట్లపై జీఎస్టీ మినహాయింపు

రాష్ట్రాలు కలిసివస్తే జిఎస్టీ పరిధిలోకి పెట్రోలు డీజిల్

బయటి హాస్టల్ వసతి చెల్లింపులకు రూ.20 వేల వరకూ నోట్యాక్స్

53వ జిఎస్సీ మండలి నిర్ణయాలు వెల్లడించిన ఆర్థిక మంత్రి నిర్మల

## పాలక్యాన్‌లపై 12% జీఎస్టీ

**న్యూఢిల్లీ, జూన్ 22:** కేంద్ర బడ్జెట్ రూపకలప్పనకు అభిప్రాయాల సేకరణతోపాటు 53వ జీఎస్టీ సమావేశం కూడా నిర్వహించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సమావేశం తర్వాత కీలక నిర్ణయాలనుప్రకటించారు. 53వ జీఎస్టీ మండలి సమావేశంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ఉక్కు, ఇనుము, అల్యూమినియమ్ మిల్క్ క్యాన్‌లపై 12శాతం ఒకే జీఎస్టీ శ్లాబ్‌ను అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎక్కడ వినియోగించినా కూడా 12శాతం పన్నుశ్లాబ్‌మాత్రమే అమలవుతుందని అలాగే కార్టన్ బాక్సులపైనా 12శాతం పన్నువసూలు చేయాలని నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కొత్త నిర్ణయం వల్ల హిమాచల్ ప్రదేశ్, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లోని యాపిల్ రైతులకు మేలు జరుగుతుందని జీఎస్టీ మండలి అభిప్రాయపడింది. అదేవిధంగా ఇకపై పెట్రోలు డీజిల్‌ను కూడా జీఎస్టీపరిధిలోనికి తీసుకురావాలని యోచిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వివరించారు. మాజీ ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ హయాంలోనే నిర్ణయం జరిగినా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేదని, ముందు రాష్ట్రాలు ఏకాభిప్రాయంతో వస్తే కేంద్రం జీఎస్టీ పరిధిలోకి పెట్రోడీజిల్‌ను తెస్తుందని అన్నారు. అలాగే ఫైర్‌వాటర్ స్ప్రింక్లర్లు, అన్ని రకాల తుంపర్ల పరికరాలపైనా 12శాతం జీఎస్టీని అమలు చేయాలనినిర్ణయించారు. ఇక ఇండియన్‌రైల్వేల్లోని ప్లాట్‌ఫామ్ టికెట్లపై జీఎస్టీనిమినహాయించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. బోగస్ ఇన్వాయిస్ దాఖలును కట్టడిచేసేందుకు దేశవ్యాప్తంగా బయోమెట్రిక్ ధృవీకరణను >>2



## ఎపి అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్న

### టిడిపి ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యేగా ఉన్న అయ్యన్న

### ఏడు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా అనుభవం

### ఐదు ప్రభుత్వాల్లో మంత్రిగా బాధ్యతలు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభాపతిగా సీనియర్ ఎంఎల్ఏ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం శాసనసభా సమావేశాల రెండవ రోజున ప్రొటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సభలో ఎంఎల్ఏల ప్రమాణం పూర్తి కాగానే ఈ విషయం వెల్లడించారు. నూతన స్పీకరు అయ్యన్న పాత్రుడు తెలుగుదేశం పార్టీ పుట్టిన దగ్గర నుంచి ఆ పార్టీలోనే ఉన్నారు. అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల్లో ఆయన సీనియర్ ఎంఎల్ఏగా ఆయన ఉన్నారు. టీడీపీని ఎన్టీఆర్ పెట్టిన కొత్తలో 1983 నుంచి నర్సీపట్టణం నుంచి ఎంఎల్ఏగా గెలుపొందారు. ఇప్పటి వరకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒక పర్యాయం అనకాపల్లి నుంచి ఎంపీగా గెలుపొందారు. పలు శాఖలకు గతంలో మంత్రిగా చేసారు. ఉమ్మడి ఏపీలోను, తెలంగాణా లేని ఇప్పటికి ఏపీలోను కలిపి ఆయన ఐదు ప్రభుత్వాల్లో విద్య, క్రీడలు, రహదారులు- భవనాలు, అటవీ, పంచాయతీరాజ్ శాఖల మంత్రిగా పనిచేసారు. స్పీకరు పదవికి నిన్న నామినేషన్లు స్వీకరించగా ఆయన తరపున కూటమి నేతలు నామినేషన్ పత్రాలను శాసనసభలో కార్యదర్శికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్ననాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ పాల్గొన్నారు. స్పీకరు పదవికి అయ్యన్న ఒక్కరే నామినేషన్ వేసినందున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభాపతిగా బాధ్యతలను స్వీకరించడానికి ముందు అయ్యన్న పాత్రుడు స్పీకరు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్పీకరుగా బాధ్యతలు తీసుకున్నారు. గతంలో కొన్ని మీడియాలకు సభలో ప్రవేశం లేకుండా అమలు చేసిన నిబంధనలను స్పీకరు కొట్టివేసారు. చానళ్ళు, ప్రెస్‌పై ఆంక్షలు ఉండవని శాసనసభ్యుడు దూళిపాళ్ళనరేంద్ర ఇచ్చిన లేఖకు బదులిస్తూ స్పీకరు తెలిపారు. స్పీకరుగా బాధ్యతలను స్వీకరించే సందర్భంలో ఆయనను ప్రోటెం స్పీకరు బుచ్చయ్య చౌదరి. సీఎం చంద్రబాబునాయుడు. డి. సీఎం పవన్ కల్యాణ్, >>2

## అది కౌరవ సభ.. ఇది గౌరవ సభ

### ప్రజాస్వామిక విలువలున్న నేత అయ్యన్న పాత్రుడు: ఎపి సిఎం చంద్రబాబు



**విజయవాడ,జూన్22, ప్రభాత వార్తప్రతినిధి:** శాసన సభా సంప్రదాయాలను వికృత పోకడలతో గత ప్రభుత్వం దెబ్బతీసిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. అప్పటి సభలో సమస్యలపై మాట్లాడటానికి. ప్రశ్నించడానికి ప్రతి పక్ష సభ్యులకు >>2



న్యూఢిల్లీలో శనివారం ప్రధాని మోడీతో బంగ్లా పిఎం హసీనా

## భారత్, బంగ్లా పటిష్ట బంధం

### ఉభయ దేశాల మధ్య కీలక ఒప్పందాలు

**న్యూఢిల్లీ, జూన్ 22:** భారత్‌కు పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్‌తో విభిన్న రంగాల్లో పరస్పర సహకారం మరింతగాపెంపొందించుకునేందుకువీలుగా రెండు దేశాలమధ్య ఒప్పందాలు జరిగాయి. >>2

## రూ.2,250 కోట్లివ్వండి

### ఫర్టిలైజర్స్‌పై జిఎస్టీ 5%కి తగ్గించాలి

### స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రత్యేక నిధులు ఇవ్వాలి

### గ్లోబల్ సిటీగా హైదరాబాద్ అభివృద్ధికి చేయూతనివ్వాలి

### జిఎస్టీ కౌన్సెల్ సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి



ఢిల్లీలో తెలుగు ఆర్థిక మంత్రులు పయ్యావుల, భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్22:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంప్రకారం తెలంగాణకు ఒక్కో వెనుకబడిన జిల్లాకు రూ.50 కోట్ల చొప్పున 9 జిల్లాలకు రూ.450 కోట్లు రావాల్సి ఉందని, ఈ మేరకు రూ.2,250 కోట్లు తెలంగాణ రాష్ట్రానికి ఇంకా విడుదల చేయాలని, ఈ గ్రాంట్‌ను వచ్చే ఐదేండ్ల పాటు పొడిగించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్రం దృష్టికి తీసుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం విధించే సర్‌చార్జీలు, సెస్‌ల వల్ల వచ్చే ఆదాయాన్ని మొత్తం కేంద్ర ప్రభుత్వమే వాడుకుంటోందని, దీని వల్ల రాష్ట్రాలకు అదాయం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శనివారంనాడు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జిఎస్సీ కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సర్‌చార్జీలు, సెస్‌ల వల్ల కేంద్రానికి సమకూరుతున్న మొత్తం రెవెన్యూలో వీటి వాటా 10 శాతం దాటకుండా నిబంధన విధించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాలకు ఆదాయ వనరులు పడిపోతున్నాయని, స్వయం సమృద్ధి కోసం ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సర్‌చార్జీలు, సెస్‌లలో రాష్ట్రాలకు వాటా ఇచ్చే వెసులుబాటు లేనందువల్ల ఈ మేరకు నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇంకోవైపు రాష్ట్రాలు రిజర్వు బ్యాంక్ ద్వారా ఒక అర్థిక సంవత్సరానికి తీసుకునే రుణాల పరిమితిని కేంద్ర బడ్జెట్ సమయంలోనే స్పష్టత ఇవ్వాలని కోరారు. ఇలా ముందే ఫిక్స్ చేయడం ద్వారా రాష్ట్రాలు వాటి అభివృద్ధి ప్రణాళికలకు ప్లాన్ చేసుకోవడం వీలవుతుందని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రాలకు ఇచ్చే నిధుల విషయంలో కాస్త వెసులుబాటు ఉండాలని సూచించిన డిప్యూటీ సీఎం.. జనాభా నిష్పత్తికి అనుగుణంగా కేటాయింపులు చేయాలని, ఆ ఫార్ములాపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేంద్రం నుంచి వస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు వాడుకునే వెసులుబాటు ఉండాలని, ఈ రెండూ సంపద సృష్టి, అభివృద్ధికే దోహదపడుతున్నాయని గుర్తు చేశారు. కేంద్ర పథకాలకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్రం నుంచి రూ. 4.60లక్షల కోట్లువిడుదలైతే అందులో తెలంగాణకు రూ.6,577 కోట్లు మాత్రమే వచ్చిందని, ఇది >>2

## నిరుద్యోగుల డిమాండ్లపై దృష్టిపెట్టండి



### బిఆర్ఎస్ నేత హరీష్‌రావు

### గ్రూప్-2కు రెండు వేలు, 3కి మూడు వేల ఉద్యోగాలు పెంచండి

### లక్షల ఉద్యోగాలు భర్తీ అయినా, మరిన్ని ఉద్యోగాల కోసం కాంగ్రెస్‌కు ఓటువేశారన్న మాజీ మంత్రి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్22:** కాంగ్రెస్‌ను నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం రోడ్డున పడి అలమటించాల్సిన పరిస్థితి తెచ్చారని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగుల డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డికి బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు శనివారం నాడు బహిరంగ లేఖ రాశారు. ఈ మేరకు ఏడు డిమాండ్లను లేఖలో పొందుపరిచారు. గ్రూప్1, డిఎస్సీ తదితర ఉద్యోగాల కోసం చేపట్టిన నియామక ప్రక్రియ కూడా ఉద్యోగార్థులకు చాలా ఇబ్బందికరంగా మారిందని హరీశ్‌రావు తెలిపారు. గ్రూప్1 ఉద్యోగాలకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులకు ఎంపిక చేయాలని కోరారు. గ్రూప్2కు రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్ 3కి మూడు వేల ఉద్యోగాలను పెంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇచ్చిన మాట ప్రకారం వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను గుర్తించి జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతిని కూడా వెంటనే చెల్లించాలన్నారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగుల ఆందోళన, ఆవేదనను కాంగ్రెస్ అర్థం చేసుకుంటుందని ఆశించామని, కేబినెట్ సమావేశంలో వారికి న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని ఎదురు చూశామని తెలిపారు. కానీ, అందరి ఆశలు ఆడియాశలు చేసేలా, నిరాశలోకి నెట్టేసేలా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, సమస్యల గురించి ఎలాంటి చర్చ లేకుండానే కేబినెట్ సమావేశాన్ని ముగించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాది నుంచే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని హరీష్‌రావు గుర్తు చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాట ఇచ్చారని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వివిధ శాఖల్లో 1.60 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అంతకన్నా ఎక్కువ ఉద్యోగాలు ఇస్తుందని నమ్మి మీకు ఓటేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇప్పటికి ఆరు నెలలు దాటిందని... బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలకు సంబంధించి నియామక పత్రాలు ఇచ్చారు తప్ప... కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్‌ను నమ్మి అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగాలకోసం రోడ్డునపడి అలమటించాల్సిన పరిస్థితి తెచ్చారని అన్నారు. గ్రూప్1, డిఎస్సీ >>2

## 'మహాలక్ష్మి' మార్గదర్శకాలు రెడీ

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ సర్కార్ మరో గ్యారంటీ పథకం అమలుకు సిద్ధమవుతోంది. మహిళల ఖాతాలో ప్రతీ నెలా 2,500 రూపాయల పథకానికి సంబంధించి అధికారులు మార్గదర్శకాలను సిద్ధ చేశారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతీ మహిళకు మాత్రమే వారి బ్యాంకు ఖాతాల్లో నెలనెలా ఈ మొత్తం జమకానున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం నుండి ఎలాంటి పెన్షన్లు పొందని కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే అమలు చేయాలని మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. అలాగే దరఖాస్తుదారు దారిద్ర్య రేఖకు దిగువునఉండి, తెలంగాణ నివాసి అయిఉండాలి. తప్పనిసరిగా కుటుంబానికి స్త్రీ యజమానిగా వ్యవహరించాలి. దరఖాస్తుదారు విధిగా వివాహం చేసుకుని ఉండాలి. ఒక కుటుంబం నుండి ఒక మహిళకు మాత్రమే ఈ పథకం వర్తించనుంది. దరఖాస్తుదారు కుటుంబ సంవత్సర ఆదాయం 2 లక్షల రూపాయల కంటే తక్కువ ఉండాలి. ఇక ఈ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నట్లు తెలుస్తోంది.

చంద్రబాబుతో పోటీ పడదాం..

బసవతారకం కేన్సర్ హాస్పిటల్ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ 3లో



మియాపూర్ ప్రభుత్వ భూమిలో భారీగా గుమిగూడిన పేదలు

## మియాపూర్ భూముల్లో మరో అలజడి

### ఇళ్ల స్థలాల ఆశచూపి దండుకుంటున్న ముఠా..

జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన పేదలు

భారీగా పోలీసుల మొహరింపుతో ఉద్రిక్తత లాఠీచార్జ్

స్పందించని హెచ్ఎండిఎ.. సమస్య తీవ్రతరం

**సైబరాబాద్ ప్రతినిధి, జూన్ 22 ప్రభాతవార్త:** హైదరాబాద్ హైటెక్‌సిటీ సమీపంలోని మియాపూర్ ప్రభుత్వ భూముల్లో మరోమారు అలజడి మొదలైంది. నగర పరిసర ప్రాంతాల్లోని వివిధ జిల్లాలకు చెందిన పేదలు వేలాదిగా తరలివచ్చి ఇక్కడి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించడం హెచ్ఎండిఎ అధికారులు పోలీసుల సహాయంతో వారిని చెదరగొట్టేందుకు ప్రయత్నించడం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. సొంతింటి భాగ్యానికి నోచుకోని పేదల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారివద్దనుంచి డబ్బులు దండుకుంటూ కోర్టు వివాదంలోవున్న ప్రభుత్వ భూమిని వారికి ఎరగావేస్తున్న ముఠా ఈ దురాగతానికి ఒడిగడుతోంది. నెల రోజులుగా అడపాదడపా కొంతమంది పేదలు వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి ప్రభుత్వ భూమిలో నాలుగువైపులా నాలుగు కర్రలు నాటి వాటికి పాత చీరలు కడుతూ ఆస్థలం తమ ఆధీనంలో ఉందని భావిస్తుండగా ఆదిలోనే వారినిఅడ్డుకోవడంలో హెచ్ఎండిఎ అధికారులు విఫలమయ్యారు. దీంతో మియాపూర్‌లో 545ఎకరాల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేస్తే అది సొంతమవుతుందన్న వార్త నిరుపేద వర్గాలవారికి చేరడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. శుక్రవారం వందలాదిగా మహిళలు శేరిలింగంపల్లి తహసిల్దారు కార్యాలయం వద్ద బైఠాయించగా శనివారం మధ్యాహ్నానికి వేలాదిగా మహిళలు మియాపూర్ ప్రభుత్వ భూమిలో గుమిగూడారు. ఈవిషయం తెలుసుకున్న హెచ్ఎండిఎ, రెవెన్యూ అధికారులు సైబరాబాద్ పోలీసుల సహాయంతో ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించడంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. అక్కడున్నవారిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయతి ్నంచగా కొందరు యువకులు ప్రతిఘటిస్తూ రాళ్లు రువ్వడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. ఈఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.

శేరిలింగంపల్లి మండలంలోని మియాపూర్ జంట సర్వేనెంబర్లు 100,101లలో 545ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. దశాబ్దాల క్రితం కొందరు అధికారులు, కిందిస్థాయి సిబ్బంది చేసిన తప్పిదానికి ఉన్నట్టుండి హక్కుదారులు పుట్టుకొచ్చి ఈ భూముల వ్యవహారం న్యాయస్థానాల వరకు వెళ్లింది. చివరగా 2003వ సంవత్సరంలో హైకోర్టు ఈ భూములు ప్రభుత్వానివేనంటూ స్పష్టమైన తీర్పు ఇచ్చినా, ఆశచావని బడాబాబులు సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేశారు. ఈభూములపై సుప్రీంకోర్టు స్టేటస్‌కో >>2



శనివారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా

# పాలక్యాన్‌లపై 12% జీఎస్టీ

>> అమలులోకి తీసుకురావాలనినిర్ణయించారు. ఆధార్ సాయంతో బయోమెట్రిక్ ధృవీకరణ అమలుకు తెస్తామని తెలిపారు. బోగస్ ఇన్‌పుట్‌ట్యాక్స్ క్లెయిమ్‌లు, బోగస్ ఇన్వాయిస్‌లను నివారించవచ్చని తెలిపారు. అలాగే చిన్నమొత్తం పన్ను చెల్లింపుదారులకు గడువు తేదీని జూన్30వరకూ పొడిగించారు.జీఎస్టీఆర్4దాఖలుకు 2024-25 ఆర్థికసంవత్సరం నుంచి ఈ పొడిగింపు అమలుకువస్తుందన్నారు. పన్ను డిమాండ్‌నోటీసులపై పెనాల్టీలు, వడ్డీలను కూడా రద్దుచేయాలని జీఎస్టీ మండలి సిఫారసుచేసింది. అలాగే విద్యాసంస్థలకు బయట ఉన్న హాస్టల్ వసతి చెల్లింపులపై జీఎస్టీ పరిమితిని సేవారుసుంల పరిమితి నెలసరి 20వేలవరకూ పెంచింది. అదేవిధంగా లిటిగేషన్‌లను తగ్గించేందుకు వ్యవస్థలకు మరింత పరిమితులు పెంచింది. జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ అథారిటీలకు 20 లక్షలవరకూ పెంచింది. హైకోర్టుల్లో కోటిరూపాయలు, సుప్రీంలోదాఖలుచేసే కేసులు రెండుకోట్లకుపైబడి ఉండాలనినిర్ణయించింది. అలాగే అప్పీల్ దాఖలుకు ముందుగాచెల్లించే ధరావత్తును కూడా తగ్గించింది. సిజిఎస్టీకి 25 కోట్లు, ఎస్జీఎస్టీకి 25కోట్లుగా ఉన్న ధరావతు మొత్తం సిజిఎస్టీ, ఎస్జీఎస్టీలకు 20 కోట్లుగా నిర్ణయించింది. రైల్వేల్లో బుక్‌చేసుకున్న రూమ్‌లపైనా వెయిటింగ్‌రూమ్ ఛార్జీలపైనా, క్లోక్‌రూమ్ ఛార్జీలపైనాజీఎస్టీ వసూళ్లను మినహాయించింది. ఇంట్రా రైల్వే సేవలు, బ్యాటరీసాయంతో నడిచే వాహనాల సేవలకు మాత్రం సేవారుసుం వసూలుచేస్తారు. పన్నురేట్ల క్రమబద్ధీకరణకు నియమించిన మంత్రుల బృందానికి (జీఓఎం) బీహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి సామ్రాట్‌చౌదరిని ఛైర్మన్‌గా నియమించినట్లు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

# అది కౌరవ సభ.. ఇది గౌరవ సభ

>> వైకాపావల్లేదన్నారు. దూషణలు,బూతులు,వెకిలిచేష్టలతో సభ విలువలను దిగజార్చారన్నారు. ప్రభుత్వ విధానాల విఫలతపై మాట్లాడాలనుకుంటే దాడికి పాల్పడేవారన్నారు.అత్యంత నీచమైన మాటలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేసారన్నారు.పవన్ కళ్యాణ్‌ను సభ గేటు దాట నివ్వమన్నారు.నన్ను సభలో తీవ్ర అవమానానికి గురిచేసారన్నారు.శాసనసభ బాధ్యతతో కూడిన, ప్రజాస్వామ్యం పట్ల సీనియర్ శాసనసభ్యుడు,బలమైన వర్గాలకు చెందిన అయ్యన్నపాత్రుడు స్పీకర్ కావడం అభినందనీయమన్నారు. శనివారం శాసనసభ రెండవ రోజు సమావేశంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ మాట్లాడిన సీఎం చంద్రబాబు గత సభలో అంశాలను ప్రస్తావిస్తూ 9సార్లు శాసనసభ్యునిగా గెలిచాను.నాలోక్సిసార్లు అవకాశాలు తెలుగురాష్ట్రాలో ఎవ్వరికి దక్కలేదన్నారు. గత సభలో తనను కురు సభ కన్నా హీనమైన రీతిలో అవమానపరిచారు.ఇక సభలోకి రానని బయటకు వచ్చేసారు.మళ్ళీ గౌరవ సభలోకే వస్తానన్నాను.ప్రజల ముందు తన బాధ,గోడు చెప్పుకునే సందర్భంలో ఉద్వేగానికి గురైన కన్నీరు పెట్టుకున్నాను.,ప్రజలు నా ఆవేదనను తమదిగా స్వీకరించారు. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్,పవన్‌ను అసెంబ్లీ గేటు తాకనివ్వమన్నారు 21 సీట్లుకు పోటీ చేసి 21 సీట్లు సాధించారు.పవన్ ఎక్కడ తగ్గాలో ,ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి అన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేష్,అయ్యన్నపాత్రుడు,అనిత వంగలపూడి తదితరులు ప్రసంగించారు. ఈ సభకు 11మంది వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల:ఏలు ఎవ్వరు హాజరు కాలేదు.

## భారత్, బంగ్లా
# పటిష్ట బంధం

>> భారత్‌లోపర్యటిస్తున్న బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయి అనేక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఇరుదేశాలమధ్య జరిగిన ఒప్పందాల్లో డిజిటల్ రంగంలో మరింతగా సహకారం పెంపొందించుకోవాలని నిర్ణయించారు. హరితభాగస్వామ్య విధానాలకే ఎక్కువ ప్రాధాన్యత తనివ్వడంతోపాటు రెండువైపులా రైల్వే కనెక్టివిటీపైనా ఒప్పందం చేసుకున్నారు. కొత్తరంగాల్లో పరస్పర సహకారంకోసం ఇరు దేశాల్లో విస్తృత చర్చలుజరిగాయని ఇరువురు ప్రధానులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

రెండుదేశాల యువత కూడా లబ్దిపొందేవిలుగా హరితభాగస్వామ్యం, డిజిటల్‌భాగస్వామ్యం, బ్లూ ఎకానమీ, అంతరిక్ష రంగాల్లో పరస్పర సహకారం మరింతగా పెంపొందించాలనినిర్ణయించినట్లు ప్రధానిమోడీ చెప్పారు. బంగ్లా ప్రధానిషేక్ హసీనా మాట్లాడుతూ తమ దేశానికి కీలకభాగస్వామ్యదేశం భారత్ అని ఒక నమ్మకమైన మిత్రదేశమని వెల్లడించారు. బంగ్లాదేశ్‌కు భారత్‌తో మెరుగైన సంబంధాలే కోరుకుంటున్నట్లు తెలిపారు. 1971లో జరిగిన విముక్తి పోరాటం తర్వాత రెండు దేశాలమధ్య ఈ స్నేహబంధం మరింత మెరుగుపడిందన్నారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో భారత్ పాత్రపై ఇప్పటికీ మరిచిపోలేమని, తమ దేశంభారత్‌కు రుణపడి ఉంటుందన్నారు. ఆనాటి యుద్ధంలో ప్రాణత్యాగంచేసిన అమర వీరులకు హసీనా ఘననివాళులర్పించారు.

రక్షణ, వాణిజ్యం, కనెక్టివిటీరంగా ల్లో విస్తృత చర్చల అనంతరం ఒప్పందాలు జరిగాయని, అలాగే నదీజలాల భాగస్వామ్య మ్యం, ఇంధనం, విద్యుత్; ప్రాంతీయ, అంత ర్జాతీయ అంశాల్లో పరస్పర సహకారం పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు బంగ్లా ప్రధాని చెప్పారు. భారత్‌లో కొత్తప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి విదేశీ నేతగా ఆమె భారత్‌లోపర్యటించారు. ఉదయం రాజ్‌ఘాట్‌ను సందర్శించి మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. హిందూమహాసముద్ర ప్రాంతంలో బంగ్లాదేశ్ టాప్ ఏడు దేశాల్లో కీలకంగా నిలిచింది. అలాగే టాప్ ఏడుగురునేతల్లో హసీనా కీలక నేతగా ఉన్నారు. ప్రధానిమోడీ ప్రమాణస్వీకారం, కేంద్ర మంత్రుల ప్రమాణస్వీకారానికి కూడా ఆమె హాజరయ్యారు.

# రూ.2,250 కోట్లివ్వండి

>> 1.4శాతం మాత్రమేనని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పన్ను విధానం వల్ల రాష్ట్రాలకు ఆదాయం తగ్గినట్లు తెలిపారు.

రాష్ట్రానికి ప్రయోజనం కలిగేలా జీఎస్టీ కౌన్సిల్‌లో సూచనలు చేసినట్లు చెప్పారు. కేంద్ర ప్రయోజిత పథకాలపై పునఃసమీక్ష చేయాలని కోరామన్నారు. మూలధనం వ్యయాన్ని పెంచి పథకాలు కొనసాగించాలని,కొన్నిపథకాలను, కేంద్ర పథకాలపై పునఃసమీక్ష చేసి కొత్త పథకాలు తీసుకురావాలని కోరినట్లు చెప్పారు. నిరుద్యోగం పెరుగుతున్నందున తగిన ఉపాధి అవకాశాలు లభించేలా యువతకు ఉపాధి అవకాశాలు పెంచే స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించాలని కోరామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నదని గుర్తు చేశారు. ఇది సానుకూల ఫలితాలను ఇస్తున్నందున కేంద్ర ప్రభుత్వం ఈ ప్రణాళికకు ప్రత్యేక సాయం పేరుతో నిధులను రాష్ట్రానికి ఇవ్వాలని కోరారు. దేశంలో ప్రజల మధ్య ఆదాయ అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెనుకబడిన జిల్లాలకు నిధుల కేటాయింపు పెంచాలని, తెలంగాణకు మరిన్ని నవోదయ పాఠశాలలు పెంచాలని కోరామన్నారు. మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు కేంద్ర సహకారం కోరామన్నారు. పెట్రోలియంపై జీఎస్టీ 18 నుంచి 5శాతానికి తగ్గించాలని కోరినట్లు చెప్పారు. రాష్ట్ర సమస్యలపై మరోసారి నిర్మలా సీతారామన్‌ను కలుస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

దేశ వ్యాప్తంగా నిరుద్యోగం, సామాజిక అసమానతలు పెరిగిపోతున్నాయని,అభివృద్ధికి ఈ రెండూ ప్రధాన సవాళ్లుగా మారాయని ఆయన పేర్కొన్నారు. విటిపై దృష్టి పెట్టి తగిన విధాన నిర్ణయాలు తీసుకోవడం తప్పనిసరి,ఆదాయ పంపిణీలో అసమానతలు తీవ్ర స్థాయిలో ఉన్నందున కేంద్ర బడ్జెట్ దీనిపై ఫోకస్ పెట్టాలని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకుల కారణంగా దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నదని, దీనికి కేంద్ర బడ్జెట్‌లో పరిష్కారం కనిపించాలని సూచించారు.రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేంద్ర సంక్షేమ పథకాల కింద తెలంగాణకు రావాల్సిన రూ.495 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయాయని,వీటిని సెటిల్ చేస్తామంటూ గతంలోనే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చినా ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయిందని, వెంటనే దీన్ని ఫైనల్ చేయాలని కోరారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఆవిష్కృతమవుతున్నందున కేంద్రం నుంచి కూడా ఇతోధిక సాయం అందాలన్నారు.

# నిరుద్యోగుల డిమాండ్లపై దృష్టిపెట్టండి

>> తదితర ఉద్యోగాల కోసం చేపట్టిన నియామక ప్రక్రియ కూడా ఉద్యోగార్థులకు చాలా ఇబ్బందికరంగా మారిందని హరీశ్‌రావు తెలిపారు. కనీసం వారు చేస్తున్న విజ్ఞప్తిని వినే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లేకపోవడం శోచనీయమని అన్నారు. బాధ్యతగల ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉద్యోగార్థులకు సంబంధించిన కొన్ని కీలకమైన సమస్యలను,బాధలను,వినతులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. జూలై చివరి వరకు డిఎస్సీ పరీక్షలు ఉన్నాయని, ఆగస్టు 7,8 తేదీల్లో గ్రూప్2 పరీక్ష ఉందని, ఏడు రోజుల గ్యాప్ మాత్రమే ఉన్నందున అభ్యర్థులు ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నామని అంటున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల పరీక్షల తేదీల మధ్య ఎక్కువ వ్యవధి ఉండేలా షెడ్యూల్ సమరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు లక్షల ఉద్యోగాల జాబ్ కాలెండర్ ప్రకటించాలని కోరారు. 11వేల టీచర్ పోస్టుల భర్తీకి కాకుండా గతంలో హామీ ఇచ్చినట్లు మొత్తం 25వేల టీచర్ పోస్టులల భర్తీకి మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.4000 చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వాలని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకున్న బకాయి మొత్తం సహా నిరుద్యోగ భృతిని నెల నెలా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జీవో 46 ద్వారా ఏర్పడ్డ సమస్యలను పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే ఈ అంశాలపై దృష్టి పెట్టి తగు న్యాయం చేయాలని కోరారు.



శనివారం పాట్నాలో జరిగిన 'ఆమ్ మహోత్సవ్'లో మామిడిపండ్లను పరిశీలిస్తున్న సిఎం నితీష్‌కుమార్

# మియాపూర్ భూముల్లో మరో అలజడి

>> మంజూరు చేయగా అప్పటి ప్రభుత్వం ఈ భూముల పరిరక్షణ బాధ్యతను అప్పటి హుడా చేతిలో పెట్టింది. కాలక్రమంలో హుడా హెచ్‌ఎండిఏగా రూపాంతరం చెందగా ఆవిభాగం అధికారులే ఈ భూముల పరిరక్షణ బాధ్యతను మోస్తున్నారు. హెచ్‌ఎండిఏతోపాటు స్థానిక రెవెన్యూ విభాగం సైతం సమిష్టిగా ఈభూముల పరిరక్షణ బాధ్యతలు చేపడుతున్నాయి. ఇదిలావుండగానే ఆరేళ్ల క్రితం గత ప్రభుత్వ హయాంలో ఇవే భూములపై అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరుగగా ఈవ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఈవ్యవహారం అసెంబ్లీని సైతం కుదిపేయగా వేలకోట్ల ఈ కుంబకోణంలో పాత్రుడైన సబ్‌రిజిస్ట్రార్‌ను సస్పెండ్‌చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోగా అప్పటికైనా కనీసం ఈభూముల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

**అధికారుల నిర్లక్ష్యంతోనే...**

రిజిస్ట్రేషన్ వ్యవస్థలోవున్న లొసుగులను ఆసరాగా చేసుకొని ఈస్థలం చుట్టూ ఉన్న ప్రైవేటు సర్వేనెంబర్లలో ఏర్పాటైన కాలనీల లేఅవుట్‌లకు బైనెంబర్లు వేస్తూ కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకొని ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేయడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఇవే స్థలాలకు జిహెచ్‌ఎంసి అధికారులు సైతం అందినకాడికి దండుకుంటూ అనుమతులు మంజూరు చేస్తుండడంతో యధేచ్ఛగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఈవిషయమై ప్రభాతవార్త గత రెండు దశాబ్దాలుగా కోకొల్లలుగా కథనాలు వెల్లడిస్తూనేవున్నా కంటితుడుపు చర్యగా అక్రమ నిర్మాణాలను కూలగొడుతున్న హెచ్‌ఎండిఎ, రెవెన్యూ అధికారులు వెంటనే హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేస్తామని చెబుతూ ఆతర్వాత అటువైపు చూడటంలేదు. ఇదే అదునుగా కబ్జాదారులు రెచ్చిపోతూ విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈవిషయమై ఈయేడాది మార్చి 18వ తేదీన 'వేలకోట్ల విలువైన ప్రభుత్వ స్థలంలో హెచ్‌ఎండిఎ అధికారుల దొంగాట' అనే శీర్షికన ప్రభాతవార్త ప్రత్యేక కథనం వెలువరించి పలుమార్లు వత్తిడి చేయడంతో విధిలేని పరిస్థితిలో ముందుకు వచ్చిన హెచ్‌ఎండిఎ అధికారులు స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి జాయింట్ సర్వే నిర్వహించి పలు అక్రమ భవనాలను గుర్తించి కూడా చర్యలు తీసుకోలేదు. దీంతో మే 24వ తేదీన 'కబ్జారాయుళ్ల కొమ్ముకాస్తున్న హెచ్‌ఎండిఎ' పేరిట మరో కథనం వెలువరించడంతో కంటితుడుపు చర్యగా కూల్చివేతలు చేపట్టారు. ఇందులోకూడ భారీ భవనాల జోలికి వెళ్లకుండా నామమాత్రంగా కూల్చివేతలు చేపట్టారు. హెచ్‌ఎండిఎ అలసత్వాన్ని ఆసరాగా చేసుకొని రెచ్చిపోతున్న మరికొంతమంది కబ్జాదారులు ప్రస్తుతం అమాయకులను సైతం ఇవే భూములమీదకు ఉసిగొల్పుతున్నారు.

**గత ప్రభుత్వం మోసంచేసిందని...**

తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, అందుకే మియాపూర్‌లోవున్న వందలాది ఎకరాల ప్రభుత్వ స్థలంలోకి తాము ఇంటిస్థలం కోసం వచ్చామని ఇక్కడకు చేరుకున్న పలువురు మహిళలు పేర్కొన్నారు. కొందరు తమ రేషన్‌కార్డులు జీరాక్స్ తీసుకొని తమవద్ద రెండువేల రూపాయల వరకు వసూలు చేశారన్నారు. తమ సమస్య ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి తమకు ఇంటి స్థలం కేటాయించాలని కోరారు.

**పాముకాటుతో మహిళ మృతి**

కాగా శుక్రవారం ఇక్కడ స్థలంకోసం వచ్చిన ఓ మహిళను పాము కాటువేయడంతో ఆమె మధ్యరాత్రి మృతిచెందిందని ఇక్కడకు వచ్చినవారు తెలిపారు. ఆ మహిళకు చెందిన వివరాలు తమకు తెలియదన్నారు. అయితే ఇక్కడి ప్రభుత్వ భూమి పూర్తిగా చెట్ల పొదలతో చిన్నపాటి అడవిని తలపిస్తున్నట్లుగా ఉండడంతో ఇక్కడ విష సర్పాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కాగా తమకు సొంతింటి స్థలం దుక్కుతుందనే ఆశతో అభాగ్యులు ఇక్కడకు వచ్చి ప్రాణాలసైత పోగొట్టుకోవడం విషాదంగా మారింది.

**ముఠాపై కేసులు నమోదు**

మియాపూర్ బస్సుడిపో ముందు ఓ కంటెయినర్‌లో హోటల్ నడుపుకుంటున్న తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సంగీత అనే మహిళతోపాటు మరికొంతమందిపై హెచ్‌ఎండిఎ సైట్‌ఆఫీసర్ గౌతమ్ ఇచ్చిన ఫిర్యాదుతో మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పేదలను ప్రభుత్వ భూమిలోకి ఉసిగొల్పుతున్నారన్న నేరంపై సంగీతతోపాటు సీత, స్వప్న,పద్మ,తిమ్మమ్మ,సిద్ధు, అంజన్‌కుమార్,రాజశేఖర్ తదితరులపై 447,427,186,సెక్షన్ 3,4 పబ్లిక్ ప్రాపర్టీ డ్యామేజ్ చట్టం కింద మియాపూర్ ఇన్‌స్పెక్టర్ కేసు నమోదు చేశారు. ఈనెల 19వ తేదీన హెచ్‌ఎండిఎ సైట్‌ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదుతో సంగీత,సుగుణమ్మ, మునీర్,నర్సింగరావులపై 353,427,447 సెక్షన్లకింద కేసు నమోదు చేశారు.

**పేదలకు ఈస్థలాలను ఇవ్వలేం..**

సుప్రీంకోర్టులో స్టేటస్‌కో ఉన్న ఈ స్థలాలను పేదలకు ఇచ్చే అవకాశం ప్రభుత్వానికి లేదని, కొందరు ముఠాగా ఏర్పడి డబ్బులకోసం అమాయకులను మోసగిస్తున్నారని వారి మాటలను ఎవరూ నమ్మొద్దంటూ హెచ్‌ఎండిఎ ఎస్టేట్ అధికారి వీరారెడ్డి ఘటనా స్థలంలో పేదలకు తెలిపారు. ఇక్కడి స్థలాలమీదకు వస్తే కోర్టు ధిక్కరణ నేరం అవుతుందని పేర్కొన్నారు. కాగా డబ్బులు వసూలు చేసి అమాయకులైన పేదలను ఈ స్థలంమీదకు ఉసిగొల్పేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాదాపూర్ జోన్ అదనపు డిసిపి జయరామ్ హెచ్చరించారు. ఇక్కడ పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-06-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.3.26,
పూర్వాషాఢ సా.5.03,
వర్జ్యం రా.12.40-2.11,
దు.సా.5.03-5.56,
శుభసమయం : ఉ.11.30-12.00,
సా.6.50-7.20
రాహుకాలం : సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వ్యూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** కొత్త వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. నూతన వస్తుకొనుగోలు

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'నీట్' పరీక్షలపై కమిటీ

>> ఏజెన్సీ పనితీ రుపై కమిటీ తన సిఫారసులను కేంద్రానికి సమర్పించనుంది. నీట్, నెట్ ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్‌అవడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్రం ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్(ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024ను అమ ల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఎవరైనా చట్ట విరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా నేరంగా పరిగణిస్తారు. ఇందుకు పాల్పడిన బాధ్యులకి 5 నుంచి 10 ఏళ్ళ వరకు జైలు శిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించేలా చట్టం తీసుకొచ్చారు. చట్టం తీసుకొచ్చిన తరువాత ఇప్పుడు నీట్ ప్రశ్నాపత్రం లీకైంది. దీనిపై బీహార్ పోలీసులు విచారణ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

# సిబిఐ విచారణ

>> జూన్ 23(ఆదివారం)న దేశ వ్యాప్తంగా జరగాల్సి న నీట్-పీజీ ప్రవేశ పరీక్ష వాయిదా పడింది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ పరీక్ష వాయిదా వేసినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. కొత్త తేదిని త్వరలోనే ప్రకటిస్తామని చెప్పింది. విద్యార్థులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేస్తున్నాం, విద్యార్థుల ప్రయోజనాల కోసం,పరీక్షా ప్రక్రియలో పారదర్శకతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం' అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, నీట్ అవకతవకలపై కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్‌కుమార్‌పై వేటు వేసింది. నీట్(యుజీ), యుజిసి నెట్ ఎగ్జామ్స్ లీకేజీ ఆరోపణలతో ఆయనను డీజీ పదవి నుంచి తొలగించింది. ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ ఎండీగా ఉన్న కేరళ క్యాడర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రదీప్‌సింగ్ ఖరోలాకు అదనపు బాధ్యతలు అప్పగించింది. నీట్,నెట్ పరీక్షల నిర్వహణపై ఎన్‌టిఏపై తీవ్ర ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. పేపర్ లీకేజ్ వల్ల ఇప్పటికే యుజిసి నెట్‌ను ఎన్టీయే రద్దు చేసింది. యుజీసీ నీట్,నెట్ పరీక్షల లీకేజీపై ఆందోళనలతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణకు హైలెవల్ కమిటీని కేంద్ర విద్యాశాఖ ఏర్పాటు చేసింది.

# స్పీకర్‌గా అయ్యన్న

>> మంత్రులు అచ్చెన్న నాయుడు, సత్యకుమార్‌లు ఆనందంతో ఆలింగన చేసుకున్నారు. స్పీకరుగా బాధ్యతలు స్వీకరించిన అయ్యన్నపాత్రుడు పార్లమెంటరీ సంప్రదాయాలు తెలిసిన వ్యక్తి అని అంటూ సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఉన్నత విలువలు కలిగి చట్టసభ అంటే గౌరవం కలిగే రీతిలో సభను నిర్వహించాలని డి.సీఎం పవన్ కల్యాణ్ కోరారు.ఆయన నిబద్ధత అందరికి ఆదర్శం కావాలన్నారు. మంత్రులు నారా లోకేష్,అచ్చెన్ననాయుడు. అనిత వంగపూడి. సత్యకుమార్ యాదవ్ తదితరులు అయ్యన్నను అభినందిస్తూ మాట్లాడారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 251123
2nd Prize Rs.7000/- 99175
3rd Prize Rs.3500/-
00459 04628 06555 23219 45158
58469 66406 66903 69962 84032
4th Prize Rs.200/-
2989 3139 5661 5886 6603 6803 7505
8236 8456 9387
5th Prize Rs.100/-
0309 0419 4495 5058 6259 6852 7201
8380 9061 9969
6th Prize Rs.50/-
0107 0955 2434 3665 4939 6848 8893
0111 1097 2516 3686 5090 7313 8912
0138 1110 2545 3712 5421 7772 9112
0228 1323 2892 3912 5553 7988 9124
0240 1397 2905 3914 5650 8005 9174
0466 1478 3206 4179 5789 8089 9329
0534 1632 3233 4261 5805 8231 9396
0560 1685 3261 4453 6171 8272 9431
0609 1865 3329 4465 6321 8291 9552
0648 1948 3354 4688 6448 8303 9607
0656 2014 3396 4695 6550 8310
0710 2073 3407 4736 6620 8520
0817 2251 3549 4817 6748 8651
0892 2350 3589 4884 6787 8660
0899 2415 3605 4892 6807 8797

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 485640
2nd Prize Rs.7000/- 32547
3rd Prize Rs.3500/-
13592 16659 21182 21446 21618
23341 32977 42596 59896 83933
4th Prize Rs.200/-
0120 1594 3075 4722 4917 5314 5607
5968 7618 9987
5th Prize Rs.100/-
1477 3128 4222 4759 4928 6095 7605
8441 9220 9819
6th Prize Rs.50/-
0026 1486 2791 4877 6249 7747 8818
0069 1784 2792 4958 6261 7814 8990
0198 1804 2856 5065 6352 7821 9067
0241 1944 2922 5100 6731 7944 9351
0473 1959 3236 5292 6784 8003 9465
0541 2124 3330 5308 6892 8038 9548
0661 2200 3608 5386 7084 8052 9609
0672 2282 3772 5586 7187 8109 9951
0704 2412 3858 5624 7248 8128 9990
0749 2530 4394 5878 7344 8234 9996
0931 2536 4438 6038 7359 8320
0944 2541 4534 6040 7365 8578
1191 2663 4585 6173 7430 8593
1255 2680 4673 6231 7494 8720
1474 2759 4772 6234 7495 8737

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 982221
2nd Prize Rs.7000/- 63593
3rd Prize Rs.3500/-
12135 24693 27740 31207 31760
45109 45290 72209 72514 74359
4th Prize Rs.200/-
2000 2104 3601 3690 4503 5902 6829
6973 6986 9168
5th Prize Rs.100/-
0546 1396 1450 3835 4225 4864 5370
5947 8535 9378
6th Prize Rs.50/-
0024 1401 3179 4490 6422 7299 9258
0039 1486 3207 4651 6457 7359 9259
0180 1509 3293 4764 6489 7413 9291
0207 1519 3531 5016 6494 7489 9315
0238 1574 3729 5122 6560 7499 9357
0553 1664 3885 5322 6562 7550 9383
0738 1853 3941 5381 6684 7636 9519
0757 1877 3971 5418 6753 8084 9680
0867 1882 4042 5435 6771 8423 9778
1146 2036 4133 5583 6784 8431 9831
1206 2160 4227 5613 6806 8439
1211 2532 4278 6050 6899 8870
1281 2806 4334 6074 6963 8958
1381 2820 4350 6168 7085 8981
1398 2850 4400 6212 7161 9137

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 651447
2nd Prize Rs.7000/- 24724
3rd Prize Rs.3500/-
01440 03795 16111 32802 34104
46446 49583 58582 77198 90132
4th Prize Rs.200/-
0343 0839 2170 5792 5854 6304 8069
8291 8899 8911
5th Prize Rs.100/-
0465 1021 1683 2310 3638 4159 5644
6341 7291 9846
6th Prize Rs.50/-
0088 1621 2457 4131 5886 7477 9304
0091 1649 2490 4196 5947 7511 9376
0096 1867 2614 4208 6130 7582 9392
0100 1884 2759 4235 6168 7769 9412
0218 1893 2845 4251 6327 7978 9508
0240 2049 3079 4282 6373 8014 9594
0299 2069 3140 4438 6413 8046 9758
0754 2083 3147 4565 6525 8257 9818
0884 2101 3329 4774 6752 8686 9855
0949 2117 3515 4892 6782 8761 9920
1011 2178 3765 4897 6944 8817
1196 2183 3769 5031 6996 8955
1529 2190 3814 5780 7156 9087
1565 2196 4018 5812 7281 9185
1569 2347 4095 5860 7392 9204

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 343738
2nd Prize Rs.7000/- 01204
3rd Prize Rs.3500/-
12379 17416 23899 24860 26317
51540 69795 76500 77287 92756
4th Prize Rs.200/-
1359 1919 4159 5416 6492 7744 8021
8512 8629 9325
5th Prize Rs.100/-
0611 1390 2669 3280 3303 3915 5076
5652 6273 7281
6th Prize Rs.50/-
0030 1209 3574 4959 6580 7759 9395
0186 1297 3603 5241 6657 7879 9398
0218 1304 3688 5433 6723 8019 9516
0318 1578 3696 5552 6861 8055 9554
0326 1682 3817 5557 6982 8431 9635
0413 1751 3846 5633 6997 8655 9703
0479 1779 3869 5769 7117 8761 9730
0527 2065 3890 5822 7192 8885 9808
0556 2613 4350 5920 7209 8957 9949
0688 2940 4364 5937 7243 8972 9977
0726 2947 4667 6011 7306 9140
0772 3096 4813 6085 7358 9182
0805 3246 4819 6286 7459 9225
0977 3292 4840 6307 7711 9346
1047 3478 4884 6416 7748 9360

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 831826
2nd Prize Rs.7000/- 58359
3rd Prize Rs.3500/-
11510 13342 24153 29137 36017
56870 59954 60685 74573 84481
4th Prize Rs.200/-
0447 0468 1709 1958 3123 4117 5721
6887 7587 7780
5th Prize Rs.100/-
0018 0488 3052 3190 3663 4721 4820
4822 8032 9798
6th Prize Rs.50/-
0228 2264 4430 5650 7126 8425 9536
0397 2395 4483 5655 7267 8429 9551
0567 2571 4581 5828 7269 8445 9574
0632 2700 4609 5902 7339 8503 9648
0761 3083 4643 6011 7486 8531 9651
1029 3171 4843 6052 7503 8582 9793
1053 3188 4846 6094 7682 8688 9838
1090 3285 5014 6111 7849 8696 9890
1142 3539 5329 6365 7877 8700 9905
1188 3680 5388 6474 8117 8735 9916
1263 3724 5390 6499 8139 8818
1284 3864 5431 6614 8224 8975
1294 3950 5451 6839 8320 8996
1437 4217 5618 6970 8349 9126
1520 4275 5620 7075 8419 9214

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 173342
2nd Prize Rs.7000/- 98061
3rd Prize Rs.3500/-
04557 08243 42032 44041 44614
55999 70942 85313 87511 89980
4th Prize Rs.200/-
1908 3200 5198 5208 5428 6552 6851
7347 8009 8381
5th Prize Rs.100/-
1166 1194 1299 2284 2693 5316 7129
7244 7572 7848
6th Prize Rs.50/-
0028 1550 2940 4211 5308 7209 8445
0041 1594 3116 4373 5435 7263 8817
0058 1796 3209 4374 5440 7346 8837
0260 1866 3331 4496 5568 7360 8894
0457 1918 3339 4521 5804 7513 9012
0494 2113 3459 4605 6219 7517 9035
0589 2426 3573 4668 6261 7540 9231
0606 2490 3633 4775 6359 7799 9237
0619 2514 3645 4911 6361 7810 9361
0801 2516 3670 4965 6608 7843 9524
0834 2586 3694 5003 6626 7885
0932 2786 3749 5065 6628 7900
1160 2790 3790 5161 6701 7934
1342 2813 3897 5229 7011 8145
1414 2824 4171 5271 7115 8371

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 218500
2nd Prize Rs.7000/- 34812
3rd Prize Rs.3500/-
00718 30102 37291 38176 45384
46944 51475 69027 73163 76068
4th Prize Rs.200/-
0892 2634 3604 3864 4326 4934 5627
7111 7758 9774
5th Prize Rs.100/-
0088 1378 1633 2527 2535 2552 4315
5552 8896 9718
6th Prize Rs.50/-
0008 1292 2783 5551 6679 7820 9202
0176 1297 3026 5658 6811 8066 9217
0601 1319 3494 5659 6838 8188 9257
0662 1555 4212 5683 6840 8227 9301
0785 1655 4225 5749 6925 8266 9371
0794 1734 4582 5797 6937 8362 9591
0852 1860 4745 5806 7030 8398 9652
0878 1889 4765 5823 7097 8462 9687
0913 2001 4780 5919 7335 8540 9801
0947 2174 5056 5937 7420 8865 9899
0981 2219 5079 6051 7422 8948
1010 2263 5087 6139 7520 9050
1108 2305 5118 6455 7540 9069
1117 2592 5128 6596 7564 9074
1126 2647 5350 6666 7713 9190

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 149430
2nd Prize Rs.7000/- 84930
3rd Prize Rs.3500/-
10977 36330 46285 55388 69576
78013 86797 87871 94311 96711
4th Prize Rs.200/-
0170 1252 5165 5863 6441 7310 7808
8705 9108 9119
5th Prize Rs.100/-
0240 1999 2755 2933 3852 6093 6569
7874 9770 9774
6th Prize Rs.50/-
0102 2065 3199 4464 5687 7031 8224
0231 2068 3458 4480 5758 7266 8269
0298 2251 3501 4594 5799 7432 8589
0348 2271 3545 4759 5818 7461 8678
0391 2339 3573 4776 5881 7476 8767
0417 2365 3665 4808 5894 7479 9165
0534 2393 3692 4845 5954 7504 9357
0627 2565 3777 4893 6014 7525 9811
1023 2606 3815 4953 6015 7904 9885
1143 2643 4065 5082 6236 7973 9949
1162 2730 4102 5227 6306 8000
1283 2760 4212 5263 6371 8100
1543 2791 4310 5331 6422 8116
1872 2801 4325 5538 6722 8161
1911 3150 4428 5658 6870 8169

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 837183
2nd Prize Rs.7000/- 52741
3rd Prize Rs.3500/-
27630 53904 64437 65336 71995
72376 86360 89735 92869 99678
4th Prize Rs.200/-
1062 1275 3235 3848 4445 6032 6508
8950 9586 9673
5th Prize Rs.100/-
0130 1021 1913 2734 2890 3601 5425
6187 6561 8375
6th Prize Rs.50/-
0023 1630 3970 5938 6790 8053 8939
0100 1669 3997 5955 6819 8088 9011
0200 1925 4210 6013 6946 8243 9033
0219 2047 4406 6076 7056 8488 9177
0325 2311 4480 6143 7184 8515 9220
0327 2614 4545 6263 7361 8549 9230
0672 2624 4746 6332 7384 8581 9355
0709 2667 4832 6356 7542 8630 9580
0813 2811 5029 6358 7557 8680 9818
1009 2930 5128 6512 7562 8727 9894
1015 2943 5233 6524 7667 8764
1227 3032 5350 6565 7755 8774
1445 3310 5572 6598 7840 8800
1481 3391 5720 6628 7860 8864
1535 3565 5910 6682 8000 8865

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 454409
2nd Prize Rs.7000/- 65525
3rd Prize Rs.3500/-
19246 19975 21729 32957 43735
54136 54803 76341 87530 98410
4th Prize Rs.200/-
1431 1628 1757 4150 5247 7211 7356
8097 8875 9929
5th Prize Rs.100/-
0080 1668 1808 1976 2860 3788 4833
5592 6749 7240
6th Prize Rs.50/-
0015 1588 3305 5481 6622 8488 9516
0151 1661 3323 5550 6765 8552 9585
0311 1798 3430 5572 7242 8639 9608
0321 1890 3454 5698 7260 8781 9652
0348 1940 3590 5738 7432 8814 9675
0448 2370 3749 5840 7441 9085 9760
0508 2808 3891 5853 7578 9097 9822
0575 2839 4133 5916 7772 9137 9824
0689 2912 4289 5917 7776 9162 9896
0832 2940 4354 6188 7876 9168 9942
0981 3112 4493 6221 8176 9251
1065 3133 4516 6432 8180 9310
1083 3149 4559 6509 8187 9391
1088 3184 5103 6610 8223 9393
1261 3300 5393 6613 8246 9495

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 742806
2nd Prize Rs.7000/- 97743
3rd Prize Rs.3500/-
18105 18927 29718 31249 31905
42457 53561 64576 75236 86734
4th Prize Rs.200/-
0436 1158 1481 1980 2363 5155 5428
7382 7420 7601
5th Prize Rs.100/-
0037 0102 0368 1534 2563 6276 8544
9277 9477 9852
6th Prize Rs.50/-
0121 2458 4359 5470 6937 8076 9206
0165 2561 4416 5744 7094 8197 9383
0206 2664 4434 5772 7128 8448 9389
0305 2768 4489 6179 7191 8453 9597
0342 2922 4600 6263 7406 8467 9667
0709 2993 4659 6295 7410 8640 9846
0781 3100 4746 6318 7460 8645 9874
0797 3106 4844 6380 7485 8674 9932
1122 3385 4892 6425 7509 8685 9961
1383 3447 4949 6494 7521 8713 9972
1771 3675 4961 6567 7524 8718
2026 3918 5134 6573 7537 8800
2095 4031 5401 6705 7582 8929
2286 4225 5434 6722 7708 9050
2437 4240 5468 6880 7910 9106

# రాజధానిలో నేరగాళ్లపై ఉక్కుపాదం

## ముఠాల కదలికలను కనిపెడుతూ అర్ధరాత్రి ఆకస్మికదాడులు జరుపుతున్న పోలీసులు

### పలు ప్రాంతాల్లో ముమ్మరంగా సోదాలు, ఆసిఫ్‌నగర్, గోపాలపురం చిలకలగూడలో పోలీసుకాల్పులు




**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** జంట నగరాలలో వరుసగా జరుగుతున్న హత్యలు, దారి దోపిడీలు, రాత్రి వేళల్లో జరిగే చోరీలు, ఇతరత్రా నేరాలపై ఉక్కుపాదం మోపేందుకు సిటీ పోలీసులు శుక్రవారంరాత్రి నగర వ్యాప్తంగా యాంటి డాకాయ్‌ట్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఉత్తర, పశ్చిమాది నేరగాళ్ల ముఠాల కదలికలు ఎక్కువవడంతో వీరిని పట్టుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించడంతో పాటు అనేకచోట్ల పెద్ద సంఖ్యలో అనుమానితులను అదుపులో తీసుకున్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు దారిదోపిడీలకు పాల్పడేందుకు యత్నించిన నేరగాళ్లను పట్టుకునే క్రమంలో ఆసిఫ్‌నగర్, గోపాలపురం, చిలకలగూడ పోలీసు స్టేషన్ల పరిధుల్లో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గోపాలపురం పరిధిలో ఓ నేరగాడికి గాయమవగా అతన్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. యాంటి డెకాయిట్ ఆపరేషన్‌ను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.సాధారణంగా వేసవి కాలంలో ఇతర ప్రాంతాలకు చెందిన నేరగాళ్ల ముఠాలు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని వరుసగా నేరాలు, దోపిడీలకు పాల్పడుతుండడం ఎప్పటి నుంచో జరుగుతోంది. ఈ క్రమంలో నేరగాళ్లను నిలువరించేందుకు పోలీసులు గస్తీని పెంచడంతో పాటు ఆయా ప్రాంతాల ప్రజలతో కలిసి సంయుక్తంగా పెట్రోలింగ్ చేయడం వంటివి చేస్తుంటారు. అయితే ఇదివరకటితో పోలిస్తే జంట నగరాలు, శివారు ప్రాంతా లలో వేల సంఖ్యలో కొత్త కాలనీలు వెలియడం, లక్షల సంఖ్యలో ఇతర ప్రాంతాల ప్రజలు వలసవచ్చి ఇక్కడ నివాసాలు ఏర్పరచుకోవడంతో ఇందుకు తగినట్లుగా గస్తీ వ్యవస్థ పటిష్టం కాకపోవడం నేరగాళ్లకు ఒక రకంగా వరంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో వేసవి కాలంలో ఉత్తరాదితో పాటు పశ్చిమాది రాష్ట్రాలకు చెందిన నేరగాళ్ల ముఠాలు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో గత కొన్నేళ్లుగా ఎంపిక చేసుకున్న కొన్ని ప్రాంతాలలో దొంగతనాలు, దోపిడీలు, స్నాచింగ్‌లకు పాల్పడుతూ ఆయా ప్రాంతాలలో భయానక పరిస్థితులను సృష్టిస్తున్నాయి. ఈ నేరగాళ్ల ముఠాలలో చెప్పుకోదగ్గవి చెడ్డీ గ్యాంగ్, ధార్ గ్యాంగ్, భవ్యర్ గ్యాంగ్‌లు. వీటితో పాటు తెలంగాణలో పేరు మోపిన తెలగపాములతో పాటు మరో రెండు ముఠాలు కూడా పోలీసులకు సవాల్‌గా వున్నాయి. ఈ క్రమంలోనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ ఏడాది చెడ్డీ గ్యాంగ్‌తో పాటు ధార్ గ్యాంగ్, భవ్యర్ గ్యాంగ్‌లకు చెందిన కరుడు గట్టిన నేర గాళ్లు సంచరిస్తూ కొన్నిచోట్ల నేరాలకు పాల్పడడంతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారు జాము వరకు పోలీసులు యాంటి డైకాయ్‌ట్ ఆపరేషన్ పేరిట ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించి పెద్ద సంఖ్యలో అనుమానితులను అదుపులో తీసుకున్నారు. ఈ క్రమంలో గోపాలపురం, చిలకలగూడ, ఆసిఫ్‌నగర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో నేరగాళ్లను పట్టుకునే క్రమంలో పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గోపాలపురం పరిధిలో ఓ నేరగాడికి గాయమవగా అతన్ని గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. పోలీసుల దాడుల సందర్భంగా పది మందికి పైగా స్నాచర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ యాంటి డెకాయిట్ ఆపరేషన్‌లో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొనడం గమనార్హం.

**మొన్న స్టేంజర్స్ నైట్, నిన్న కార్డన్స్ సర్చ్, నేడు యాంటి డెకాయిల్ ఆపరేషన్:** జంట నగరాలలో ఆ మాటకు వస్తే రాష్ట్రంలో నేరగాళ్ల భరతం పట్టేందుకు పోలీసులు పలుమార్లు ప్రత్యేక ఆపరేషన్లు చేబట్టిన ఉదంతాలున్నాయి. 1990 దశకంలో హెచ్‌జె దొర హైదరాబాద్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో నేరగాళ్ల భరతం పట్టేందుకు స్టేంజర్స్ నైట్ పేరిట తనిఖీలు చేబట్టారు. ఆ తరువాత ఇది రాష్ట్ర వ్యాప్త ంగా కొంతకాలం అమలయ్యింది. ఏక కాలంలో బస్సులు, రైళ్లు, ఇతర వాహనాలు, లాడ్జిలు, హోటళ్లు ఇలా అనేకచోట్ల తనిఖీలు చేయడం దీని ప్రత్యేకత. దీని తరు వాత సైబరాబాద్ కమిషనర్‌గా సి.వి ఆనంద్ పనిచేసిన సమయంలో కార్డన్ సర్చ్ పేరిట నేరగాళ్ల ఏరివేత కార్యక్రమం చేబట్టారు. అప్పట్లో పహాడి షరీఫ్‌లలో స్నేక్ గ్యాంగ్ అనే నేరగాళ్ల ముఠా అమాయకు జంటలపై దాడులకు పాల్పడడం, హత్యాచారాల తో పాటు దోపిడీలకు పాల్పడడం సంచలనం రేపింది. ఈ తరహా నేరాలను నివారించేందుకు ఆనంద్ కార్డన్ సర్చ్ పేరిట ఆకస్మిక తనిఖీలు చేబట్టారు. ఈ కార్యక్రమం ఇప్పటికీ రాష్ట్రంలో అప్పుడప్పుడూ కొనసాగుతోంది. దీనికి భిన్నంగా హైదరాబాద్‌లో శుక్రవారం రాత్రి కొనసాగిన యాంటి డెకాయిట్ ఆపరేషన్ సిటీ పోలీసులను ఉరికించగా నేరగాళ్లను వణికించింది. ఈ కార్యక్రమం తరచూ నిర్వ హించేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించారు.

# తెలంగాణ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం

## కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, జూన్ 22,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మ నిర్ణం తీసుకొందని రైతులపై నల్లచట్టాలతో మోడీ దాడులు చేస్తుంటే కాంగ్రెస్ కిసాన్ న్యాయక్‌కు కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్రం నుంచి దేశానికి సంకేతం పంపిందని భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే అన్నారు. రుణమాఫిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ట్విట్టర్ వేదికగా ఖర్గే స్పందించారు. తెలంగాణలో 40లక్షల మంది రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొందని ఖర్గే హర్షం వ్యక్తం చేశారు. అలాగే 16 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ యుపిఏ ప్రభుత్వం 3.73కోట్ల మందికి సంబంధించిన రూ.72వే కోట్లు రుణమాఫి,వడ్డీమాఫి చేసిందని ఆ తరువాతనే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతుల రుణమాఫి చేశామని గతంను మల్లికార్జున గుర్తు చేసుకొన్నాడు. మోడీ ప్రభుత్వం మాత్రం గతపదేళ్లుగా నల్లచట్టాలతో రైతులజీవితాలతో ఆడుకోంటున్నదని ముళ్ళతీగలు, డ్రోన్లు, టియర్‌గ్యాసులు రబ్బర్ బుల్లెట్లు లాఠీలు నెలల తరబడి వేధించిందని కానీ కాంగ్రెస్ పార్టీ కిసాన్‌న్యాయ్ రుణామాఫి,బీమాచెల్లింపుల ప్రత్యక్ష బదిలీ న్యాయమైన వ్యవసాయ దిగుమతి ఎగుమతి పాలసి హామి ఇచ్చిందని తెలిపారు. మా ఎజెండా చెక్కుచెదరకుండా ఉంటుందని ఖర్గే స్పష్టం చేశారు.

# నేడు రుణమాఫీపై సంబురాలు జరుపుకోండి

## కాంగ్రెస్ శ్రేణులకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంకె గౌడ్ పిలుపు

**హైదరాబాద్,జూన్ 22,ప్రభాతవార్త:** తెలంగాణ శాసన సభ ఎన్నికల సందర్భంగా వరంగల్ డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు ఇచ్చిన హామిన రూ. 2లక్షల రుణమాఫి అమలు ప్రాసెస్ కాంగ్రెస్ సర్కార్ మొదలు పెట్టడానికి సిఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడం హర్షణీయ అంశమని తెలంగాణ వ్యాప్తంగా సంబురాలు జరుపుకోవాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ ముఖేష్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రాల్లో టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రి వర్గ సమావేశమై రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏక కాలంలో రెండులక్షల రూపాయల రైతు రుణమాఫికి నిర్ణయం తీసుకొందని ఇది చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. రైతాంగానికి ఇచ్చిన మాట నిలబెట్టుకొన్న ఈ సంఘటనను జనం లోకి తీసుకెళ్ళాలని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుజనరంజకంగా ఉంటుందని దేశవ్యాప్తంగా సంకేతాలు పంపేలా సంబరాలు జరుపాలని కోరారు. 2004లో సోనియాగాంధీ కరీంనగర్‌లో మాట ఇచ్చిన ప్రకారం 60ఏళ్ళ తెలంగాణ ఏర్పాటు చిరకాల స్వప్నం సాకారం చేశారని ఆయన తెలిపారు. 2022 డిసెంబర్ లో ఏఐసిసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ వేదికగా ఇచ్చినమాట ప్రకారం ఏకకాలంలో రెండలక్షల రూపాయల పంటరుణం మాఫీ చేయబోతున్నదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోగానే ఈ రుణమాఫీ చేస్తామని ప్రకటించారని అన్నారు. ఎన్ని ఆర్థిక అవాంతరాలు వచ్చిన కూడా అన్నింటిని అధిగమించి 31వేల కోట్లు రూపాయలు రుణమాఫీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని గౌడ్ ఈ సందర్భంగా కితాబు ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రాలు నియోజకవర్గకేంద్రాల్లో ఆనందం వెల్లివిరాయాలని ఆయన కోరారు. పదేళ్ళలో బిఆర్ఎస్ అనేక మోసాలు చేసిందని రైతులకు రుమాఫీ చేయకుండా అప్పుల పాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలుపాలనిప్రెస్‌మీట్లు పెట్టాలని ఆయన కోరారు.

# చంద్రబాబుతో పోటీపడదాం

## బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వార్షికోత్సవంలో సిఎం రేవంత్




శనివారం బసవతారకం కేన్సర్ ఆసుపత్రి వార్షికోవత్సంలో పాల్గొని వైద్యులకు జ్ఞాపిక అందచేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి, చిత్రంలో బాలకృష్ణ తదితరులు

**హైదరాబాద్ (పంజగుట్ట), జూన్ 22 ప్రభాతవార్త:** మనకు గుర్తింపు రావాలంటే సమర్థుడైన ఆటగాడితో పోటీ పడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.శనివారం బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పోటీపడి ఈ రాష్ట్రాన్ని ముందుకు నడిపే అవకాశం నాకు వచ్చిందన్నారు. గతంలో 12 గంటలు పనిచేస్తే చాలని అనుకునే వాడినని కానీ ఇపుడు మనం కూడా చంద్రబాబులా 18 గంటలు పనిచేస్తూ ఆయనతో పోటీ పడదామని అధికారులు, సహచరులతో చెప్పానని తెలిపారు. ఎన్టీఆర్ ఆలోచనతో చంద్రబాబు నాయుడు సహకారంతో 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని కోట్లాది మందికి సేవలందిస్తున్న ఈ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చిందని వ్యాఖ్యానించారు, పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారంకావలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అభివృద్ధి సంక్షేమంలో ప్రపంచంలో తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలన్నారు. తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలని తమప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్‌కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతయనేలా తీర్చిదిద్దుతామన్నారు.రాజకీయం,సంక్షేమం ఎన్టీఆర్ వారసత్వంగా ఇచ్చారని ఎన్టీఆర్ మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్ళాలని తాను ఆకాంక్షిస్తున్నానన్నారు. మా అన్న నందమూరి బాలకృష్ణ బసవతారక క్యాన్సర్ ఆసుపత్రి 24వ వార్షికోత్సవంలో పాల్గొ నాలని నన్ను ఆహ్వానించారు. వారికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రిగా నాకు ఇదో మంచి అవకాశమని వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ ఎందరి ఇళ్లల్లో ఆనందం నింపుతున్న తమ సిబ్బంది పనితీరును ప్రశంశించారు. తాను పిలిచిన వెంటనే కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రోగుల బంధు వులు పాల్గొన్నారు.

# కిషన్‌రెడ్డి ఇంటిని ముట్టడించిన విద్యార్థి సంఘాలు




శనివారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంటిని చుట్టుముట్టిన విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ విద్యార్థి సంఘాల నేతలు శనివారం కాచిగూడలోని ఆయన ఇంటిని ముట్టడించారు. ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, సీడీఎస్‌యూ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, పీవైఎల్ విద్యార్థి సంఘాల నాయకులు ఆయన ఇంట్లోకి వెళ్ళేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. రాష్ట్రంలోని నీట్ విద్యార్థులకు న్యాయం చేయకుంటే కిషన్‌రెడ్డి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు తప్పడంతో ఎమ్మెల్సీ వెంకట్‌తో పాటు విద్యార్థి సంఘాల నేతలను అరెస్టు చేశారు. ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలను పోలీసలు అదుపులోకి తీసుకున్నారు. వారిని నల్లకుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నీట్ అంశంపై కేంద్రమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరామని, ఇవ్వకపోవడంతో ఇంటిని ముట్టడించామని విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. కొద్ది రోజులుగా నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ వ్యవహారంపై తెలిపేందుకు కిషన్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరినా అధికారుల్లో స్పందన లేదని మండిపడ్డారు. దీంతో ఇవాళ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంటిని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముట్టడించామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రమంత్రి స్పందిచకపోతే ఉద్రిక్తత చేస్తామని హెచ్చరించారు. అయితే దీనిపై కిషన్‌రెడ్డి మాట్లాడకపోవడం విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు నీట్ రద్దుకై ఓయూలో టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ దీక్ష చేపట్టారు. సీబీఐతో విచారణ జరపాలని, నీట్ రద్దు చేయాలని డిమార్ చేశారు. ఎన్‌టిఏ డైరెక్టర్‌ను అరెస్ట్ చేయాలని కోరారు. ఓయూ మెయిన్ లైబ్రరీ ముందు చనగాని దీక్షలో కూర్చున్నారు. ఎన్ఎస్ యుఐ ఓయూ అధ్యక్షులు మెడ శ్రీనివాస్‌తో పాటు పలువురు నేతలు దీక్షకు సంఘీభావం వ్యక్తం చేశారు.

# హైటెక్ సిటీలో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు..

## ఓ సరఫరాదారుడు, నలుగురు కొనుగోలుదారులు అరెస్టు, 12.72 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం



శనివారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న కమిషనర్ అవినాష్ మహంతి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 22 ప్రభాతవార్త:** ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్లతో నిషేధిత డ్రగ్స్‌ను రాష్ట్రాలు దాటిస్తున్నారు. బెంగళూరు కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠా కర్ణాటకతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వినియోగదారులకు గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తుంది. నగరంలో వినియోగదారులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఓ కీలక వ్యక్తిని అరెస్టు చేసిన టిఎస్ నాబ్, మాదాపూర్ పోలీసులు డ్రగ్స్ కొనుగోలుదారులు నలుగురిని సైతం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వ్యక్తి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు 50 మంది వినియోగదారులు డ్రగ్స్‌ను కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు శనివారం సైబరాబాద్ కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషనర్ అవినాష్ మహంతి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లాకు చెందిన గోనంగి వెంకట సాయి చరణ్(25) బెంగళూరులోని రాయల్ టూరిస్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అపరేషన్స్ ఎక్జిక్యూటీవ్‌గా పనిచేస్తు బెంగళూరులోని సింగసంద్రలో నివాసం ఉంటున్నాడు. సాయిచరణ్ బెంగళూరులోనే గ్రాడ్యుయేషన్ చదువుకోగా, చదువు కునే సమయంలోనే డ్రగ్స్ సరఫరా ముఠాతో పరిచడం ఏర్పడింది. దీంతో సాయిచరణ్ సైతం డ్రగ్స్ సరఫరాదారుడిగా మారాడు. గతంలో నగరంలోని ఎస్ఆర్‌నగర్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులునమోదయ్యాయి. కాగా గతకొంత కాలంగా సాయిచరణ్ బెంగళూరు నుంచి నిషేధిత ఎండిఎంఎ డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చి హైటెక్‌సిటీ పరిధిలోని పలువురు వినియోగ దారులకు విక్రయించసాగాడు. బెంగళూరు నుంచి డ్రగ్స్‌ను నగరానికి తీసుకువచ్చేందుకు ప్రైవేట్ ట్రావెల్స్‌ను సాయిచరణ్ ఎంచుకున్నాడు. బస్సుల డ్రైవర్లకు బెంగళూరులో ఈ ముఠా సభ్యులు ఎండిఎంఎ డ్రగ్స్‌ను పోస్టల్ కవర్లలో పెట్టి ఇచ్చేవారు. కవర్ లోపల డ్రగ్స్ ఉందని చెప్పకుండా హైదరాబాద్‌లో తమ మనుషులు తీసుకుంటారని చెప్పేవారు. కవర్ తీసుకు వచ్చినందుకు డ్రైవర్లకు 100 రూపాయలు చెల్లించే వారు.ఇదేక్రమంలో వెస్ట్‌గోదావరి నుంచి వచ్చి మాదాపూర్‌లో నివాసం ఉంటున్న మల్లిక్ లోకేష్(25), నెల్లూరు నుంచి వచ్చి మాదాపూర్‌లో ఉంటున్న సందీప్‌రెడ్డి(30), కూకట్‌పల్లికి చెందిన రాహుల్(30), సనత్‌నగర్‌కు చెందిన సుబ్ర మణ్యం(25)లు సాయిచరణ్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. శనివారం సాయిచరణ్ ఈ నలుగురికి మాదాపూర్ పరిధిలోని దుర్గం చెరువుసమీపంలో గల డాక్టర్స్ కాలనీలో ఎండిఎంఎ డ్రగ్స్ అందజేసేందుకు రాగా టిఎస్ నాబ్, మాదాపూర్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. సాయిచరణ్ వద్దనుంచి 12.72గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనంచేసుకొని సాయి చరణ్‌తో పాటు కొనుగోలుకోసం వచ్చిన లోకేష్, సందీప్‌రెడ్డి,రాహుల్, సుబ్రమణ్యంలను అరెస్టు చేశారు.సాయిచరణ్‌నువిచారించగా రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకకు చెందిన దాదాపు 50మందికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు వెల్లడించాడు. ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలకు నోటీసులు జారీ చేస్తామని, అక్రమంగా పార్సిల్స్ రవాణా చేస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

## నంబర్ ప్లేట్లు లేని, తప్పుడు నంబర్ ప్లేట్లు వున్న వాహనాల పట్టివేత

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** జంట నగరాలలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర వ్యాప్తంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలతో పాటు తప్పుడు నంబర్ ప్లేట్లు వున్న వాహనాలను అనేకచోట్ల జప్తు చేశారు. ఇదే సమయంలో డ్రైవింగ్ చేసేందుకు చట్టపరంగా అర్హతలేని మైనర్లు వాహనాలను నడుపుతుండడంపైనా పోలీసులు దృష్టి సారించి దీనిపైనా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 35 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు సిటీ ట్రాఫిక్ ఇంఛార్జి చీఫ్ విశ్వప్రసాద్ శనివారం నాడు మీడియాకు తెలిపారు. నమోదైన ఎఫ్ఐఆర్‌లలో భాగంగా 85 వాహనాలను జప్తు చేశామని, 40 మంది మైన ర్లు వాహనాలు నడుపుతుండగా పట్టుకున్నామని ఆయన తెలిపారు. వీరి తల్లిదండ్రుల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే పెద్ద వారికి మూడు నెలల జైలు శిక్ష లేదా ఐదు వేల రూపాయల జరిమానా పడే వీలుంటుందని విశ్వప్రసాద్ తెలిపారు. కాగా ట్రాఫిక్ ఉల్లంఘనులపై ఆయా ప్రాంతాల ప్రజలు ట్రాఫిక్ పోలీసు ఫేస్‌బుక్‌తో పాటు ట్విటర్ ద్వారా లేదా ట్రాఫిక్ హెల్ప్ లైన్ 9010203626 కు ఫోన్ చేసి తెలపాలని ఆయన కోరారు.

# రౌడీషీటర్ హత్యపై వీడిన మిస్టరీ

## పాతకక్షల కారణంగా సహచరులే అంతమొందించారు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** ఆసిఫ్‌నగర్ పరిధిలో ఈ నెల 19వ తేదీన రాత్రి పది గంటల సమయంలో జరిగిన రౌడీషీటర్ హత్యపై మిస్టరీ వీడింది. పాత కక్షల కారణంగా సహచరులే ఇతన్ని అంతమొందించినట్లు తేలింది. ఈ ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేయడం తో పాటు హత్యకు వాడిన కత్తులు, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సౌత్, వెస్ట్ డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు. హబీబ్‌నగర్‌కు చెందిన రౌడీషీటర్ షేక్ అలీ అలియాస్ అలీం (32) పూల అలంకరణ వ్యాపారస్తుడు. మద్యం తాగే అలవాటు వున్న ఇతనికి నేర చరిత్ర వుంది. తన అను చరులతో పాటు ప్రత్యర్థి నేరగాళ్లతోనూ ఇతను తరచూ గొడవపడే వాడు. తన సహచరులుగా వున్న కార్వాన్‌కు చెందిన మహమ్మద్ ఉమర్ బిన్ హుస్సేన్ (29), ఆసిఫ్ నగర్‌కు చెందిన మహమ్మద్ ఖాజా పాషా (32), షేక్ ఫెరోజ్ (30), నాంపల్లికి చెందిన సయ్యద్ గౌస్ (32)తో కలిసి షేక్ అలీ తరచు మద్యం సేవించేవాడు. వీరంతా పబ్లిక్ గార్డెన్స్‌తో పాటు నాంపల్లి, మల్లేపల్లి ప్రాంతా లలో మద్యం దుకాణాల వద్ద తరచూ కలిసి మద్యం తాగేవారు. అయితే షేక్ అలీ తన సహచరులు నలుగురితో మద్యం తాగే సమయంలో అనేకమార్లు గొడవపడేవాడు. దీంతో పాటు తన వద్ద డబ్బులు లేకుంటే సహచరుల వద్ద లాక్కుని మద్యం తాగేవాడు. ఈ సందర్భంగా వారి తో గొడవ పడడం, దాడి చేయడం కూడా చేసేవాడు. దీంతో నలుగురు సహచరులు షేక్ అలీపై కక్ష పెంచుకుని అతన్ని హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. ఇం దులో భాగంగా ఈ నెల 19వ తేదీన నలుగురు కలిసి మల్లేపల్లి వద్ద మద్యం తాగుతున్న షేక్ అలీపై ఒక్కసారిగా కత్తులు, రాడ్లతో దాడిచేసి హత్య చేసి పారిపోయారు. కాగా దీనిపై కేసు నమోదు చేసుకున్న ఆసిఫ్‌నగర్ పోలీసులు విచారణ చేబట్టి నలుగురు నిందితులను శనివారం అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి హత్యకు వాడిన కత్తులు, ఇతర ఆయుధాలను జప్తు చేశారు. కాగా హత్యకు పాల్పడ్డ నిందితులపై అనేక కేసులున్నాయని డిసిపి తెలిపారు. నిందితులను రిమాండుకు తరలించారు. ఈ సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఎసిపితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



రౌడీషీటర్ హత్యలో నింది తుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సౌత్, వెస్ట్ డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డి

### 26 నుంచి టీజీటీ సెలక్షన్ అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

29 వరకు కొనసాగింపు: గురుకుల సొసైటీ కార్యదర్శి రమణ కుమార్

**హైదరాబాద్, జూన్22, ప్రభాతవార్త:** తెలం గాణ గరుకుల విద్యాల యములసంస్థకి కేటాయిం చబడి అపాయిట్‌మెంట్ ఆర్డర్లు పొందిన అభ్యర్థులకు ఈ నెల 26 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 26 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి రమణ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కంది, శనగ పప్పు నిల్వలపై పరిమితులు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** కంది పప్పు, శనగ పప్పు నిల్వలపై పరిమితులు విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది తక్షణం అమల్లోకి రానుందని ప్రకటించింది. టోకు వర్తకులు 200 టన్నులు, రిటైలర్లు 5 టన్నులు, ప్రతీ రిటైల్ అవుట్‌లెట్‌లో 5 టన్నులు, బిగ్ చెయిన్ రిటైలర్లు తమ డిపోల్లో 200 టన్నుల వరకూ నిల్వ చేసుకునే అవకాశం కల్పించింది. అతకంటే ఎక్కువ నిల్వ ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. శనగ పప్పుతో పాటు, కాబూలీ శనగలకు కూడా ఈ నిల్వల పరిమితులు వర్తిస్తాయని పేర్కొంది. మిల్లర్లు చివరి మూడు నెలల ఉత్పత్తి లేదా వార్షిక మిల్లింగ్ సమార్థ్యంలో 25 శాతం మేర ఏది ఎక్కువైతే అంత వరకూ నిల్వ ఉంచుకోవచ్చని వెల్లడించింది. దిగుమతిదారులు కస్టమ్స్ క్రియరెన్స్ వచ్చిన 45రోజులకు మించి దిగుమతి చేసుకున్న సరుకును నిల్వ ఉంచడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఒక వేళ ప్రస్తుతం విధించిన పరిమితులకు మించి ఎవరి వద్ద అయినా నిల్వలు ఉన్నట్లయితే జూలై 12వ తేదీ నాటికి ఈలిమిట్‌లోకితీసుకురావాలని సూచించింది. కంది పప్పు, శెనగ పప్పు నిల్వలపై పరిమితులు సెప్టెంబరు 30వ తేదీ వరకూ అమల్లో ఉంటాయని కేంద్రం తెలిపింది.


తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం చెన్నూర్ :: మంచిర్యాల జిల్లా
వేలము ప్రకటన
నెం. F1/14/MCC/2024 తేది: 22.06.2024
ఇందుమూలంగా చెన్నూర్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 2024-25 ఆర్థిక సంవత్సరమునకుగాను మార్కెట్ వేలములు అనగా శైబజార్ మరియు వారేపు (పశువుల) సంత ఫీజుల వసూలుకు సంబంధించి తేది: 28.06.2024 శుక్రవారం రోజు ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం, చెన్నూర్ యందు బహిరంగ వేలం నిర్వహించబడును. పై తెలిపిన వేలములో పాల్గొనువారు ఈ కార్యాలయమునకు ఎటువంటి పన్నులు అనగా ఇంటి పన్ను, నల్లపన్ను మరియు లైసెన్సు ఫీజులు మొదలగునవి బకాయి లేనట్లు సర్టిఫికెటు జతపరచవలెను. ఇట్టి వేలములో పాల్గొను వారు తేది: 24.06.2024 నుండి తేది: 27.06.2024 సాయంత్రం గం.05.00ల వరకు కార్యాలయ పని వేళలలో రూ.5.000/-లు దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు ఫారమును పొందగలరు. మిగతా వివరములకు మున్సిపల్ కార్యాలయము యందు సంప్రదించగలరు.
DIPR.No.1037-PP/CL/Advt/1/2024-25 తేది: 22.06.2024 సం/-. కమిషనర్, పురపాలక సంఘం, చెన్నూర్.



hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, డివిజన్-VI
5వ అంతస్తు, వెస్ట్‌వింగ్, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్,అమీర్‌పేట
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
నిట్ నం.: HMDA/DEV/EE/DIV-VI/02/2022-23, తేది: 19.06.2024
చెల్లుబాటు కలిగిన నమోదిత కాంట్రాక్టరుల నుండి దిగువ పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై టెండర్ కోరబడుతున్నది. 1. రంగారెడ్డి (జిల్లా) కందుకూరు (మం) లేమూర్ (గ్రా) వద్ద లే అవుట్ కొరకు ఆర్చ్ ప్రవేశ ద్వారం నిర్మాణం. 2. రంగారెడ్డి (జిల్లా) కొత్తూరు (మం) ఇన్ముల్ నర్వ (గ్రా) వద్ద లే అవుట్‌కు ప్రవేశ ద్వారం ఆర్చ్ యొక్క నిర్మాణం. 3. అమీర్‌పేట, మైత్రివనం మరియు మైత్రివిహార్ కమర్షియల్ కాంప్లెక్స్, స్వర్ణజయంతి వద్ద అగ్నిమాపక హైడ్రంట్‌లు, అలారం, స్ప్రింక్లర్ పద్ధతి కలిగివున్న అగ్నిమాపక సిస్టమ్ రెండు సంవత్సరాల వార్షిక నిర్వహణ. బిడ్ దాఖలుకు చివరి తేది: 01.07.2024 మ.3.00గం. వరకు. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in దర్శించండి.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-VI, HMDA.
DIPR No. 1014-PP/CL/Advt/1/2024-25 తేది : 22.06.2024



सी डैक
CDAC
ఆసక్తి వ్యక్తీకరణ
సాంకేతికత యొక్క బదిలీ (ToT) కొరకు ఆసక్తి గల పార్టీలు/సంస్థల నుండి "ఆసక్తి వ్యక్తీకరణ (EOI)"ను, C-DAC కోల్‌కతా, ప్లాట్-E2/1, బ్లాక్-GP, సెక్టార్-V, సాల్ట్ లేక్ ఎలక్ట్రానిక్స్ కాంప్లెక్స్, బిధాన్ నగర్, కోల్‌కతా-700091 వారు కోరుతున్నారు. వీటి యొక్క....
1) "GrainEx" - బహు రకాల పంటల యొక్క నాణ్యతా విశ్లేషణ కొరకు ఆర్టిఫిషియల్ ఇంటెల్లిజెన్స్ (AI) ఆధారిత ఎక్స్పర్ట్ సొల్యూషన్.
2) "CT-VIEU" - ఎండు ఎర్ర మిరప యొక్క నాణ్యతా విశ్లేషణకు AI ఆధారిత కన్వర్జెడ్ మెషీన్ విజన్ సొల్యూషన్.
3) "RIGE-Sense" - ముడి బియ్యం యొక్క కాలం అంచనాకు ఒక మెషీన్ విజన్ సొల్యూషన్.
వివరాలకు www.cdac.in దర్శించండి. ఏవైనా విచారణకు, దయచేసి 9830560405 సంప్రదించండి. (EOI) దాఖలుకు చివరి తేది: 31.07.2024.
CBC 06147/12/0003/2425

# మంటగలుస్తున్న మానవ సంబంధాలు

మాయమైపోతున్నడమ్మా మనిషన్న వాడు..మచ్చుకైనా లేదు చూడు మానవత్వం ఉన్నవాడు..” అంటూ అందెశ్రీ కలం నుంచి జాలువారిన పదాలు అక్షరసత్యాలుగా మారాయి. ప్రాణమున్నంత వరకు ఒక్కటిగా కలిసి బతుకుతానని అగ్ని సాక్షిగా ప్రమాణంచేసిన చేతులు చెడు సావాసాలకు దారితీస్తున్నాయి. రక్తం పంచుకొని ఒకే కడుపులో పుట్టిన అన్నదమ్ములు జీవితాంతం ఆప్యాయతలు పంచుకోవాల్సింది పోయి కత్తులు దూసుకుంటున్నారు. కోడలిపై అత్త, తండ్రిపై కొడుకు, అన్నపై తమ్ముడు, తమ్ముడిపై అన్నా ఇలా ఏ బంధం చూసినా ఏమున్నది గర్వకారణం అనే రీతిలో మానవ సంబంధాలు మంటగలిసిపోతున్నాయి. చదు




వులు సంపాద పెరిగినా, మానవసంబంధాలు, నైతిక విలువలు సన్నగిల్లాయి. పోటీప్రపంచంలో ధనార్జనే ధ్యేయంగా కాలం సాగుతుంది. డబ్బు సంపాదనలో మనిషీ పరుగులు తీస్తున్నాడు. మానవుడు కనిపెట్టిన సృష్టి వికృత చేష్టలతో తిరిగి మానవుడినే శాసించే స్థాయికి చేరుకున్నది. మూడుదశాబ్దాల కిందట సమాజంలోనే విపరీతంగా మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పవచ్చు. అందుకు ప్రధానకారణం నగరీకరణ, పట్టణీకరణ. గ్రామాలనుంచి పట్టణాలకు తరలడం, ఆచారవ్యవహారాలు మారడంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. మెల్లమెల్లగా మానవ సంబంధాలు కాస్తా ‘మనీ సంబంధాలు’గా మారుతూవస్తున్నాయి. వ్యక్తులు, సమూహాలు, కుటుంబాల మధ్య ఉన్న ప్రేమానురాగాలు, ఆప్యాయతలు, సాన్నిహిత్యసంబంధాలు మృగ్యమవుతున్నాయి.

**నెలివెట్ల సతీష్ కుమార్ రెడ్డి**

మారుతున్న కాలంలో ప్రజల జీవన శైలిలో పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆర్థిక స్థితి మెరుగైన కొందరు విలాసవంతమైన జీవనానికి అలవాటు పడుతున్నారు. మానవ సంబంధాలు కరువై డబ్బు కోసం కృత్రిమ సంబంధాలు పెరిగిపోతున్నాయి. డబ్బు పెరగడంతో ఆలోచనలు, జీవనశైలి అన్ని పెరిగి చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారు. సమాజ కట్టుబాట్లను చెరిపి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒకే గ్రామంలో ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సిన మనుషులు మానవత్వం మరిచి కడతేర్చుకునే దాకా వెళ్తున్నారు. రక్త సంబంధాలు సైతం మరిచి ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. ఆస్తి కోసం కన్నతల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. వివాహేతర సంబంధాలకు ఆకర్షితులై కట్టుకున్న భర్తను, భార్యలను కిరాతకంగా హతమారుస్తున్నారు. కన్న కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడితే ఆమె సహకరించకపోవడంతో బండకేసి బాది హత్యచేసిన ఘటనలు వెలుగుచూశాయి. చిన్నచిన్న ఘర్షణలతో అన్నాదమ్ములు ఒకరిని మరొకరు హతమార్చుకుంటున్నారు. గత మూడు నాలుగు నెలలుగా జరుగుతున్న ఘటనలను పరిశీలిస్తే మానవత్వం, రక్తసంబంధాలు మంటకలుస్తున్నాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. నాగర్‌కర్నూల్ కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో పది రోజులుగా ఓ చెంచు మహిళను గదిలో నిర్బంధించి పాశవికంగా దాడి, చిత్రహింసలకు గురి చేసిన ఘటన సంచలనం రేపింది. గ్రామానికి చెందిన బండి వెంకటేష్, బండి శివలు ఈ దారుణానికి పాల్పడ్డారు. గత కొన్నేళ్లుగా చెంచు మహిళ వ్యవసాయ భూమిని సైతం కౌలు పేరుతో అనుభవిస్తూ భార్యా భర్తలను వెట్టిచాకిరి చేయించుకుంటూ సదరు మహిళపై దాడికి పాల్పడడం జరిగింది. కొన్ని రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి ఈశ్వరమ్మ పని చేయడం లేదని భావించిన వెంకటేష్, శివలు ఈశ్వరమ్మ కోసం గాలించారు. ఆమె వేరే గ్రామంలో ఉండటంతో ఆమెను తీసుకువచ్చి ఇంట్లో బంధించి కర్రుతో వాతలు పెట్టి, మర్మావయవాలపై కారం చల్లి దాడి చేశారు. భర్తకు తెలియకుండా భార్యను చిత్రహింసలకు గురి చేసిన ఈ సంఘటన జిల్లాలో సంచలనం రేపింది. పలువురు ప్రజా సంఘాలు, అధికారులు, బాధిత మహిళను నిందితుల చెర నుంచి విడిపించి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం నాగర్‌కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం చిన్నిపొర్లలో దళితకాల



నీకి చెందిన పెద్ద సవారప్ప, అతని కుమారుడు సంజీవ్ (28), సోదరుడు చిన్న సవారప్ప మరదలు కవిత వారి పేరుపై ఉన్న పొలంలో విత్తనాలు విత్తేందుకు వెళ్లారు. వీరిపై దాయాదులు ఆశప్ప, చిన్నవెంకటప్ప, ఆటో సంజీవ్, శ్రీను, కిష్టప్ప, నట్టలప్పతోపాటు మరికొందరు రాళ్ల కర్రలతో దాడికి తెగబడ్డారు. తీవ్రంగా గాయపడిన సంజీవ్‌ను దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అయితే గత కొన్నేండ్లుగా ఉన్న పొలం వివాదాలే గొడవకు దారి తీయగా ప్రాణం పోయింది. ఆరేండ్ల చిన్నారిపై కామాంధుడు అకృత్యానికి పాల్పడ్డాడు. అభం శుభం తెలియని ఆరేండ్ల చిన్నారిపై ఓ వ్యక్తి పైశాచికంగా అత్యాచారం చేసి ఆపై హతమార్చిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల పరిధిలోని కాట్నపల్లిలో చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్‌కు చెందిన బలరాం కాట్నపల్లిలో కూలీ చేస్తూ నివసిస్తున్నాడు. అదే గ్రామంలో ఆసిఫాబాద్ జిల్లా దాయిగాం జిల్లాకు చెందిన మహేష్ దంపతులకు ఆరేండ్ల చిన్నారి ఉంది. బలరాం కండ్లు ఆ పాపపై పడడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో పాపను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి పాప విషయం చెబుతుందని భయపడి గొంతునులిమి హత్యచేశాడు. భర్త చనిపోవడం



తో ఆస్తి తగాదాలు తెగే దాకా పోస్టుమార్టం చేయకుండా భార్య అడ్డుకున్న ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పంతంగి ప్రాంతంలో చోటుచేసుకున్నది. పంతంగి గ్రామానికి చెందిన హనుమంత్‌రెడ్డికి 7ఎకరాల 24గుంటల భూమి ఉన్నది. దీనిపై అతని సోదరుడితో భూవివాదాలు ఉన్నాయి. మరోవైపు తండ్రి ఆస్తిలో వాటా కావాలని తోబుట్టువులు కోర్టుకెక్కారు. ఈక్రమంలో హనుమంత్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. తన భర్త చావుకు తన ఆడపడుచులు మరిదే కారణమని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కోర్టులో ఉన్నభూవివాదం కేసు తెగతెంపులు చేసుకుంటేనే భర్త అంత్యక్రియలు జరపాలంటూ ఆడపడుచులకు భార్య షరతు విధించింది. దీంతో ఇక చేసేదేమి లేక మూడు రోజులు తన భర్త శవాన్ని పోస్టుమార్టం చేయకుండా మార్చురీలోనే ఉంచడం గమనార్హం. మరో ఘటనలో తల్లి కొన ఊపిరితో ఉండగానే బిడ్డలు ఆస్తి పంచాయతీ పెట్టిన ఘటన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కందులవారి గూడెంలో చోటుచేసుకున్నది. పురిటి నొప్పులు భరించి ఐదుగురికి జన్మనిచ్చిన తల్లికి తలకొరివి పెట్టడానికి సొంత కొడుకుకు రూ.2లక్షలు ఇస్తేగానీ తన కట్టె కాలలేదు. అమ్మ బతికుండగానే ఆస్తి పంచాయతీ పెట్టడంతో గుండెపగిలింది. గ్రామానికి చెంది న వెంకటరెడ్డి, లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమా రులు, ముగ్గురు కూతుళ్లు. భర్తతోపాటు కుమార్తెచనిపోగా తాను చిన్న కూతురు ఇంట్లో ఉంటున్నది. ఈక్రమంలో లక్ష్మమ్మ అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరగా గత నెల17న ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అంబులెన్స్‌లో ఇంటికి తీసుకొచ్చారు. తల్లిని తన ఇంటికి తీసు కెళ్తానని కుమారుడు అనడంతో పంచాయతీ మొదలైంది. ఈతతంతు జరుగుతుండగానే తల్లి కన్నుమూసింది. ఇదిలా ఉండగా నగదు బంగారం పంపకాలు చేసుకోగా తానుఅంత్య క్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే అంత్యక్రియలు చేస్తానని చెప్పడంతో గ్రామపెద్దలు రూ. 2లక్షలు ఒప్పించారు. ఆదిలాబాద్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రేమించి యువతిని వివాహం చేసుకున్నాడు. అయితే కొంత కాలానికి మహిళ మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్తను అడ్డుతొలగించు కోవాలని ప్రియుడి సహకారంతో కొట్టి హతమార్చింది. ఎవరో దుండగులు తన భర్తను హతమార్చారని పోలీసులకుచెప్పింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడి హత్య ఆదిలాబాద్‌లో సంచలనం రేపింది. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. భార్యను. ప్రియుడిని అరెస్ట్ చేసి జైలుకు పం పారు. మెదక్ జిల్లాలో మరోమహిళ మైనర్ బాలుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. అతనిని వదిలి ఉండలేక చివరకు అతనితో చెన్నయ్‌కు పారిపోయింది. పారిపోయే ముందు బాలుడి ఇంట్లోనుంచి బంగారం, నగదు తీసుకురావాలని వత్తిడి చేసి ఆ డబ్బుతో చెన్నయ్‌లో ఇద్దరూ కలిసిజల్సాలు చేశారు. డబ్బు మొత్తం ఖర్చు పెట్టిన తరువాత బాలుడిని సిద్ధిపేటలో వదిలి తనఇంటికి వెళ్లిపోయింది. బాలుడు ఇచ్చిన సమాచారం తో సదరు మహిళను అరెస్ట్ చేసి ఫోక్సో కేసు పెట్టారు. ●

---

# ‘దక్షిణ’ ద్వారం!

కేరళ

**ఎ.వి.వి ప్రసాద్**

రాహుల్ గాంధీ రాయ్‌బరేలిని ఎంచుకొని వయనాడ్‌ను వదలి వేయడంతో కాంగ్రెస్ ఒక కొత్త వ్యూహాన్ని రూపొందించుకొన్నదనే విషయం స్పష్టమవుతోంది. ఎన్నికలకు ముందు ఈరెండు నియోజకవర్గాలు ఎంత చర్చనీయాంశమయ్యాయో, తర్వాత కూడా అంతే చర్చనీయాంశమవుతున్నాయి. అందుకు కారణం రెండు నియోజకవర్గాలు కూడా కాంగ్రెస్ కంచుకోటలుగా మారడం. కచ్చితంగా గెలుపొందే అవకాశంగల అభ్యర్థిగా రాహుల్‌కు నిజానికి రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయవలసిన అవసరంలేదు. కానీ ఉత్తరప్రదేశ్‌లోని కాంగ్రెస్ సెగ్మెంట్లు అమేథి, రాయ్‌బరేలిలో కాంగ్రెస్ పట్టు సడలడంతో 2019 ఎన్నికల నుంచి దక్షిణాదిలోని కేరళలో గల వయనాడ్‌ను కూడా రాహుల్ ఎంచుకొని విజయం సాధిస్తున్నారు. వరుసగా 2014, 19 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయాలను చవిచూసి కనీసం ప్రతిపక్ష హోదానైనా దక్కించుకోలేకపోయింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆ ఓటమి నుంచి బయటపడి కొంత మేరకు గట్టెక్కిందనే చెప్పాలి. కనీసం 250 సీట్లు ఆశించిన ఆ పార్టీ 99 సీట్లకే పరిమితం కావడం గుడ్డిలో మెల్ల అని చెప్పవచ్చు. అయితే గత ఎన్నికలతో పోల్చితే ఇది గణనీయమైన అభివృద్ధే అనిచెప్పాలి. రాహుల్ తీవ్ర విమర్శలను ఎదుర్కొంటూనే పార్టీని ఎలాగైనా మెజారిటీ మార్కును తీసుకురావడానికి ఎనలేని కృషి చేశారు. కాంగ్రెస్ సీట్ల సంఖ్య చాలా పెంచుకున్నా, స్పష్టమైన విజయాన్ని మాత్రం సాధించలేకపోయింది. పోటీ చేసిన రెండు నియోజకవర్గాలలో రాహుల్ భారీ మెజారిటీనే సాధించగలిగారు. వయనాడ్‌లో తన ప్రత్యర్థి అయిన సిపిఐనేత అన్నీరాజాపై 3.64 లక్షల ఓట్ల మెజారిటీ సాధించగా, రాయ్‌బరేలి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి దినేష్ ప్రతాప్‌సింగ్‌పై 3.89 లక్షల ఓట్ల మెజారిటీని సాధించారు. ఇది కాంగ్రెస్‌కు కొంత ఊరట కలిగించినా, మొత్తం సీట్ల విషయంలో అల్లంత దూరంలోనే ఉండిపోయింది. సాధారణ ఎన్నికల్లో రాహుల్‌తోపాటు ప్రియాంక కూడా పోటీ చేస్తే పార్టీకి ఎక్కువ ప్రయోజనం ఉంటుందని కూడా భావించారు. పార్టీకి గట్టి పట్టున్న అమేథి, రాయ్‌బరేలిలో రాహుల్ ఒక చోట పోటీ చేస్తే, ప్రియాంక మరొక చోట పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అమేథి నుంచి పోటీకి కిశోరీలాల్ శర్మను ఎంపిక చేయడంతో రాహుల్ రాయ్‌బరేలి నుంచి కూడా పోటీ చేస్తారని ముందు నుంచే వినిపించడంతో ప్రియాంక ఈసారికి ఇక పోటీ చేయకపోవచ్చని తెలిపోయింది. అయితే రాహుల్ గత సోమవారం (17, జూన్) రాయ్‌బరేలిలో కొనసాగుతానని ప్రకటిస్తూ వయనాడ్ నుంచి సోదరి ప్రియాంకగాంధీ పోటీ చేస్తారని ప్రకటించడంతో దక్షిణాదిలో కూడా కాంగ్రెస్ తన పట్టును కొనసాగించాలని నిర్ణయించినట్లు స్పష్టమవుతుంది.



ప్రియాంక గాంధీ

పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ప్రియాంక ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగడం కూడా ఇదే మొదటిసారి కావడంతో ఆమె గెలుపుపై అప్పుడే అంచనాలు కూడా మొదలయ్యాయి. రాహుల్ ఈ నియోజకవర్గం నుంచి మూడు లక్షలుపైగా ఓట్లతో విజయం సాధించడంతో ప్రియాంక కూడా అంతభారీ మెజారిటీయే సాధించవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. వయనాడ్ నుంచి ప్రియాంక ఎన్నికైతే తొలిసారిగా ఆమె పార్లమెంటులోకి అడుగుపెడతారు. ఆమె ఎన్నికల్లో గెలిస్తే ముగ్గురు గాంధీలు (సోనియా, రాహుల్, ప్రియాంక) ఒకేసారి పార్లమెంటులో ఉన్నట్లువుతుంది కూడా. వయనాడ్‌లో రాహుల్‌ను 2019, 24 ఎన్నికల రెండింటిలోను మంచి రేటింగే లభించింది. అయితే ఫలితాలు వెలువడిన 14 రోజులలోగా రెండోస్థానాన్ని వదులుకోవాల్సిన అవసరం ఉండడంతో ఆయన అందుకు వయనాడ్‌నే ఎంచుకొన్నారని అంటున్నారు. ప్రియాంక ప్రత్యక్ష ఎన్నికలలో ఇప్పటిదాకా పోటీ చేయకపోయినా, 2019, 24 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కొన్ని సీట్లయినా లభించాయంటే అందుకు రాహుల్ ఎంత కీలక పాత్ర పోషించారో, ప్రియాంక కూడా అంతే బాధ్యత వహించారు. 2019 నుంచే ఆమె క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టినా, అప్పట్లో ప్రత్యక్ష బరిలోకి దిగలేదు. ఈసారి అమేథి లేదా రాయ్‌బరేలి, ఆ రెండు కాదనుకుంటే ప్రధాని మోడీ నియోజకవర్గమైన వారణాసి నుంచి గాని ప్రియాంక పోటీ చేస్తారని అనుకున్నారు. అయితే ఆమె చివరి క్షణాల్లో పోటీ చేయాలనే ఆలోచన నుంచి తప్పుకొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించినా లోక్‌సభలో ప్రతిపక్ష నేత పదవిని స్వీకరించడానికి రాహుల్ సుముఖంగా లేకపోవడంతో ప్రియాంకఎన్నికై వచ్చిన తర్వాత ఆ పదవి ఆమె తీసుకొంటారని కూడా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు కుమారి షెల్జా, గౌరవ్ గొగొయ్, మనీష్ తివారిలో ఒకరికి ఆ బాధ్యతలు దక్కవచ్చని ఒకదశలో భావించారు. ఈ పదవిలో ఉండే వ్యక్తికి కేంద్ర కేబినెట్ హోదాతోపాటు ప్రతిపక్షాలను సమన్వయం పరచగల అవకాశం కూడా లభిస్తుంది. ఇందిరాగాంధీ పోలికలు ప్రియాంకలో ఎక్కువగా కనిపిస్తుండడంతో ఎన్నికలలో కొన్నిమార్కులు అదనంగా పొందడానికి ప్రియాంక ఉపయోగపడగలరని భావిస్తున్నారు. ప్రియాంక వయనాడ్ నుంచి పోటీ చేస్తే ఆ సీటు కచ్చితంగా కాంగ్రెస్‌కే తిరిగి లభిస్తుందనీ, మరో అభ్యర్థి అయితే విజయావకాశాలు కరిగిపోతాయని కూడా భావిస్తున్నారు. వయనాడ్‌కు ప్రియాంక కూడా చిరపరిచితురాలే. 2019, 24 ఎన్నికల్లో సోదరునికి ప్రచారం కోసం ఆమె వయనాడ్‌లో పలుమార్లు పర్యటించారు. రాహుల్ లోక్‌సభ సభ్యత్వం రద్దయినప్పుడు వయనాడ్‌లో ‘సత్యమేవ జయతే’ అనే భారీప్రదర్శన జరపగా, దానిలోకూడా ప్రియాంక పాల్గొన్నారు. ఇలా అవకాశం దొరికినప్పుడల్లా వయనాడు ప్రజలకు కూడా ఆమె దగ్గరవుతూ వచ్చారు గనుక ఉప ఎన్నికలో తేలికగానే విజయం సాధించే అవకాశాలున్నాయి. ఇటీవలి సాధారణ ఎన్నికల్లో హర్యానా, యుపి, రాజస్థాన్, మహారాష్ట్ర, జార్ఖండ్, పంజాబ్‌లో కాంగ్రెస్‌కు సీట్ల సంఖ్య పెరిగింది. ఆమె వయనాడ్ నుంచి ఎన్నికైతే దక్షిణాదిలో కాంగ్రెస్ మరింత బలపడే సూచనలున్నాయనికూడా పరిశీలకులు భావిస్తున్నారు. దక్షిణాదిలో సీట్లు బాగాపెరిగితే 2029ఎన్నికలు కాంగ్రెస్ మెడలో దండవేసే అవకాశం లభిస్తుంది. ●

---

# అధ్యక్ష ఎన్నికల్లో ‘సంస్కరణ’లనినాదం

ఇరాన్

**గన్ని మోహన్**

ఆసియా ఖండంలోని ఆరో అతిపెద్ద దేశంగాను, పశ్చిమాసియాలో రెండో అతి పెద్ద దేశంగా కొనసాగుతున్న ఇరాన్‌లో ఈనెల 28వ తేదీ జరిగే అధ్యక్ష ఎన్నికలు ఇప్పుడు ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ అధ్యక్ష అభ్యర్థిని నిర్ణయించడం కూడా అంతా ఇరాన్ మతపెద్ద నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. ఈనెల28వ తేదీ జరిగే అధ్యక్ష ఎన్నికలు ప్రధానంగా ఆరుగురు అభ్యర్థులతోనే పోటీఎక్కువ జరిగేలాఉంది. అమెరికా ఆంక్షలు, గల్ఫ్‌దేశాలతో సత్సంబంధాలు, పొరుగుననే ఉన్న ఇజ్రాయిల్‌తో వైరం వంటి అంశాలతోపాటు ఆర్థికవృద్ధి, వాణిజ్యబంధాలు, దౌత్యవిధానాలు కీలకంగా అనుభవజ్ఞులైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఇప్పుడు ఇరాన్ ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. యుద్ధ ఛాయలంటేనే భయపడుతున్న ఇరాన్‌ప్రజలు నిన్నమొన్నటివరకూ బురఖా ఆంక్షలతో సతమతమైంది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న దశలో అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్‌ప్రమాదంలో మృతిచెందడంతో ఇరాన్‌కు అధ్యక్ష ఎన్నిక అనివార్యమైంది. అధ్యక్ష ఎన్నికలకు వారం రోజులు మాత్రమే మిగిలి ఉన్న తరుణంలో ఇరాన్‌ప్రజలు ఈ ఎన్నికపై ఎవరి ప్రాధాన్యతలు వారికున్నట్లు చెపుతున్నారు. ఎవరైతే ఆర్థిక సవాళ్లను అధిగమించే ప్రణాళికలతో వస్తారో, హిజబ్ పై కఠిన చట్టాల అమలును తొలగించే నేతలకు ఇరాన్ ప్రజలు, మహిళలు పట్టం కడతారన్న అంచనాలున్నాయి. మొత్తం ఆరుగురు అభ్యర్థులుంటే వారిలో ఐదుగురు కన్సర్వేటివ్‌లే ఉన్నారు. ఒకే ఒక్కరు సంస్కరణలవాదిగా పోటీలో నిలిచారు. ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయంగా అమలవుతున్న ఆంక్షలు, మహిళలు విధిగా హిజబ్ ధరించాల్సిందేనన్న కఠినచట్టాలు అమలవుతున్న దేశం ఇప్పుడు అధ్యక్షుడి ఎన్నికలో ఓటర్ల మనోభావాలు కీలకంగా మారుతున్నాయి. పోటీలో ఉన్న ఆరుగురు నాయకులు ప్రసంగాలు తీపిగా ఉన్నాయని వాటిని అమలుచేయడం కల్ల అని బాహాటంగానే విమర్శలు ఎదుర్కొంటున్న అభ్యర్థులు ఎన్నికల్లో ఎలా నెగ్గుకొస్తారన్నదే అంతుబట్టకుండా ఉంది. 8.9 కోట్లజనాభా ఉన్న దేశంలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా క్షీణించింది. భవిష్యత్తులో మెరుగుపడుతుందన్న ఆశలు కూడా ప్రజల్లో సన్నగిల్లాయి. ఈపరిస్థితిలో మార్పులు తీసుకువచ్చే సత్తా ఈ కొత్తనాయకులకు ఉంటుందా అన్న సందేహాలు కూడా ప్రజలను చుట్టుముడుతున్నాయి. ఇరాన్ మతపెద్ద ఖొమైనీ నిర్దేశించిన గార్డియన్ మండలి ఆరుగురు అభ్యర్థులను క్రోడీకరించింది. పార్లమెంటు స్పీకర్ మహ్మద్ బాఘేర్ ఘాలిబాఫ్, సయీద్ జలీలీ, ఏకైక సంస్కరణలవాది మసౌద్ పెజెష్కియాన్‌లు వీరిలో కీలకంగా నిలిచారు. దేశానికి



మసూద్ పెజెష్కియాన్

అవసరమైన ఆర్థికప్రణాళికలతో ముందుకు వచ్చే వారికే ఓటువేయాలని ఇరాన్‌ప్రజలు విశ్వసిస్తున్న తరుణంలో పెజెష్కియాన్ పేరు ఎక్కువగా రేసులో ఉంది. 2021లో జరిగిన ఎన్నికల్లో రైసీ అధికారం చేపట్టారు. ఓటర్లు కేవలం 49శాతంమాత్రమే పాల్గొన్నారు. 1979 ఇస్లామిక్ విప్లవంతర్వాత అతితక్కువ ఓటింగ్ సగటు నమోదైంది. దేశ పరిస్థితుల తోపాటు గాజాయుద్ధం కూడా ఎన్నికలపై ప్రభావం చూపిస్తుంది. పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఇరాన్ అణువిధానాలపై దౌత్యపరమైన సవాళ్లు కూడా ఈ ఎన్నికల్లో ప్రతిబింబించనున్నాయి. అత్యంత వివాదంగా మారిన హిజబ్ ధారణ చట్టం తొలగిస్తేనే మహిళల ఓటుబ్యాంకు వారికి పడుతుందన్నది నిర్వివాదాంశం. 2022లో మహసా అమిని హిజబ్ వివాదాల్లోనే మరణించింది. అప్పటినుంచి దేశంలో వెల్లువెత్తిన నిరసనను ఇరాన్ కఠినంగా అణిచివేసినా లోలోపల మహిళల్లో విద్వేషం రగులుతూనే ఉంది. ఇక ఎన్నికల్లో ఎంతమంది పోటీచేసినా ఇరాన్ మతపెద్ద ఖొమైనీ దృష్టి ఎవరిపైఉందనేది సస్పెన్స్‌గా ఉంది. సుదీర్ఘకాలం ఎంపిగాను, ఆరోగ్యమంత్రిగాను పనిచేసిన పెజెష్కియాన్‌పేరు ఎక్కువ వినిపిస్తోంది. హృద్రోగ సర్జన్ కూడా అయిన పెజెష్కియాన్ ఆరోగ్యమంత్రిగా సేవలందించారు. ఇరాన్‌లో సంస్కరణలు అనివార్యమని గట్టిగా వాదిస్తున్న నాయకుడు. చరిష్మా, పరపతి, ఫాలోయింగ్ వంటివి లేని పెజెష్కియాన్ కార్యాచరణ ఇప్పుడు ఇరాన్ ప్రజలకు చేరువగా ఉన్నట్లు పరిశీలకుల అంచనా. పెజెష్కియాన్‌తోపాటే అమిర్ హోస్సేన్ ఘజిజాదేహ్ హాషేమి, టెహ్రాన్ మేయర్ అలిరెజా జకాని మహ్మద్ బాఘేర్ గాలిబాఫ్ వంటి వారున్నారు. ఇక యుద్ధవీరుడుగా ఉన్న కన్సర్వేటివ్ కేటగిరీలో మరోనేత సయీద్ జలీలీ కూడా తెరపైకి వచ్చారు. ఆయనతోపాటు ముస్తఫా పోర్‌మహ్మదీ కూడా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఇరాన్ సైనిక విభాగం ఐఆర్‌జిసితో సన్నిహిత సంబంధాలున్నాయి. అణిచివేత కార్యాచరణకు సూచనలు సలహాలిచ్చే ప్రముఖునిగా వెలుగొందారు. ఇక స్పీకర్‌గా కూడా పనిచేసిన సీనియర్ కన్సర్వేటివ్ నాయకుడు ఘాలిబాఫ్ కుటుంబంపై అవినీతి ఆరోపణలు ఎక్కువగా ఉండటంతో వీరందరిలోను కన్సర్వేటివ్‌లు అందరికంటే సంస్కరణల వాదులకే ఇరాన్ ప్రజలు ఇప్పుడు పట్టం కట్టేయోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆకోవలోకి వస్తే ఇప్పుడు హృద్రోగ నిపుణుడు పెజెష్కియాన్ ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు నాణ్యమైన చికిత్స చేయగలరన్న నమ్మకం వ్యక్తం అవుతోంది. అందువల్లనే ఇప్పుడు అధ్యక్షరేసులో పెజెష్కియాన్‌పేరు మారుమోగుతోంది. ఆరుగురిలోను మెజార్టీ నేతలు కన్సర్వేటివ్‌లే. ఏకైక సంస్కరణల వాదిగా పెజెష్కియాన్ తెరపైకి వచ్చారు. ఇరాన్ మతపెద్ద ఆయతుల్లా ఖొమైనీకి చేరువ కాగలడా, తన సంస్కరణలతో ఇరాన్ ఆర్థికవ్యవస్థను గాడిలోకి తీసుకురాగలరా అన్నదే ఇప్పుడు ఇరాన్‌ప్రజల్లో సర్వత్రా నలుగుతున్న చర్చ. మెజార్టీ జనాభా మాత్రం ఇరాన్‌లో సంస్కరణలు కోరుతున్నారు. హిజాబ్ ఆంక్షలు ఎత్తివేయగలిగే నాయకుడినే ఎన్నుకునేందుకు సిద్ధం అవుతున్నారు. ఆ కోవలోకి వస్తే మసూద్ పెజెష్కియాన్ ఇరాన్ అధ్యక్ష రేసులో అగ్రభాగంలో ఉన్నట్లుచెప్పకతప్పదు. ●

---

# వన్నె తరుగుతున్న తెలుగు వెలుగులు

**కోట దామోదర్**

విద్యావంతులు మాతృభాష సమస్యను ఎదుర్కొంటే మనం కలలు కంటున్న స్వేచ్ఛా భారతాన్ని సాధించలేమని, అన్ని స్థాయిలలో మాతృభాషను ప్రభుత్వ భాషగా, బోధనా భాషగా కొనసాగించాలని మహాత్ముడు ఆనాడే కోరారు. నేటికీ మహాత్ముడి మనోవ్యథను చిత్రించే పరిస్థితులు ఎందుకున్నాయో ఆలోచించాల్సిన విషయమే. భారత రాజ్యాంగం (ఆర్టికల్ 350ఎ), కొఠారి కమిషన్ ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరం అని సూచించారు. యునెస్కోతోపాటు అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూడా పిల్లలకు మాతృభాషలోనే చదువు చెప్పాలని చెబుతున్నాయి. ఉత్పత్తిలో అత్యున్నతస్థాయి అభివృద్ధి సాధించిన జపాన్ దేశీయ మాధ్యమాన్ని అత్యున్నత స్థాయిలో అమలుచేస్తోంది. భారతప్రభుత్వం 2010లో ప్రాథమిక స్థాయినుంచి మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించినప్పటికీ ఎలాంటి ఫలితం ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం. చాలా దేశాలు మాతృభాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుండగా, మనదేశం మాత్రం ఆంగ్ల భాషకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం విచారకరం. యువత ఇంగ్లీషు భాషపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో అన్ని రాష్ట్రాల్లో మాతృభాషా మాధ్యమాన్ని బోధించే ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. తెలుగు వద్దు ఆంగ్లం ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాలలు యువతను, తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. భాష ఒక దేశ నాగరికత, సంస్కృతి, ప్రజాజీవితాన్ని ప్రతిబింబిస్తుంది. భాష అనేది భావాన్ని వ్యక్తీకరించడానికి మాత్రమే కాకుండా భావాలు ఏకీకృతం చేయడానికి, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి సహాయపడుతుంది. మనం తల్లి నుండి మొట్టమొదటగా నేర్చుకునేది, ఎక్కువగా మాట్లాడేది, భావోద్వేగ లేదా హృదయానుగత సంబంధం కలిగినదీ ప్రతిచర్యలో ఉపయోగించేది మాతృభాష. చదువు సమయంలో పిల్లలకు ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు మాతృభాషలో బోధన తప్పనిసరి. విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడంలో మాతృభాష ముఖ్యప్రాతపోషిస్తుంది. మాతృభాషలో బోధించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, దేశభక్తి పెంపొందుతాయి. మాతృభాషలో వ్యక్తీకరించడం, బోధించడం, నేర్చుకోవడం వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయి. వ్యక్తిత్వ వికాసం, కళాపోషణ, సాహిత్య అభినయం, సృజనాత్మకత, తీర్పుమొదలైన వాటిలో మాతృభాషప్రధాన పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో చదువుకోవడం వల్ల ప్రతిపాఠాన్ని కంఠస్తం చేయకుండా సులభంగా అర్థం చేసుకోవచ్చు. అర్థం చేసుకున్న పాఠం మరచిపోలేం. అంతేకాదు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. అవగాహన భావాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వీలుకల్పిస్తుంది. విద్యార్థి మాతృభాషలో జ్ఞానాన్ని పెంపొందించుకుని స్వీయరచనకు సిద్ధమవుతాడు. మాతృభాషలో విద్యాబోధన చేస్తే విషయం బాగా అర్థమవుతుంది. ఇంగ్లీషు మీడియంలో అదే చదివే పిల్లలు పాఠంపై పట్టుసాధించలేరు. ఇంగ్లీషు మీడియంలో చదివిన వారిని, మాతృభాషా మాధ్యమంలో చదివిన వారిని పరిశీలించినప్పుడు మాతృభాషా మాధ్యమంలో చదివే వారికి పాఠ్యాంశాలపై ఎక్కువ అవగాహన ఉంటుంది. ఇప్పటివరకు ఏ పార్టీ అయినా ప్రాథమికవిద్యను ఇంగ్లీషు మీడియానికి మార్చుతామని, తెలుగుని ఒక సబ్జెక్టుగా మాత్రమే ఉంచుతామని హామీలు ఇవ్వడం జరిగింది. అంతే తప్ప ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమంలో ఉంచి ఇంగ్లీషుని ఒక సబ్జెక్టుగా ఉంచుతామని ఏ ఒక్కపార్టీ కూడా ఇంత వరకు హామీ ఇవ్వలేదు. తెలుగు మాధ్యమంలో చదువుకు, ఉపాధికి ఏపార్టీ కూడా హామీలు ఇవ్వకపోవడమే కాదు గత మూడేళ్లనుంచి అనేక ప్రాథమిక పాఠశాలలను ఆంగ్ల మాధ్యమంగా మార్చారు. దీంతోపాటు మిగిలిన పాఠశాలలను కూడా మార్చే అవకాశాలున్నాయి. ఇకనుంచి అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం అవుతుందనటంలో సందేహంలేదు. ఇందుకు కారణం విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్ల మాధ్య




మంపై మక్కువ చూపుతున్నారనే ఒక్క కారణం చూపుతూ తెలుగు మాధ్యమాన్ని లేకుండా తీసిపారేస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు మాతృభాషపై పట్టు కోల్పోవడమే కాక గురువులు చెప్పేపాఠంలోని సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకుండాపోయింది. ఒకానొక సందర్భంలోమహాత్మా గాంధీ మాతృభాషలో విద్య ఉంటే స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన్నారట. ఇది మాత్రం అక్షరసత్యమే. భాషా చాతుర్యం ఉంటేఏదైనా సంక్లిష్టమైన విషయాన్ని సులభంగా పరిష్కరించగలం. ప్రతిదాన్ని క్షణాల్లో వివరించగలం. ఊహాత్మక ఆలోచనకు, ఊహాత్మకశక్తికి, సృజనాత్మకతకు మూలం మాతృభాష. మాతృభాషను విస్మరించి పరభాషకు పట్టం ఎందుకు కడుతున్నారంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పరభాషలోనే దొరుకుతున్నాయి కాబట్టి. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆంగ్ల మాధ్యమంలోనే చదివించడానికి ఆసక్తి చూపుతున్నారు. మాతృభాషలో ప్రాథమిక విద్య లేనందున విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యం కోల్పోతున్నారు. ఆంగ్ల మాధ్యమం వల్ల పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అంతేకాకుండా ఆంగ్ల మాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగు మాట్లాడితే అందులో చాలావరకు తప్పులుంటున్నాయి. అంటే వారు కనీసం మాట్లాడటానికి కూడా విముఖత చూపుతున్నారు. రాబోవు రోజుల్లో తెలుగు మాట్లాడేవారి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముంది. ఆంగ్ల మాధ్యమానికి ఉన్నంతగా ప్రోత్సాహకాలు తెలుగు మాధ్యమానికి లేకపోవడంతో ప్రజలు కూడా తమ పిల్లలు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని మార్పు కోరుకుంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ మాతృభాషకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. అక్కడి విద్యావిధానం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుంది. కాబట్టి వారు ఎక్కువ ఒత్తిడికి గురికాకుండా విద్యావ్యవస్థలో అనేక మార్పులు చేస్తున్నారు. జపాన్‌లో విద్యార్థులకుపాఠాలే కాకుండా ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? కొన్ని విషయాల్లో కఠినంగా ఉండటం ఎలా? స్వీయ నియంత్రణ ఎలా ఉండాలి? ఈ సబ్జెక్టులను ప్రాథమిక మాధ్యమంలోనే విద్యార్థులకు బోధిస్తారు. పది సంవత్సరాల వరకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా చిన్నచిన్న పరీక్షలతోనే విద్యార్థులకు బోధిస్తున్నారు. పరిశుభ్రత ప్రతిఒక్కరి నైతిక బాధ్యతగా భావించి ప్రాథమిక దశనుంచే విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే కాకుండా వారితోపాటు పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భవిష్యత్తులో వారికి ఉపయోగపడే జపనీస్ కాలిగ్రఫీ, సాహిత్యం కూడా నేర్పిస్తారు. ఆరేళ్లలోపు పిల్లలందరిని తప్పనిసరిగా పాఠశాలకు పంపాలి. ఇక్కడ పాఠశాలలు వారానికి నాలుగున్నరోజులు మాత్రమే పనిచేస్తాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా ప్రతిభతక్కువగా ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. మనదేశంలో 10వ తరగతి పరీక్ష లాగా ఇక్కడ కూడా బ్యాకలారియాట్ పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఈపరీక్షలో ఉత్తీర్ణులైతేనే సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తయినట్లు, బ్యాకలారియాల్ అనేది యుఎస్ స్కూల్ డిప్లొమాకి సమానం. తెలంగాణలో ప్రభుత్వ బడులు మూసివేయడం బాధాకరమైన విషయం. అందుకు కారణం బడుల్లో పిల్లలు లేకపోవడం వల్లే మూసివేస్తున్నామని ప్రభుత్వం చెబుతుంటే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం పాఠశాలలో టీచర్స్ కొరత వల్లే పిల్లలను పంపలేకపోతున్నామని చెబుతున్నారు. కానీ ఆయా ప్రభుత్వబడుల్లో పిల్లలు చేరకపోవడానికి, తల్లిదండ్రులు చేర్పించకపోవడానికి గల అసలు కారణాలను తెలుసుకోవడానికి అధికారికంగా, శాస్త్రీయంగా ఒక్కప్రయత్నం కూడా జరగలేదు. కేవలం ఉపాధ్యాయులనే నిందిస్తున్నారనే విషప్రచారం జోరుగా సాగుతోంది. పిల్లలను తెలుగు మీడియం చదివిస్తే రాబోవు రోజుల్లో సరైన ఉద్యోగ అవకాశాలు ఉండవేమో అనేఉద్దేశ్యంతో ఇంగ్లీషు మీడియంచదువు కొరకు ఊరి బడిని వదిలి, కిక్కిరిసిన బస్సుల్లో తమ పిల్లలను దూర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ బడులకు పంపుతున్నారు. కాగా సర్కారు బడుల్లో ముఖ్యంగా ప్రైమరీ స్థాయిలో ఒకటి లేదా రెండు గదుల్లో అన్ని తరగతులు ఒకరు లేదా ఇద్దరు టీచర్లు నిర్వహించాల్సి రావడం మరొక ప్రధాన కారణం. ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా ఉపాధ్యాయుల కొరత నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# నీట్ లీకేజి సూత్రధారి సంజీవ్ ముఖియా





## పరారీలో ఉన్న ముఖియా కోసం ప్రత్యేక బృందాల గాలింపు

## బాయ్స్ హాస్టల్‌నుంచే మొత్తం లీకేజి వ్యవహారం

**పాట్నా,జూన్ 22:** నీట్‌ప్రశ్నాపత్రాల లీకేజిలో ప్రధానసూత్రధారి బీహార్‌లోని షాపూర్‌కు చెందిన సంజీవ్ ముఖియా పరారీలో ఉన్నాడు. వైద్యవిద్యాకోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్ యుజి ప్రవేశపరీక్ష ఎన్టీయే నిర్వహించింది. పరీక్ష నిర్వహణకు ముందు పేపర్ లీకేజి కావడం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున దుమారమే చెలరేగింది. ఈ పేపర్ లీకేజి మొత్తం పాట్నాలోని ఒక బాలుర హాస్టల్ కేంద్రంగా జరిగిందని తేల్చారు. నాలుగో తేదీనే లీకేజి మాస్టర్‌మైండ్ బీహార్ నూర్స రాయ్‌లోని నలందా ఉద్యానవన కళాశాల టెక్నికల్ అసిస్టెంట్ సంజీవ్‌ముఖియా బాయ్స్ హాస్టల్‌లో నీట్‌రాసే 25 మంది విద్యార్థులకు వసతి కల్పించాడు. సంజీవ్‌ముఖియా నీట్ ప్రశ్నాపత్రం, జవాబుల పత్రాన్ని అదే హాస్టల్‌లో విద్యార్థులకు అందించాడని సమాచారం. ఇందుకోసం ఆ హాస్టల్‌ను ప్రభాత్‌రంజన్ అనే వ్యక్తినుంచి తీసుకున్నాడు. బీహార్‌పోలీసుల ఆర్థికనేరాల విభాగం ప్రభాత్ రంజన్‌ను కూడా ప్రశ్నించింది. రంజన్ నీట్‌పేపర్లను ప్రొఫెసర్ నుంచి తీసుకుని సంజీవ్‌ముఖియాకు వచ్చినట్లు తేలింది. పరీక్షకు ముందురోజేపేపర్లు విద్యార్థులకు వచ్చినా సమయం లేకపోవడంవల్ల పూర్తిగా చదవలేదని సమాచారం.

ఇక పోలీసులు దర్యాప్తుచేస్తున్న పేపర్‌లీక్ కేసులో ముఖియాతో పరిచయం ఉన్న రవి అత్రిపేరు కూడా బయటికి వచ్చింది. ఇపుడు ముఖియా అరెస్టుకోసం పోలీస్‌బృందాలు గాలిస్తున్నాయి. ముఖ్యంగా ఈఓయూ, నలంద, గయ నవాడా జిల్లాల్లో ఎక్కువ గాలింపుజరుగుతోంది. లీకయిన పేపర్లు యూపీనుంచి జార్ఖండ్ మీదుగా బీహార్‌కు చేరినట్లు అనుమానిస్తున్నారు. జార్ఖండ్‌లో కూడా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నీట్ లీకేజి కేసులో ముఖియా పేరు మారుమోగింది. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహా అనేక పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజికి సూత్రధారి అని ముఖియాను అనుమానిస్తున్నారు. పేపర్ లీకులకోసం ఒక ప్రత్యేక గ్యాంగ్‌నే ఏర్పాటుచేసాడు. సంజీవ్ కుమారుడు శివకుమార్ గతంలో బిపిఎస్‌ఇ పరీక్ష లీక్‌వ్యవహారంలో అరెస్టు అయ్యాడు. ఇప్పటికీ జైలులోనే ఉన్నాడు. సంజీవ్ ముఖియా భార్య మమతా దేవి గతంలో రామ్‌విలాస్ పాశ్వాన్‌కు చెందిన లోక్‌జనశక్తినుంచి పోటీచేసారు. వరుస పేపర్ లీకులతో సతమతం అవుతున్న కేంద్రం బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వపరీక్షలు, చట్టవిరుద్ధ వ్యవహారాల నిరోధక చట్టం 2024ను అమలులోకి తెచ్చారు. ఈ ప్రకారం ఎవరైనాచట్టవిరుద్ధంగా పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్‌చేసినా పరీక్షరాసేవారికి అనుచితంగా సాయంచేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్‌చేసినా నకిలీపరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీచేసినా నేరం కిందకు వస్తుంది. ఇందుకు బాధ్యులైనవారికి ఐదునుంచి పదేళ్లవరకూ జైలుశిక్షతోపాటు కోటిరూపాయలవరకూ జరిమానా కూడా విధించే అవకాశం ఉంది.

# అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర బిజెపి సమాయత్తం




## వరుసవెంబడి సమీక్షలతో బిజెపి నేతలు బిజీబిజీ

**ముంబయి, జూన్ 22:** రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి మహారాష్ట్ర విభాగం వరుసవెంబడి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది. ముందురోజు రాత్రినుంచి సమావేశాలుప్రారంభం అయ్యాయి. శనివారం ఐదు గంటలపాటు జరిగిన సమావేశంలో ఎన్నికల ప్రచారం ప్రణాళికను ఖరారు చేసారు. 288 మంది సభ్యుల రాష్ట్ర అసెంబ్లీకి అక్టోబరులో ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాషాయం పార్టీకి మహారాష్ట్రలో షాక్ తగిలింది. 23స్థానాలనుంచి తొమ్మిదికి పడిపోయింది. అధికారంలో ఉన్న మహాయుతి బిజెపి, షిండేశివసేన, అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 48 స్థానాల్లో 17స్థానాలు మాత్రమే గెలిచాయి. అదే మహావికాస్ అగాఢి ఎంవిఎ ప్రభుత్వం ఈసారి 30 స్థానాలను గెలిచింది. కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన ఠాకరే వర్గాలకే ఎక్కువస్థానాలు రావడంతో బిజెపి ఒక్కసారిగా ఖంగుతిన్నది. కేంద్రమంత్రి పియూష్‌గోయల్, బిజెపిప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, ముంబయి యునిట్‌చీఫ్ ఆశిష్ షేలార్,సీనియర్ నాయకులు రావ్‌సాహెబ్ దన్వే, పంకజా ముండే ఇతర కీలక నేతలు హాజరయ్యారు. అసెంబ్లీఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాలు మిత్రులతో పొత్తులపైనా చర్చలు జరిగాయి. మరోసారి కీలకసమావేశం నిర్వహించి పొత్తులు కూడా ఖరారు చేస్తారని సమావేశంలో పాల్గొన్న బిజెపి సీనియర్‌నేత ఒకరు వెల్లడించారు. బిజెపికి ప్రస్తుతం 288 మంది సభ్యులున్న అసెంబ్లీలో 104 మంది ఎమ్మెల్యేలున్నారు. విభజనకుముందు శివసేన 56 స్థానాల్లోగెలిచింది.

అయితే ఉద్ధవ్‌థాకరే ఆధ్వ ర్యంలోని పార్టీ తర్వాత బిజెపితో తెగతెంపులు చేసుకుని ఎంవిఎభాగస్వామిగాచేరి థాకరే ముఖ్య మంత్రి అయ్యేందుకు వెసులుబాటు కలిగింది. అటు శివసేన, ఇటు ఎన్సీపీలో చీలికలు వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు ఈ చీలిక పార్టీలకు గుణపాఠమే చెప్పారు. మొత్తంగా కలతిసి 17 స్థానాలు మాత్రమేగెలిస్తే శరద్‌పవార్ ఎన్సీపీ, థాకరే శివసేన, కాంగ్రెస్ పార్టీలు మూడు కలిసి 30 స్థానాలు గెలుచుకోవడం పార్టీకి రాజకీయంగా పెద్దషాక్ అనే చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఓటమి పునరావృతం కాకుండా గట్టిచర్యలు తీసుకునేందుకువీలుగా ఇప్పటినుంచే ముంబయిలో బిజెపి కసరత్తులు ప్రారంభించింది.

# తిరుగు ప్రయాణంలోనూ సునీతకు తిప్పలు

**వాషింగ్టన్, జూన్ 22 :** సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా పడిన తర్వాత ఎట్టకేలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగు పెట్టారు భారత సంతతి వ్యోమిగామి సునీతా విలియమ్స్. ఆమెతో పాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక జూన్ 5న ఐఎస్ఎస్ చేరుకున్న సంగతి తెలిసిందే.ఇప్పుడు వారి తిరుగుప్రయాణానికీ సమస్యలు తలెత్తాయి. దీంతో ల్యాండింగ్ వాయిదా పడింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ ఈ రోదసి యాత్ర చేపట్టారు. జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావల్సి ఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతోభూమిపై ల్యాండింగ్‌ను వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 26న వీరు తిరుగు ప్రయాణం కానున్నట్లు నాసా ప్రకటించగా.. ఇప్పుడు మరోసారి వాయిదా పడింది.



కొత్త తేదీని ఇంకా వెల్లడించలేదు. అన్నీ అనూకీలిస్తే జులై 2న వీరి రిటర్న్ జర్నీ ఉండొచ్చని నాసా అంచనా వేస్తోంది. అమెరికా అంతరిక్ష సంస్థ – నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా బోయింగ్ సంస్థ రూపొందించిన స్టార్‌లైనర్ ఇది. ఈ వ్యోమనౌకకు ఇదే తొలి మానవసహిత యాత్ర. ప్రయోగం సమయంలోనూ దీనికి పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. హీలియం లీకేజీ కారణంగా గైడెన్స్‌– కంట్రోల్ థ్రస్టర్లలో ఇబ్బందులు ఎదురై వీరి అంతరిక్ష యానం పలుమార్లు వాయిదా పడింది. చివరకు జూన్ 5న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. అయితే, రోదసిలోకి వెళ్లిన తర్వాత కూడా కాస్త ఆలస్యంగా ఐఎస్ఎస్‌తో అనుసంధానం కాగలిగింది.

సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర, గతంలో ఆమె 2006, 2012లో ఐఎస్ఎస్ వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్‌క్స్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈ సారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయ్యింది.

# బాల్టిమోర్ బ్రిడ్జి ఘటనలో నౌకలోని 8 మంది సిబ్బంది భారత్‌కు!

**వాషింగ్టన్, జూన్ 22:** అమెరికాలోని బాల్టిమోర్ బ్రిడ్జిని ఢీకొట్టిని కంటెయినర్ నౌకలోని భారతీయ సిబ్బందిలో 8 మంది స్వదేశం బయలుదేరారు. మీరు ఇండియా రావడానికి కోర్టు అనుమతిచ్చింది. నౌక బాల్టిమోర్ బ్రిడ్జిని ఢీకొట్టి మూడు నెలలు కావస్తోంది. నౌకలోని మొత్తం 21 మంది సిబ్బందిలో ఇంకా నలుగురు నౌకలోనే ఉన్నారని బాల్టిమోర్ మారిటైమ్ ఎక్స్చేంజ్ తెలిపింది. మిగిలిన సిబ్బంది మాత్రం బాల్టిమోర్ లోని ఓ సర్వీస్ రెస్టారెంట్‌లో ఉంచారు. నౌక బ్రిడ్జిని ఢీకొన్న ఘటనకు సంబంధించి దర్యాప్తు జరుగుతున్నందునే వీరిని ఇంకా అక్కడే ఉంచినట్లు సమాచారం. నౌకలోని 21 మంది సిబ్బందిలో 20 మంది భారతీయులే. నౌక బాల్టిమోర్ నుంచి శుక్రవారం వర్జీనియాలోని నార్‌ఫోక్ బయలుదేరింది. అక్కడి దానిని రిపేర్ చేస్తారు. ఏఈ ఏడాది మార్చిలో అమెరికా బాల్టిమోర్ ఫ్రాన్సిస్ స్కాట్‌కి బ్రిడ్జి కంటెయినర్ నౌక ఢీకొనడంతో బ్రిడ్జి కుప్పకూలింది. ఈ ఘటనలో బ్రిడ్జిపై పనిచేస్తున్న ఆరుగురు నిర్మాణ కార్మికులు మృతిచెందారు.

# ఉత్తరకొరియాకు చెక్‌పెడుతున్న దక్షిణకొరియా




**సియోల్, జూన్ 22:** ఉత్తరకొరియా కవ్వింపు చర్యలు, సరిహద్దుల్లో నిర్మాణాలు, తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియాలో పర్యటన వంటి అంశాలతో అప్రమత్తం అయిన దక్షిణకొరియా తనమిత్రదేశం అమెరికా సైనిక బలగాలను మొహరింపచేసింది. అమెరికాలో అత్యాధునిక అణు ఇంధన సామర్థ్యం ఉన్న విమానాల క్యారియర్‌నౌక దక్షిణకొరియా జలాల్లోకి ప్రవేశించింది. ఉత్తరకొరియా హెచ్చరికలకు ధీటుగా తమ సైనిక బలగాలకు శిక్షణ ఇచ్చేందుకుగాను యుద్ధవిమానాల వాహక నౌకను తరలించింది. యుఎస్ఎస్ థియోడోర్ రూజ్‌వెల్ట్ స్ట్రైక్‌గ్రూప్ యుద్ధనౌక జలాల్లోకి వచ్చింది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు పరస్పరం రక్షణరంగంలో మరింతగా సాయం చేసుకునేందుకు జరిగిన ఒప్పందంపై దక్షిణ కొరియా తీవ్రంగా పరిగణించింది. తమ దేశంలోని రష్యా రాయబారిని పిలిచి ఈ ఒప్పందంపై తమ అభ్యంతరాలు, నిరసనను తెలిపింది.

ఈ ఒప్పందం తమ దేశభద్రతకు ముప్పు తెస్తుందని ఇదే జరిగితే తమ దేశం ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీచేస్తుందని, రష్యా దండయాత్రను కట్టడిచేసేందుకు ఉక్రెయిన్‌కు సహకరించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. అంతేకాకుండా రష్యాతో తమ సంబంధాలను పూర్తిగా తెంచేసుకునే పరిస్థితులు వస్తాయని హెచ్చరించింది. ఈనెల మొదటివారంలోనే యుఎస్, దక్షిణకొరియా,జపాన్ దేశాల రక్షణరంగ చీఫ్‌లు సింగపూర్‌లో భేటీ అయ్యారు. వైమానిక, నావికా, సైబర్‌స్పేస్‌రంగాల్లో జరిగే దాడులను ముప్పేట ఎదుర్కొనేవిధంగా కసరత్తులు చేసేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసమే థియోడోర్ రూజ్‌వెల్ట్ వైమానిక వాహిక నౌకను తీసుకు వచ్చినట్లు చెపుతున్నారు. ఉత్తరకొరియా హెచ్చరికలను ధీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా ఈ శిక్షణ కసరత్తులు ఉండాలని నిర్ణయించారు.

అమెరికాకు చెందిన కార్ల్‌విన్స న్‌దక్షిణకొరియాకు ఏడునెలలక్రితమే వచ్చింది. ఇపుడు కొత్తగా థియోడర్ రూజ్‌వెల్ట్ రావడంతో ఉత్తరకొరియాకు తమ మిత్రదేశం సైనికబలగాలతో తమ రక్షణరంగ పటిష్టతను చాటిచెప్పే ప్రయత్నాలను చేసినట్లయింది. గత ఏప్రిల్‌లోనే థియోడర్ రూజ్‌వెల్ట్ మూడు కోణాల్లో దాడులుచేసే కసరత్తుల్లో పాల్గొంది. దక్షిణకొరియా, జపాన్ నావికాదళాలతో కలిసి విన్యాసాల్లో పాల్గొంది. అదికూడా వివాదాస్పదమైన తూర్పు చైనా సముద్రంలోనే ఈవిన్యాసాలుచేసాయి. ఉత్తరకొరియా హెచ్చరికలు రానురాను మరింత మితిమీరుతుండటంతో జపాన్, అమెరికా, దక్షిణకొరియాలు సంయుక్త యుద్ధప్రణాళికలకు సన్నద్ధం అవుతున్నాయి. ఒకవేళ ఉత్తరకొరియా అణువ్యవస్థలతో దాడులకు ఉపక్రమిస్తే తమ మిత్రదేశం దక్షిణకొరియాకు అణువ్యవస్థలతోనే బుద్ధిచెప్పేవిధంగా అమెరికాజపాన్ దేశాలు కూడా సిద్ధం అవుతున్నాయి.

## హిందూజా కుటుంబ సభ్యులు

# నలుగురికి జైలు శిక్ష!

## ఇంటి పనివాళ్లను వేధించిన కేసులో స్విట్జర్లాండ్ కోర్టు తీర్పు



**బెర్న్, జూన్ 22:** భారతీయ మూలాలున్న సంపన్న హిందూజా గ్రూప్ కుటుంబ సభ్యులు నలుగురికి స్విట్జర్లాండ్‌లోని జెనీవా కోర్టు జైలు శిక్ష విధించింది. ఇంటి పనివారికి తక్కువ వేతనాలు ఇవ్వడంతో పాటు వేధింపులకు గురిచేశారనే ఆరోపణలపై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు వెలువరించింది. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే తీవ్రమైన నేరారోపణను తోసిపుచ్చింది. నాలుగు నుంచి నాలుగున్నర ఏళ్ల పాటు జైలు శిక్షపడిన వారిలో ప్రకాశ్ హిందూజా, ఆయన కమల్, కుమారుడు అజయ్, కోడలు నమ్రత ఉన్నారు.

నిరక్షరాస్యులైన భారతీయులను తీసుకొచ్చి జెనీవాలోని తమ విలాసవంతమైన విల్లాలో సేవకులుగా నియమించుకున్నారని, వారి పాస్‌పోర్టులను ప్రకాశ్ హిందూజా కుటుంబం తీసేసుకుందని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. వేతనాలను స్విస్ కరెన్సీలో కాకుండా రూపాయల్లో చెల్లిస్తున్నారని, అదీ కూడా సేవకుల చేతికి ఇవ్వకుండా భారత్‌లోని వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నారనితెలిపింది. రోజుకు 18 గంటలకు పైగా పనిచేయించుకోవడం, తగు విశ్రాంత సమయాన్ని ఇవ్వకపోవడం, విల్లాను వదిలి వెళ్లటానికి అనుమతించకపోవడం తదితర నేరారోపణలను మోపింది. స్విట్జర్లాండ్ చట్టాలను ఉల్లంఘించారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. తీర్పు వెలువడే సమయంలో నిందితులు నలుగురు కోర్టులో లేరు. వారి మేనేజర్ ఒకరు హాజరయ్యారు. అతనికి కోర్టు 18 నెలల జైలు శిక్ష విధించినప్పటికీ అమలు చేయకుండా నిలిపివేసింది. ఈ తీర్పును ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని ప్రకాశ్ హిందూజా తరఫు న్యాయవాది తెలిపారు. 2007లోనూ ఇవే తరహా నేరాలకు కోర్టు ప్రకాశ్ హిందూజాను దోషిగా తేల్చింది. రెండు దశాబ్దాల కిందట స్విస్ పౌరసత్వాన్ని పొందిన ఈ కుటుంబం పన్నులకు సంబంధించిన కేసును కూడా ఎదుర్కొంటోంది.

# జోధ్‌పూర్ మత ఘర్షణల్లో ఇద్దరు పోలీసులకు గాయాలు

## -51 మంది అరెస్ట్

**జైపూర్, జూన్ 22:** రాజస్థాన్‌లో మత ఘర్షణలు జరిగాయి. ఇరు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఒక షాపు, రెండు కార్లు, పోలీస్ వాహనానికి నిప్పుపెట్టారు. పోలీసులు లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. జోధ్‌పుర్ సుర్‌సాగర్ ప్రాంతంలోని రాజారాం సర్కిల్ సమీపంలోని ఈద్గా వద్ద కొత్తగా రెండు గేట్లను ముస్లింలు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్నది. కాగా, ఈద్గా గేట్ల ప్రారంభంపై స్థానిక హిందువులు అభ్యంతరకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత ఘర్షణలు జరిగాయి. రెండు వర్గాల వారు రాళ్ల రువ్వుకున్నారు. ఉద్రిక్తతలు పెరగడంతో ఒక సమూహం స్థానిక దుకాణాన్ని తగులబెట్టింది. పోలీస్ వ్యాన్‌తో సహా రెండు కార్లను ధ్వంసం చేశారు. మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. అలాగే నాలుగైదు రౌండ్ల టియర్‌గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. రాళ్ల దాడిలో ఒక పోలీస్ అధికారి, కానిస్టేబుల్ గాయపడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఘర్షణకు సంబంధించి 51 మందిని అరెస్ట్ చేసినట్లు శనివారం వెల్లడించారు.



శనివారం రాజ్‌ఘాట్‌లో గాంధీజీ సమాధివద్ద పుష్పాంజలి ఘటిస్తున్న బంగ్లా ప్రధాని షేక్ హసీనా బేగం

# యూరిలో చొరబాటుకు యత్నం..

## ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన సైన్యం..

**శ్రీనగర్, జూన్ 22:** ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో చొరబాటు ప్రయత్నాలను భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. ఉరీలోని గోహ్లాన్ ప్రాంతంలో శనివారం ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా ఇద్దరిని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఉగ్రవాదులు, సైన్యం మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉగ్రవాదుల ఆచూకీ తెలియరాలేదు.

వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇంతకు ముందు ఈ నెల 21న భద్రతా దళాలు ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు పాకిస్తానీ ఉగ్రవాదులను హతమార్చాయి. ఇద్దరికీ లష్కరే తోయిబాతో సంబంధాలను ఉన్నట్లుగా గుర్తించారు. ఉత్తర కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచేందుకు పాక్ కుట్ర పన్నుట్లుగా గుర్తించారు. 2005 నుంచి 2015 వరకు ఈ ప్రాంతంలో ఉగ్రవాదం వ్యాపించింది. అయితే 2019లో జమ్మూకశ్మీర్ పోలీసులు ప్రచారంలో బారాముల్లా జిల్లాను ఉగ్రవాద రహితంగా ప్రకటించారు. భద్రతా సంస్థల ప్రకారం, స్థానిక ఉగ్రవాదుల కంటే పాకిస్తాన్ మూలాలు ఉన్న విదేశీ ఉగ్రవాదుల సంఖ్య




ఇప్పటికీ ఎక్కువగా ఉంది. అయితే వారిని క్రమంగా నిర్మూలిస్తూ వస్తున్నారు. అమర్‌నాథ్ యాత్ర కోసం జమ్మూకశ్మీర్‌లో పారామిలిటరీ బలగాలను మోహరించారు. ఈసారి జమ్మూ జిల్లాకు 24 కంపెనీల అదనపు పారామిలిటరీ బలగాలను తరలించారు. ఇది గతేడాది కంటే అయిదు నుంచి ఆరు కంపెనీల కంటే ఎక్కు. అమర్‌నాథ్ యాత్ర మార్గం, యాత్రికుల బస స్థలాలు, లంగర్లు తదితర ప్రాంతాల్లో మోహరించడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో తొలిసారిగా పారామిలిటరీ బలగాలను కేంద్రం మోహరిస్తున్నది.

## రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ చేసిన

# ప్రధాన పూజారి కన్నుమూత

**లక్నో, జూన్22:** అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకకు ప్రధాన పూజారిగా వ్యవహరించిన ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ (86) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కాశీలో పేరొందిన పండితుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన లక్ష్మీకాంత్ స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. అయితే ఆయన కుటుంబం తరతరాలుగా కాశీలోనే నివసిస్తోంది. మణికర్ణిక ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. లక్ష్మీకాంత్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన్ను దేశంలోని గొప్ప పండితుల్లో ఒకరిగా పేర్కొన్న ప్రధాని మోడీ కాశీవిశ్వనాథ్ ధామ్,



అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సిఎం ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. జనవరి 22న ప్రధాని మోడీ చేతులమీదుగా అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన విషయం తెలిసిందే.

# సవాళ్లు, సంక్షోభంలో ప్రపంచ దేశాలు

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటెరస్

**న్యూయార్క్, జూన్ 22:** ప్రపంచం తీవ్రస్థాయిలో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, ఓవైపు వివాదాలు, మరోవైపు వాతావరణ మార్పుల్లో అత్యవసర పరిస్థితులు, ప్రపంచ వ్యాప్తంగా జీవన వ్యయసంక్షోభాలు పెరిగిపోయాయయని వీటిని అరికట్టేందుకు ముందు దేశాలు దృష్టిసాధించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటరెస్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత సంక్షోభం వల్లనే దేశాల్లో దశాబ్దాలుగా జరిగిన అభివృద్ధి ప్రయోజ నాలు ప్రతికూలదిశలోకి వెళుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. అనేక దేశాలు 2030 అజెండా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కూడా సతమతం అవుతున్నాయని చెప్పారు. ఇకప్రపంచ స్థాయిలో జీవనప్రమాణాలు గతంలో ఎన్నడూలేనంతగా పెరిగిపోయాయని, ప్రతి ఏడుగురిలో ఆరుగురు అభద్రతా భావంతో ఉన్నట్లు తేలిందన్నారు. దీనివల్ల వ్యవస్థలపై నమ్మకం తగ్గుతుందని,తద్వారా అస్థిరత పెరుగుతున్నదన్నారు. ముందు ప్రజల్లో వ్యవస్థలపై నమ్మకం పెంపొందించాలని, ప్రపంచ స్థాయిలో ఇప్పటికే భవిష్యత్తుపై ఒక సదస్సును కూడా నిర్వహించామన్నారు. మానవాళి భద్రత, 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన వంటి వాటితోపాటు భూగోళంపై వాతావరణపరిరక్షణ, సమానత్వం నమ్మకాలను పెంపొందించే లక్ష్యాలతో ముందుకు పోవాల్సి ఉంటుందన్నారు. మానవాళి భద్రతకు అంతర్జాతీయ స్థాయితో పాటు సభ్యదేశాలు, అంతర్ ప్రభుత్వాల సంస్థలు, ఐక్యరాజ్యసమితి కేంద్ర కార్యాలయం మొత్తం సమిష్టికృషితో ముందుకుపోవాల్సి



ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో శాంతిసామరస్యం, అభివృద్ధి లక్ష్యాలతో ప్రాంతీయ సహకారం మరింతగా పెంపొందించుకోవాల్సి ఉంటుందని సమితి సభ్యదేశాల్లో ఈ కార్యాచరణ అనివార్యమని అన్నారు.

ఇక సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన ప్రస్తుతం సమస్యల్లో ఉందని, 2030నాటికి సగం కాలం పూర్తయినా ఇప్పటికీ లక్ష్యసాధనలో అనేక దేశాలు వెనుకబడే ఉన్నాయన్నారు. ఇప్పటికీ కొన్నిదేశాలు పేదరికం నిర్మూలన, ఆకలి బాధల నిర్మూలనను అధిగమించలేకపోతున్నాయన్నారు. లెబనాన్‌నుంచి ఆగ్నేయాసియాప్రాంతం మొత్తం ఆహారభద్రత, ఉపాధికల్పన, సామాజికభద్రత, మహమ్మారులనుంచి రికవరీలపై సమిష్టి కృషి జరగాల్సి ఉందన్నారు. ప్రపంచ దేశాలకు ప్రధాన సంక్షోభం ఇపుడు మానవాళి భద్రత మాత్రమేనని, సామాజికభద్రత, ఆహారభద్రత వంటి సమస్యలను అధిగమించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంటోనియో గ్యుటరెస్ పేర్కొన్నారు.

# ఈతకొట్టి పైకిరాగానే కుప్పకూలిన బాలుడు!

**మీరట్, జూన్ 22:** స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొట్టి పైకి వచ్చిన కొద్దిసేపటికే కుప్పకూలి పడిపోయిన యువకుడి ఉదంతం మీరట్‌లో వెలుగులోకి వచ్చింది. 17 ఏళ్ల శివల్యాన్‌కు చెందిన యువకుడు స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొట్టేందుకు వచ్చాడు. కొద్దిసేపు ఈతకొట్టి స్విమ్మింగ్‌పైల్ గట్టుపైకి వస్తుండగానే కుప్పకూలిపడిపోయాడు., వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లినా అప్పటికే చనిపోయాడని వైద్యులు ధృవీకరించారు. మృతుడిపేరు ఇస్లామ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ యువకుడు తన స్నేహితులతోకలిసి స్కూలునుంచి వచ్చినతర్వాత స్విమ్మింగ్‌పూల్‌కు వచ్చాడు. సిసిటివి కేమేరాల్లో ఈదృశ్యాలు రికార్డు అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి స్విమ్మింగ్‌పూల్ నిర్వాహకుడు పరారీలో ఉండగా అధికారులు వెంటనే ఆ కేంద్రాన్ని మూసివేసారు. బాలుడి ఆకస్మిక మృతికి కారణం గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తుప్రారంభించారు.

# టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా తిరుపతివర్మ

**హైదరాబాద్, జూన్ 22,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా తెలంగాణ ఉద్యమకారుడు తిరుపతివర్మను నియమించారు. టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ తిరుపతి వర్మకు నియామకపత్రం అందించారు. తెలంగాణ జాగృతి స్టేట్ లీగల్‌సెల్ కన్వీనర్,భారత రాష్ట్ర సమితి నాయకులుగా గతంలో పనిచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో న్యాయవాద వృత్తిలో ఉంటూ తెలంగాణ సాధనకోసం తీవ్రంగా పోరాటం చేశారు. దీనితో ఆయనకు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా నియమించారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసంఅందరికోట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించడం హర్షణీయం అని ఆయన అన్నారు.

# నీట్ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలి

## ఎన్‌టీఏ డైరెక్టర్‌ను తొలగించాలి: చాడ వెంకటరెడ్డి

**హైదరాబాద్, జూన్22, ప్రభాతవార్త:** నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించి, నీట్‌ను రద్దు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. బీహార్‌లో ఒక్క పేపర్‌కి రూ. 30 లక్షలు, హర్యానాలో ఏడుగురు విద్యార్థులకు 720 మార్కులు రావడంతో నీట్‌లో అవకతవకలు జరిగాయని స్వయాన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ ఒప్పుకున్నారని చాడ గుర్తు చేశారు. నీట్‌ను రద్దు చేయాలని రాష్ట్రంలో విద్యార్థి, యువజన సంఘాల అధ్వర్యంలో జరుగుతున్న నిరసనల్లో భాగంగా శనివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ గాయం కావడం పోలీసులు అత్యుత్సాహానికి అద్దం పడుతుందన్నారు. ఈ ఘటనను సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేంద్రం పెట్టే పరీక్షలపైన విద్యార్థులకు నమ్మకం లేకుండా పోతుందని వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్‌ను తొలగించాలని, నీట్‌ను రద్దు చేయాలని చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బొగ్గు బ్లాకులు నేరుగా సింగరేణికే కేటాయించాలి

## వేలంపాటకి వ్యతిరేకంగా 28, 29న ధర్నాలు: తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, జూన్22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులను నేరుగా సింగరేణికి కేటాయించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. వేలంపాటకి వ్యతిరేకంగా ఈ నెల 28, 29న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. రాష్ట్రానికి మణిహారంగా ఉన్న సింగరేణి సంస్థను దివాళా తీయించే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకులు వేలం పాట ప్రారంభించిందన్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లోనే ఈప్రక్రియను ప్రారంభించడం ఆందోళనకరమన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొనటం ఆశ్చర్యకరమన్నారు. ఒకవైపు బొగ్గు బ్లాకులు వేలం వేస్తూ, మరోవైపు సింగరేణిని ప్రైవేటీకరించబోమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బుకాయిస్తున్నారని తమ్మినేని మండిపడ్డారు. వేలంపాటకి వ్యతిరేకంగా ఈ నెల 28, 29 అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయాలని నిర్ణయించినట్లు తమ్మినేని వీరభద్రం తెలిపారు.

# అప్పులబాధతో నేత కార్మికుడి ఆత్మహత్య

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 22, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ఓ నేత కార్మికుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. మరమగ్గాలు నడుపుకుంటూ జీవనం సాగించేందుకు చేసిన అప్పులు పెరిగి పోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కుడిక్యాల నాగరాజు (47) అనే నేత కార్మికుడు బాత్‌రూంలో వాడేయాసిడ్ తాగి చని పోయాడు. గత కొద్ది రోజులుగా ఉపాధి లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోయి యాసిడ్ తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించి చికిత్స జరిపిస్తుండగా శుక్రవారం రాత్రి చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య లావణ్య, కుమారులు లోకేష్, విగ్నేష్‌లున్నారు. నాగరాజు మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




శనివారం హైదరాబాద్‌లో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ , గుజ్జసత్యం, రామకృష్ణ, నీలం వెంకటేష్ తదితరులు

# నీట్‌పరీక్షను రద్దుచేసి, టెస్టింగ్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి

## పరీక్షల నిర్వహణను రాష్ట్రాలకు అప్పగించాలి: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్,జూన్ 22,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నీట్‌పరీక్షను రద్దుచేసి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ఏటి)పై చర్యలు తీసుకోవాలని అలాగే లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జ్‌తో విచారణ చేయించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం బిసివిద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ , గుజ్జకృష్ణ, గుజ్జసత్యంల ఆధ్వర్యంలో బర్కత్ పురా చౌరస్తాలో భారీ ర్యాలీని నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలతో 24లక్షలమంది విద్యార్థులు భవిష్యత్ అంధకారంలో పడిందన్నారు. దీనికి కారణమైన ఎన్‌టిఏ పై చర్యలు తీసుకుని నీట్‌పరీక్ష నిర్వాహణను ఏరాష్ట్రానాకి ఆరాష్ట్రంలో నిర్వహించుకునే విధంగా బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇంతటి వివాదానికి కారణమైన వ్యక్తులు ఎవరున్నా వారిని వదిలి పెట్టొద్దని వారిపై దేశద్రోహం కేసుపెట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈవివాదంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించి బాధిత విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడా లన్నారు. లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి నీట్ విద్యార్థులకు న్యాయం జరిగేవరకు పోరాడుతామని కృష్ణయ్య తెలిపారు.

ఈసమావేశంలో నాయకులు ఎర్ర సత్యం, నీల వెంకటేష్, రాజేందర్, అనంతయ్య, నందగోపాల్,చౌటుపల్లి సురేష్, రాజ్‌కుమార్, జయంతి, ఉదయ్, రామ్‌దేవ్, ప్రీతం, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రుణామాఫీతో రైతుల జీవితాల్లో వెలుగులు

## గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ నేతల సంబురాలు

**హైదరాబాద్, జూన్ 22,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం ఓవైపు రైతు వ్యతిరేక విధానంలో మూడు నల్లచట్టాలు చేసి రైతాంగాన్ని ఇబ్బంది పెడుతుంటే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసి రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ప్రయత్నం చేస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్‌కు అనుగుణంగా ప్రతి రైతుకు రెండులక్ష రుణమాఫి చేయడానికి రాష్ట్రకాంగ్రెస్ క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకో వడంతో గాంధీ భవన్‌లో శనివారం కిసాన్ కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. టపాకాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తంచేశారు. గాంధీ భవన్‌లో టపాకాయలు పేల్చిన జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదం డరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి తెలంగాణ ఖజానా ఖాళీ అయ్యిందని అయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 21గంటలు కష్టపడుతూ సంపదసృష్టిస్తూ సంక్షేమం అభివృద్ధిని విస్మరించకుండా ప్రజల కళ్ళలో సంతోషాన్ని నింపుతున్నాడని అన్నారు. రేవంత్‌రెడ్డి క్యాబినెట్ రుణమాఫీ నిర్ణయం తీసుకోవడం అత్యంత సాహసోపేతన నిర్ణయం అని కోదండరెడ్డి కొనియాడారు. జాతీయ కిసాన్ సెల్ తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెబుతున్నాను అని ఆయన అన్నారు. తెలంగాణకు 2014లో72658కోట్లు అప్పులు ఉండేవని బిఆర్ఎస్ పదేళ్ళు పరిపాలించి 6,71,751కోట్లు అప్పులు తెచ్చి కేసిఆర్ కుటుంబం ఆ మొత్తం దోచుకుందని ఆవేదన చెందారు.

**రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వంలో ఉదాసీనత : కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి**

రైతులు ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వ ఉదాసీనంగా ఉండేదని ఏక కాలంలో రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకొందని కిసాన్ కాంగ్రెస్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి అన్నారు. అన్వేష్‌రెడ్డిస్వీట్లు పంచుతూ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం చారిత్రాత్మకమైందని అన్నారు.తెలంగాణలో రైతురుణమాఫితో మరో ఉప ఎన్నిక రాబోతుందని హరీష్‌రావు సిద్దిపేట నుంచి రాజీనామా చేసిశాశ్వతంగా రాజకీయాలకుస్వస్తి చెప్ప బోతుండని ఆయన జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ కేవలం లక్షరూపాయలు మాత్రమే రుణమాఫీ చేశారని దీనివల్ల రైతులకు 11930కోట్లు మాత్రమే లబ్ధి కలిగిందని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఆఫీసుల్లో సమయపాలన

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలనపై సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉదయం 9.15 గంటలకే ఆఫీసుల్లో ఉండాలని స్పష్టం చేసింది. లేందటే హాఫ్ డేలీవ్ కింద పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది.ఈమేరకు కేంద్ర స్టాఫ్,ట్రైనింగ్ డిపార్ట్ మెంట్ ఉత్తర్వులు జారీచేసింది. ఇక అటెండెన్స్ విషయంలో బయో మెట్రిక్ విధానం కచ్చితంగా ఫాలో అవ్వాలని లేదంటే శాఖాపరమైన చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చింది. అంతేకాకుండా చెప్పాపెట్ట కుండా సెలవులు పెడితే ఊరుకునేది లేదని,ముందుగానే సెలవువిషయాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు తెలపాలంది.

# ప్రభుత్వాసుపత్రులలో మందుల కొరత లేకుండా చర్యలు

## మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. శనివారం ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్టు కార్యాలయంలో తెలంగాణ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడిసిన్, బ్లడ్ బ్యాంకుల, ఎఫ్ఎస్ఎస్ఏఐ యాక్టుతో పాటు అన్ని విభాగాలను బలోపేతం చేయడానికి ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయడంపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఫుడ్‌సేఫ్టీపై నిరంతరం పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించడం వల్ల నాణ్యమైన ఆహారం అందించడంలో దేశంలోనే తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా గుర్తింపు లభిస్తోందన్నారు. నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందేలా ఆహార పరిరక్షణ అధికారులు నిరంతరం ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలోని హాస్టళ్లు, క్యాంటిన్లతో పాటు అన్ని ఆసుపత్రులలో ఉన్న క్యాంటిన్‌లలో ఫుడ్‌సేఫ్టీపై నిరంతర పర్యవేక్షణ, నిఘా పెట్టాలని ఆదేశించారు. విద్యా సంస్థలతో పాటు ఆసుపత్రిలో ఉన్నక్యాంటిన్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫుడ్ టెస్టింగ్‌లాబ్‌ల ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఫుడ్‌సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కేంద్రప్రభుత్వంద్వారా ఎన్‌హెచ్ఎంకు రావాల్సిన నిధులను విడుదలకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఐపిఎం డైరక్టర్ డా.శివలీలతోపాటు ఉన్నతాధికారులు దేవందర్‌కుమార్, సురేందర్‌రెడ్డి, జగదీష్, సుబ్బారావులు పాల్గొన్నారు.



శనివారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి రాజనర్సింహ

# పాలనను పరుగులు పెట్టించాలి

**విధులకు వన్నె తెచ్చేలా మెలగాలి**

**గంజాయిపై ఉక్కుపాదం మోపాలి**

**వర్షాకాలంలో అన్నిశాఖలు అప్రమత్తంగా ఉండాలి**

**ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులదే**

**సమీక్షా సమావేశంలో అధికారులకు సీతక్క దిశానిర్ధేశం**



**మహబూబాబాద్,జూన్22,ప్రభాతవార్త:** మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి ధరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్‌లో మంత్రికి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీ నాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు ఘన స్వాగతం పలికారు. పంచాయతీరాజ్, విద్యా, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, రెవెన్యూ, సంక్షేమ శాఖలతో పాటు మొత్తం 14శాఖల పనితీరును సమీక్షించిన మంత్రి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసినందున పాలనను పరుగులు పెట్టించాలని సూచించారు. రాజకీయ పరమైన కారణాలతో ఈ దఫా మూడు నెలల పాటు చాలా సమస్యలు పెండింగ్‌లో ఉండిపోయాయని గుర్తుచేశారు. ప్రభుత్వం అధికారులు పరుగులు పెట్టి పనిచేస్తే తప్పా సమస్యలు పరిష్కారం కావన్నారు. మహబూబాబాద్ జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులపైనే ఉందన్నారు. ఉద్యోగులుగా కాకుండా ప్రజా సేవకులుగా పనిచేస్తేనే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు అందుతున్నందున వాటి అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, మున్సిపల్ చైర్మన్‌రామ్మోహన్‌రెడ్డి, డిఎఫ్ఓ విశాల్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎకో టూరిజం అభివృద్ధికి కార్యాచరణ: మంత్రి సురేఖ

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఏకో టూరిజం(ప్రకృతి పర్యాటకం) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని అటవీ, పర్యాటరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణానికి, వన్యప్రాణు లకు ఏ మాత్రం హాని కలగకుండా, వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ ఏకో టూరిజం పాలసీని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ ఆధ్వర్యంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రి యాల్‌తో పాటు పిసిసిఎఫ్‌లు పర్గెయిన్, సువర్ణ, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా స్టేట్ డైరక్టర్ ఫరీదా తంపాల్, ఏకో టూరిజం డైరక్టర్ రంజిత్‌తో పాటు ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, క్షితిజ, ఇమ్రాన్‌సిద్ధి, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఉపేందర్‌రెడ్డి, శ్రీదేవిరావు, శిఆశిష్‌సింగ్, నవీన్‌రెడ్డి, సిద్దార్ వి సింగ్, కృష్ణగౌడ్, రాహుల్ కె జాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏకో టూరిజం అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సరికొత్తగా ఆవిష్కరించనున్నామని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 12 సర్క్యూట్‌లలో 40 ఏకో టూరిజం స్పాట్‌ను గుర్తించినట్లు తెలిపారు. అడ్వెంచర్, రిక్రియేషన్, ఆధ్యాత్మిక, వారసత్వం, సినీ, వెడ్డింగ్, నేచర్ అండ్ వైల్డ్ లైఫ్ హెరిటేజ్ అండ్ కల్చర్ తదితర వాటికి ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఒడిషా, కర్నాటక రాష్ట్రాలలో అమలవుతున్న వాటిని గమనించి అక్కడి పరిస్థితులను బేరిజు వేసుకుని ఇక్కడ అత్యుత్తమ ఏకో టూరిజం పాలసీకి రూపకల్పన చేయాలని ఆదేశించారు. ఏకో టూరిజం స్పాట్లను అభివృద్ధి చేసేందుకు పిపిపి పద్దతిలో నిధులను సమీకరించాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన నది అయిన గోదావరి నదీపరివాహక ప్రాంతంలోనూ, జల పాతాలు, నీటి వనరులున్న ప్రాంతాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకో టూరిజంపాలసీని రూపొందించే దిశగా కన్సల్టేటీవ్ కమిటీ ఒక అడుగు ముందుకు వేసిందన్నారు. ఈ సమావేశంలో క్రోడీకరించిన సమాచారాన్ని సిఎం దృష్టికి తీసుకుని పోయి విధి విధానాలు ఖరారు చేసిన తరువాత మరోసారి కన్సల్టేటీవ్ కమిటీ సమావేశం అవుతుందని మంత్రి స్పష్టం చేశారు.



శనివారం సచివాలయం సమీక్ష నిర్వహించిన మంత్రి కొండా సురేఖకు మొక్కను బహూకరిస్తున్న అధికారులు

# ఎమ్మెల్యే సత్యంను పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



ఎమ్మెల్యే సత్యంను ఓదారుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 22 ప్రభాతవార్త:** చొప్పదండి ఎమ్మెల్యే సత్యంను సీఎం శనివారం సాయంత్రం పరామర్శించారు. ఎమ్మెల్యే భార్య రూపాదేవి శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. అల్వాల్ పంచ్‌షీల్ కాలనీలో ఎమ్మెల్యే కుటుంబం నివాసం ఉంటోంది. ఎమ్మెల్యే ఇంటికి వచ్చిన సీఎం తన ప్రగాడ సానుభూతిని తెలిపారు.

ఇద్దరు పిల్లలను దగ్గరికి తీసుకుని అప్యాయంగా మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ఎమ్మెల్యే సత్యంకు సీఎం భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇతర కాంగ్రెస్ నేతలు సీఎంతో ఉన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# పామాయిల్‌కు టన్ను రూ.15 వేలు చేయాలి

## కేంద్ర వ్యవసాయ మంత్రికి తుమ్మల లేఖ

**హైదరాబాద్,జూన్ 22, ప్రభాతవార్త:** పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కనీస హామీ ధరగా టన్నుకు 15 వేల రూపాయలు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కేంద్రానికి ఆయన లేఖ రాశారు. ఇందుకు గాను క్రూడ్ పామాయిలన ధర కనీసం టన్నుకు లక్ష రూపాయలు ఉండేలా చూడాలన్నారు. అంతేకాకుండా ముడి పామాయిల్ ధరలు స్థిరీకరించడానికి దిగుమతి సుంకాన్ని విధించాలని సూచించారు. ప్రస్తుతం పామాయిల్ గెల ధర టన్నుకు 13,438 రూపాయలుగా ఉందని, ఇది రైతులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందన్నారు. పామాయిల్ ధరలు తగ్గిపోవడంతో ఖమ్మం జిల్లాలో పలువురు రైతులు తమ తోటలను తొలగించి, ప్రత్యమ్నాయ పంటల వైపు దృష్టిసారించారని చెప్పారు. రాష్టంలో ఏడాది కాలంలో 2 లక్షల ఎకరాలను పామాయిల్ సాగు కింద తీసుకు రావడం జరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం 31 జిల్లాల్లో ఈ సాగు విస్తరణ చేపట్టేందుకు 14 కంపెనీలకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. అంతేకాకుండా మొక్కలు పెంచేందుకు ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 44నర్సరీలనుు సైతం ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు.

# ఉప్పల్ భగాయత్‌లో శృతి మించుతున్న పోకిరీల ఆగడాలు

## ప్రేమికుల నుంచి డబ్బులు వసూలు : ఐదుగురి రిమాండ్

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 22 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో పోకిరీల అగడాలు శృతి మించుతున్నాయి. సుమారు 870 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ లేఅవుట్‌లో చాలా ప్లాట్‌లలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ అనేక హోటల్స్, ఇతర వ్యాపార సంస్థలు ఏర్పాటు చేశారు. అయితే దీనిని అదునుగా తీసుకుని కొందరు పోకిరీలు రాత్రి వేళ ఇక్కడికి వచ్చే జంటలు, ఇతరులను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు గత కొద్ది రోజులుగా ఫిర్యాదులు ఉన్నాయి. సిఐ ఎలక్షన్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో ఈనెల 16వ తేది రాత్రి నగరంలోని కొండాపూర్‌కు చెందిన ఒక జంట కారులో వచ్చి భగాయత్‌లో కామకలాపాలు చేస్తుండగా పీర్జాదిగూడకు చెందిన అమర్, మారుతీ, సాయిచరణ్, శేషావలీ, ఉదయ్ అనే వ్యక్తులు వీడియోలు తీసి వారిని బెదిరించినట్లు సమాచారం. ఐదుగురు యువకులు వీరిని బెదిరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. దీంతో కారులో వచ్చిన జంట వెంటనే 100కు ఫిర్యాదు చేయగా వీరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. కాగా కేసు విచారణ చేస్తున్న ఎస్ఐ శంకర్ ఇరువర్గాలకు రాజీ పడుతామని చెప్పడంతో మరుసటి రోజు రమ్మని పంపించినట్లు తెలిసింది. ఈ కేసులో ఓ కార్పొరేటర్ సోదరుడు మధ్యవర్తిగా ఉండి జంటకు, నిందితులకు మధ్య రాజీ కుదిర్చేం దుకు ప్రయత్నించినట్లు సమాచారం. కాగా నిందితులు తీసిన వీడియోలు డిలీట్ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేయడంతో పోలీసులు ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి ఈనెల 19వ తేదిన అదుపులోకి తీసుకుని పిటీ కేసు పెట్టి రిమాండ్ చేశారు. ఇదే క్రమంలో నిందితుల నుంచిఎస్ఐ పేరు చెప్పి సంతోష్, శివ అనే మధ్యవర్తులు రూ.2లక్షల 70వేలు వసూలు చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు రావడంతో విచారణకు ఆదేశించారు.

### ఎస్ఐ శంకర్ డిసిపి ఆఫీసుకు అటాచ్

ఉప్పల్ భగాయత్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ శంకర్‌ను డిసిపి ఆఫీసుకు అటాచ్ చేసినట్లు మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి తెలిపారు. నిందితుల నుంచి మధ్యవర్తులు డబ్బులు వసూలు చేసినట్లు చెబుతున్నారని, ఎస్ఐ పాత్ర గురించి విచారణ చేస్తున్నారని పోలీసులు తెలిపారు. గతంలో ఉప్పల్ భగాయత్‌లో ఒక రౌడీషీటర్ కత్తితో గాయపర్చుకున్న కేసుతోపాటు, ఉప్పల్ ఆదిత్య ఆసుపత్రి వద్ద ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ ప్రజల నుంచి డబ్బులు సేకరించి పరారీ అయిన కేసులో కూడా పోలీసులపై ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్‌పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




# పార్టీ ఆదేశాలను తప్పకుండా పాటిస్తా : ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** తమ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న తప్పకుండా పాటిస్తానని ఎంపి రఘునందన్‌రావు స్పష్టం చేశారు. శనివారం నగరంలోని ఒక హోటల్‌లో మీట్ ది ప్రెస్ నిర్వహించారు. బిజెపి పార్టీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడిగా నియామిస్తారన్న అంశంపై మాట్లాడారు. పార్టీ ఆదేశాలను పాటిస్తానని,




తాను క్రమ శిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానన్నారు. పార్టీ కండువా కప్పుకున్న రోజు నుంచి పార్టీ కార్యకర్తను అన్నారు. కొత్తగా వచ్చిన నేతలకు పదవి రాదు అనేది ఏమీ లేదన్నారు. ఈ క్రమంలో అస్సాంలో హిమంత బిశ్వశర్మకు సిఎం పదవి వచ్చిందని గుర్తుచేశారు. కొత్త, పాత అనేది ఏమీ లేదన్నారు. పార్టీలో చేరినప్పటి నుంచి సామర్థ్యాన్ని, స్థాయిని బట్టి అధిష్టానం పదవులు ఇస్తారన్నారు. ప్రజాస్వాంలో ఎవరైనా అభిప్రాయాలు చెప్పవచ్చునన్నారు. రాజాసింగ్ తన అభిప్రాయం చెప్పారన్నారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంటికి ఈడి రాక తప్పదన్నారు. అన్ని వేళ్ల కెసిఆర్‌వైపు చూపిస్తున్నాయన్నారు. గొర్రెల స్కాం, ఫోన్ ట్యాపింగ్, కేసుల్లో ఇరుకున్న అధికారులు అంతా కెసిఆర్ పేరు చెబుతున్నారన్నారు.

# కేంద్రానికి రూ.6,959 కోట్ల ఎస్‌బిఐ డివిడెండ్

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** దేశ బ్యాంకింగ్ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిడెండ్ కింద కేంద్రానికి భారీ మొత్తంలో 6,959.29 కోట్ల రూపాయలను చెల్లించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ మొత్తానికి గాను చెక్కును కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్‌కుమార్ ఖారా అందించారు. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ కేంద్ర ప్రభుత్వానికి 5,740 కోట్ల రూపాయల మేర డివిడెండ్‌ను చెల్లించింది. దీంతో దాని కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించడం విశేషం.కాగా ఎస్‌బిఐతో పాటు, ఈ ఏడాది మార్చి నెలాఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 857.16 కోట్ల రూపాయల మేర డివిడెండ్‌ను కేంద్ర ఆర్థిక మంత్రికి సమర్పించింది.

# పాలీసెట్-2024 కౌన్సెలింగ్‌లో 5760 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్

**25 వరకు కొనసాగనున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్**

**27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం,30న సీట్ల కేటాయింపు**

**హైదరాబాద్, జూన్22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను శనివారం నుంచి ప్రారంభించారు. గురువారం నుంచి ప్రారంభమైన కౌన్సెలింగ్ ఈ నెల 24 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. శనివారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పప్రారంభించారు. మొదటి రోజు 5760 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు. ఈ నెల 25 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగించనున్నారు. వెబ్ ఆప్షన్లను కూడా శనివారం నుంచే ప్రారంభించగా.. మొదటి రోజు 911 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఈ నెల 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నారు. పాలీసెట్ -2024 పరీక్ష పాలీసెట్‌కి రాష్ట్ర వ్యాప్తంగా 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 46,313 మంది పరీక్షకి హాజరు కాగా అందులో 37,269 మంది అర్హత సాధించారు. పరీక్షకి బాలికలు 36,496 మంది పరీక్షకి హాజరు కాగా వారిలో 32,459 మంది అర్హత సాధించారు.

# మేడ్చల్ నగల దుకాణం: దొంగల దాడిపై వీడిన మిస్టరీ

## 24 గంటల్లో నేరగాళ్ల పట్టివేత...పాత నేరగాళ్ల పనేనని కొత్వాల్ అవినాష్ మొహంతి వెల్లడి



మేడ్చల్ నగల దుకాణంపై దొంగల దాడి, నేరగాళ్ల పట్టివేత వివరాలను వెల్లడిస్తున్న కొత్వాల్ అవినాష్ మొహంతి. నేరగాళ్లు ధరించిన బుర్ఖాతో పాటు ఇతర వస్తువులు

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** శివార్లలోని మేడ్చల్ పరిధిలో పోలీస్ స్టేషన్ పక్కనే గల నగల దుకాణంపై పట్టపగలు దాడిచేసి అందులోని నగలను దోచుకు నేందుకు యత్నించిన ఘటనపై మిస్టరీ వీడింది. ఈ ఘటనలో దుకాణం యజమాని కత్తిపోట్లు గురయ్యారు. కాగా ఘటనకు బాధ్యులైన ఇద్దరు నేరగాళ్లను సైబరాబాద్ పోలీసులు 24 గంటల వ్యవధిలో అరెస్టు చేసినట్లు కొత్వాల్ అవినాష్ మొహంతి శనివారం నాడు మీడియాకు వెల్లడించారు. గచ్చిబౌలిలో కమిషనరేట్ కార్యాలయం లో జరిగిన సమా వేశంలో ఈ వివరాలను ఆయన తెలిపారు. ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 1.40 గంట ల సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు బుర కా ధరించి జగదంబా నగల దుకాణంపై హఠాత్తుగా దాడి చేసి దీని యజమానిపై కత్తితో దాడిచేసి, నగలను లూటీ చేసేందుకు యత్నిం చడం తెలిసిందే. అయితే కత్తిపోట్లకు గురైనా కూడా దుకాణం యజమాని ధైర్యంగా నిలబ డడం, ఇదే సమయంలో అతని కుమారుడు బయటకు వచ్చి కేకలు వేయడంతో ఇద్దరు నేరగాళ్లు పారిపోయారు. నిమిషాల వ్యవధిలో జరిగిన ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. దీనిపై వెంటనే రంగంలో దిగిన మేడ్చల్ పోలీసులతో పాటు ఎస్ఓటి పోలీసులు, సి సిఎస్ పోలీసులు 16 బృందాలుగా విడిపోయి స్థానికంగా వున్న 161 సిసి కెమెరాలను పరిశీలించి కొంతమేర సమాచారం సేకరించారు. ఈ సమాచారం ఆధారంగా ఇ ద్దరు నేరగాళ్లు ప్రయాణించిన పల్సర్ వాహనం ఓయు పరిధిలో గల హబ్సి గూడలో వారం రోజుల క్రితం చోరీకి గురైనట్లు తేలింది. దీనిపై మరింత విచారించగా నగల దుకాణంపై దాడికి పాల్పడిన నేరగాళ్లు నజీం అజీజ్ కొటాడియా (36), షేక్ సొహైల్ (23)గా తేలింది. వీరిద్దరు పాతబస్తీ వాసులు. ఇందులో నజీం ముంబాయి ను ంచి హైదరాబాద్‌కు వలసవచ్చి పలు వ్యాపారాలు చేసి నష్టపోగా కుటుంబ పోషణకు ర్యాపిడో వాహనం డ్రైవర్‌గా మారారు. ఇందులో కూడా ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో దొంగతనాలు, దోపి డీలకు పాల్పడాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే ర్యాపిడో కోసం రెండు ద్విచక్ర వాహనాలు కొన్నాడు. ఇదే సమయంలో చార్‌ఘాట్ పరిధిలో నగల దుకాణంపై దాడికి పాల్పడి యజమానిపై దాడిచేసి నగలతో పారిపోయాడు. ఈ కేసులో నజీంను పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ సమయంలో అదే జైల్లో వున్న మరో నేరగాడు సొహైల్‌తో పాటు మరో నేరగాడు సల్మాన్‌తో పరిచయం ఏర్పడింది. దీని తరువాత ముగ్గురు వ రుసగా జైలు నుంచి బెయిలుపై విడుదలయ్యారు. అనంతరం ముగ్గురు కలిసి జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పలుచోట్ల నగల దుకాణా లను పరిశీలించారు. ఇం దులో దోపిడీలకు అవకాశం వున్న కొన్నింటిని ఎంపిక చేసుకున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17వ తేదీన ముగ్గురు నేరగాళ్లు మేడ్చల్‌కు వచ్చి జగద ంబా నగల దుకాణాన్ని పరిశీలించి రెక్కీ ని ర్వహించారు. అదే రోజున సొహైల్ తన స్నేహితుడు మహమ్మద్‌తో కలిసి ఓయు పరిధిలో ఒక పల్సర్ వాహనాన్ని దొంగి లించారు. ఈ వాహనాన్ని మేడ్చల్‌కు తరలించి రెండు రోజుల పాటు ఎ వరి కంట పడకుండా జాగ్రత్తగా దాచారు. అనంతరం 20వ తేదీన పట్టపగలు నజీంతో పాటు సొహైల్‌లు బురకాలు ధరించి బైక్‌పై వచ్చి జగదంబా నగల దుకాణంపై దాడిచేశారు. ఈ సమయంలో తమను ప్రతి ఘటించిన యజమానిని కత్తితో పొడిచి నగల ను దోచుకునేందుకు యత్నించగా యజమాని కేకలు వేశాడు. ఇదే సమయంలో యజమాని కుమారుడు కూడా కేకలు వేయడంతో ప్రజలు గుమికూడ సాగారు. దీంతో నే రగాళ్లు భయపడి బైక్‌పై పారిపోయారు. దీని తరువాత కొంత దూరంలో తాము ధరించిన బురకాలను నజీం, సొహైల్‌లు రోడ్డు పక్కన పడవేసి, బైక్‌ను కూడా అక్కడే వదిలేసి ఆటోలో పారిపోయారు. కాగా నేరగాళ్ల కదలికలపై నిఘా వుంచగా శనివారం ఉదయం వీరిద్దరు నాంపల్లి వద్ద పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లతో పాటు చేతులకు ధరిం చే గ్లోవ్స్, బ్యాగ్‌ను జప్తు చేశారు. వీరు వాడిన బైక్‌తో పాటు బురకాలను నిందితులు పడవేసిన ప్రాంతం నుంచి జప్తు చేశారు. ఈ ఘటనలో నిందితుల అరెస్టులో సిసి కెమెరాలతో పాటు తమ పోలీసుల సమిష్టి కృషి వుందని కమిషనర్ మొహంతి తెలిపారు. ఈ కేసులో రెండవ నింది తుడైన సొహైల్‌పై ఏడు చోరీ కేసులున్నాయని ఆయన తెలిపారు. ఇతని సహచరుడి కోసం గాలిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 24 గంటల వ్యవధిలోనే నేరగాళ్లను పట్టుకున్న పోలీసులను ఆయన అభినందించారు. వీరికి రివార్డులను ప్రక టించారు. ఈ సమావేశంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బొగ్గుగనుల వేలంపై సోషల్ మీడియాలో వార్

**సిఎం రేవంత్‌రెడ్డి, కెటిఆర్ మధ్య ట్విట్టర్ వార్**

**సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్22:** తెలంగాణలో బొగ్గు గనుల వేలంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మధ్య సోషల్ మీడియాలో వార్ నడుస్తోంది. ఒకరిపై మరొకరు ట్వీట్లతో విమర్శల వర్షం కురిపించుకుంటున్నారు. బొగ్గు గనులను వేలం వేయొద్దు అని 2021లో రేవంత్‌రెడ్డి కేంద్రానికి రాసిన లేఖను ప్రస్థావిస్తూ కెటిఆర్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌లో రేవంత్‌రెడ్డి గారూ... గతంలో బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకించిన మీరు ముఖ్యమంత్రి అయ్యాక వేలంలో పాల్గొనడానికి,ప్రచారం చేయడానికి మీ డిప్యూటీ సిఎంను పంపించారని, దీని వెనుక ఉన్న ఒత్తిడి ఏంటో ప్రజలకు వివరించగలరా? అని ప్రశ్నించారు. అలాగే కేంద్ర పెద్దలు గుజరాత్, ఒరిస్సాలలోని గనులను వేలం నుంచి మినహాయింపు ఇచ్చి పిఎస్‌యులకు ప్రత్యక్ష కేటాయింపు చేపట్టారని, తెలంగాణలో కూడా అలా చేయాలని ఎందుకు ప్రశ్నించడం లేదని సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. దీనికి రేవంత్‌రెడ్డి రిప్లైయ్ ఇస్తూ కెటిఆర్‌పై విరుచుకుపడ్డారు. పది సంవత్సరాలుగా కొట్లాడి తెలంగాణ ప్రజల మాటలను పట్టించుకోని మీరు ఇప్పుడు వాస్తవాలను వినడానికి శ్రద్ధ చూపరని మండిపడ్డారు. అలాగే గతంలో అరబిందో, అవంతిక కంపెనీలకు కేటాయించేటప్పుడు వ్యతి రేకంగా మాట్లాడలేదని, మా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దానిని వ్యతిరేకించడమే కాకుండా మీ ప్రియమైన (అవంతిక,అరబిందో) కంపెనీలకు విక్రయించిన బొగ్గు బ్లాక్‌ను రద్దు చేసి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారని తెలిపారు. అంతేగాక సింగరేణి,ఓఆర్ఆర్ కలెక్షన్ హక్కులను అమ్మినప్పుడు వ్యక్తి ఇప్పుడు మాట్లాడుతున్నారని వ్యంగ్యాస్త్రాలు కురిపించారు.

**రేవంత్‌రెడ్డి ట్వీట్‌కు కెటిఆర్ కౌంటర్ ఇస్తూ...** మీ అబద్ధపు ప్రచారానికి సమాధిలో ఉన్న గోబల్స్ ఉలిక్కిపడుతున్నారని,బొగ్గు బ్లాకల అమ్మకాన్ని బిఆర్ఎస్ పార్టీ ఎప్పటి నుంచో వ్యతిరేకిస్తుందని, మీలాగా ప్రత్యక్షంగా వేలంలో పాల్గొనలేదని విమర్శలు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర నదీ ప్రాంత హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ ఎలా విఫలమైందో ప్రజలు ఇప్పటికే చూశారని, బొగ్గుగనుల విషయంలో బిజెపికి మీ సహకారం స్పష్టంగా కనిపిస్తోందనిఆరోపణలు చేశారు. అంతేగాక గనులను వేలంలో పాల్గొన్న భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వేదకను పంచుకోవడం తెలంగాణ చరిత్ర క్షమించదని, రెండు జాతీయ పార్టీలకు ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెబుతారని కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు. మరి దీనిపై రేవంత్‌రెడ్డి ఎలా స్పందిస్తారనే ఆసక్తికరంగా మారింది.

# సింగరేణిని పూర్తిగా ధ్వంసం చేసింది బిఆర్ఎస్

**కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలకు గ్యారెంటీ లేదు**

**ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు విరుద్ధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది**

**ఉచిత బస్సు హామీ మినహాయిస్తే అన్నీ తుంగలో తొక్కారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని సోనియగాంధీ తన సంతకంతో కూడి ఉత్తరాన్ని ప్రతి ఇంటికి పంపించారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలకు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం హామి తప్పితే మిగితా హామీలను తుంగలో తొక్కారన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులపై పెద్ద ఎత్తున కనీస మద్దతు ధర పెంచేలా నిర్ణయం తీసుకున్న సందర్భంగా ప్రధాని మోడికి దన్యవాదాలు తెలిపారు. సుమారు 13 రకాల పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని, వరి, పత్తిలాంటి పంటలకు మద్దతు ధర పెంచడంతో రైతులకు లాభం చేకూరనుందన్నారు. ప్రధాని మోడి ప్రభుత్వ రైతుల పక్షపాత ప్రభుత్వం అన్నారు. 1966లో కనీస మద్దతు ధర విధానం రావడం జరిగిందన్నారు. 1966 నుంచి 2014 వరకు 48 సంవత్సరాల పాటు వరి కనీస మద్దతు ధర రూ.1300 ఉందని, గత పది సంవత్సరాలలో రూ.1300 నుంచి రూ.2300లకు చేరుకుందన్నారు. పత్తిక్వింటాలుకు రూ.501 చొప్పున పెంచి రూ.7121కి చేరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల విషయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్తరిస్తోందన్నారు. సింగరేణిని పూర్తిగా ధ్వంసం చేసింది బిఆర్ఎస్ పార్టీ అన్నారు. సింగరేణి ఒక తెలంగాణకే కాకుండా దేశంలోనే ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటి. రాష్ట్రంలో అనేక జిల్లాలో సింగరేణి సంస్థ విస్తరించి ఉందన్నారు. సింగరేణి విషయంలో కెసిఆర్ కుటుంబం తమ రాజకీయ జోక్యంతో దివాళా తీసే పరిస్థితికి తీసుకుని వచ్చారన్నారు. లోపభూయిష్టమైన విధానాలతో సింగరేణిని నిర్వీర్యం చేశారన్నారు. సింగరేణిని ఆర్థికంగా దెబ్బతీయాలని కెసిఆర్ కుటుంబం కంకణం కట్టుకుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ప్పుడు 2014 ఏప్రిల్ 1 నాటికి సింగరేణి సంస్థ అకౌంట్‌లో రూ.3500 కోట్ల డిపాజిట్లు ఉండేవి అన్నారు. 2014కు ముందు సింగరేనికి తన మిగులు నగదు బ్యాలెన్సులను డిపాజిట్ చేసేందుకు అధిక వడ్డీ చెల్లంచే వారికి సింగరేణి సంస్థ బహిరంగంగా ఆహ్వానించి బ్యాంకులను డామినేట్‌చేసిందన్నారు. 2014కు ముందుకు ఉద్యోగులకు సకాలంలో చెల్లించేదని, కెసిఆర్ ప్రభుత్వం అస్థవ్యస్థ పరిపాలన, మితిమీరిన జోక్యంతో సింగరేణి అప్పుల పాలు అయిం దన్నారు. సింగరేణి ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా చేసి కార్మికులను కష్టాలకు గురిచేస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం సరిగ్గా చెల్లింపులు జరపకోవడంతో మార్చి 31 నాటికి టిఎస్ జెన్‌కో సింగరేణికి రూ.8056కోట్లు బకాయిలు పడింద న్నారు. బొగ్గు, విద్యుత్‌కు సంబంధించి సుమారు రూ.30వేల కోట్ల బకాయిలు పేరుకుపోయా యన్నారు. బొగ్గు గనుల వేలంతో 14శాతం చొప్పున రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం లభిస్తుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూపాయి కూడా తీసుకోదన్నారు. ఒడిశాలో సంవత్సరానికి రూ.36వేల కోట్ల చొప్పున అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. సింగరేణి కార్మికుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, వారికి అన్ని రకాలుగా అండగా నిలబడుతాం అన్నారు. సింగరేణిని రక్షించుకుంటామన్నారు. రానున్న రోజుల్లో దేశంలో బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచుకునేలా కృషి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం సకాలంలో జరపకోతే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. బహిరంగ వేలంతోనే సింగరేణికి లాభం జరుగుతుందన్నారు. నీట్ పరీక్షకు సంబంధించి ఎక్కడ పేపర్ లీక్ కాలేదని, దీనికి సంబంధించి వస్తున్న ఆరోపణలపై దర్యాప్తు జరగుతోందన్నారు. విద్యార్థులకు న్యాయం చేసేలా పారదర్శకంగా సమర్థవంతంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. తెలంగాణలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో జియోలాజికల్ సర్వే జరుపుతామని, బొగ్గు ఉత్పత్తిని పెంచుకునేలా, ఉపాధి అవకాశాలు మరింత పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# సూపర్8 లో బంగ్లాపై భారత్ విజయం

## 50 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి



**న్యూయార్క్,జూన్ 22:** టి20 ప్రపంచకప్‌లో 47వ మ్యాచ్‌గా జరిగిన సూపర్8 మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. భారత్‌బంగ్లాదేశ్ జట్లమధ్య జరిగిన ఈమ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల నష్టానికి 196 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన ఎనిమిది వికెట్ల నష్టానికి 146 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో 50 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం చేసారు. 21 బంతుల్లోనే 39 పరుగులు జోడించారు. అనంతరం రోహిత్‌శర్మ 11 బంతుల్లో 23పరుగులుచేసారు. తొలివికెట్‌గా క్రీజును వీడినా వన్‌డౌన్‌లో వచ్చిన రిషబ్‌పంత్ మరింతగా రెచ్చిపోయాడు. విరాట్‌కోహ్లీతోకలిసి వేగంగా పరుగులుచేసాడు. ఈ టోర్నీలో ఇప్పటివరకూ చెప్పుకోదగినట్లుగా ఆడలేకపోయిన స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ 28 బంతుల్లో 37 పరుగులుచేసి టచ్‌లోకి వచ్చాడు. కోహ్లీ ఔట్ అయ్యాక క్రీజులో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ విఫలం అయ్యాడు.తొలి బంతికే సిక్స్‌కొట్టిన సూర్యకుమార్ తర్వాత బంతికే పెవిలియన్‌చేరాడు. ఇక క్రీజులో ఉన్నంతసేపు బౌలర్లపై ఎదురుదాడికి దిగిన రిషబ్‌పంత్ 24 బంతుల్లో 36 పరుగులుచేసిన అనంతరం ఔట్ అయ్యాడు. తనను ఎందుకు తుదిజట్టులోకి తీసుకున్నారో నిరూపించేందుకు శివమ్‌దూబే సైతం మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 24 బంతుల్లో 34 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. చివరిలో వైస్‌కెప్టెన్ హార్ధిక్ పాండ్యారెచ్చిపోయాడు. మిగిలిన బ్యాటర్లందరికంటే విధ్వంసం చేసాడు. 27 బంతుల్లో అర్ధసెంచరీచేసాడు. నాటౌట్‌గా నిలిచాడు. దీనితో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 196 పరుగులుచేసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్‌హుసేన్, తంజిమ్ హసన్ షకిబ్ రెండేసి వికెట్లుతీసారు.సీనియర్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్‌హసన్ ఒక వికెట్‌తీసాడు. కాగా ఈమ్యాచ్ విజయంతో గ్రూప్‌వన్‌నుంచి దర్జాగా సెమీస్‌బెర్త్ సాధించింది. ఆంటిగ్వాలో విజయంతో బంగాదేశ్‌పై టీమిండియా విజయాలు రికార్డు 13కి పెరిగింది. కాగారోహిత్‌సేన ఈమ్యాచ్‌లో బంగ్లాను మట్టికరిపించింది. 197 పరుగులలక్ష్యఛేదనలో బంగ్లాకు బోణీలేదు. ఓపెనర్ తంజిద్‌హసన్29 ఆడినాహార్ధిక్ ఎంట్రీతో సీన్‌మారింది. తన తొలి ఓవర్‌లోనే లిట్టన్‌దాస్‌ను పదిపరుగులవద్ద ఔట్‌చేసి మంచి బ్రేక్ ఇచ్చాడు. తర్వాతచైనామన్ కుల్దీప్‌యాదవ్ వికెట్లవేట కొనసాగించి బంగ్లాను ఒత్తిడిలోకి నెట్టాడు. వరుస ఓవర్లలో తంజిద్ తౌహిద్ హృదోయ్‌లను ఎల్బీగా ఔట్‌చేసి మ్యాజిక్ చూపించాడు. ఇక ఒంటరి యోధుడు కెప్టెన్ నజ్ముల్ హొసెన్ శాంటోను 40 పరుగులవద్ద ఔట్‌చేసిన బుమ్రా బంగ్లాపై మరింత వత్తిడిపెంచాడు. చివరిలో రిషద్ హొసెన్24, మహ్మదుల్లా13లు పరుగులు తీయడంతో బంగ్లా 148కి పరిమితమై భారీ ఓటమిని తప్పించుకుంది.



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న పొన్నవోలు సుధాకర్ రెడ్డి

# చట్టాన్ని లెక్కచేయకుండా ఏపీప్రభుత్వం పనిచేస్తోంది

## ఏపీ మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి

**హైదరాబాద్,జూన్ 22,ప్రభాతవార్త:** చట్టాన్ని లెక్క చేయకుండా ఏపీలోని ప్రభుత్వం పనిచే స్తుం దని..హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకుండానే వైఎస్ఆర్‌సిపి కార్యాలయాన్ని కూల్చేశారని ఆంధ్రప్రదేశ్ మాజీ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అన్నారు. ఈమేరకు శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు పొందిన పార్టీలకు ఆఫీసులను కట్టుకోవడానికి గతంలో చంద్రబాబు నాయుడే 340 జీవో తీసుకువచ్చారన్నారు. ఈజీవోతోనే ప్రతిజిల్లాలో టిడిపి పార్టీ కార్యాలయాలకు ఎకరాకు వెయ్యిరూపాయలకే భూములు పొందారన్నారు. అలాగే అదే జీవో ప్రకారం వైఎస్ఆర్‌సిపి సైతం పార్టీ కార్యాలయం కొరకు రెండు ఎకరాలను చట్టపరంగా తీసుకుందన్నారు.అయితే పర్మిషన్ తీసుకోలేదని ఏడురోజుల్లో తొలగించాలని ఇటీవల ప్రొవిజినల్ నోటీస్ ఇచ్చారని దీంతో తాము కోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశామన్నారు. కార్యాలయం కూల్చేస్తున్నారని,డ్యూప్రాసెస్ ఫాలో అవుతామని చట్టానికి లోబడి పనిచేస్తామని కోర్టుకు తెలిపామన్నారు. అయితే కన్ఫర్మేషన్ ఆర్డర్ ఇచ్చేంత వరకు కూల్చవద్దని చట్టం చెబుతున్నప్పటికీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. చట్టం 115 సిఆర్‌డిఏ యాక్ట్ ప్రకారం వివరణ అడగగా తాము కూడా వివరణ ఇచ్చామన్నారు. కోర్టు అదేశాలు విషయం సిఆర్‌డిఏ కమిషనర్ కాటంనేని భాస్కర్‌కు మెయిల్, వాట్సప్ ద్వారా తెలిపామని పేర్కొన్నారు.

# 24లోగా జూనియన్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించాలి

## లేదంటే నిరవధికంగా సమ్మె కొనసాగిస్తాం

### జూనియర్ డాక్టర్ల సంఘం హెచ్చరిక

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉస్మానియా మెడికల్ కళాశాల జూనియన్ డాక్టర్లు పెద్దఎత్తున ప్రదర్శన నిర్వహించారు మధ్యాహ్నం ఉస్మానియా హాస్పిటల్ వద్ద పెద్దట్టున నినాదాలు చేశారు.నల్లదుస్తులతో విధులకు హాజర య్యారు. ఈ సందర్భంగా నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. కళ్లకు గంతలు కట్టుకుని నినాదాలు చేశారు. నిరసన ప్రదర్శను ప్రారంభించిన అనంతరం జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు దీపాంకర్ మాట్లాడుతూ 'అధికారుల చుట్టూ తిరగకుండా ప్రతినెల నిర్దిష్టమైన తేదీకి స్టైఫండ్ ఇవ్వాలని, ఎప్పటి నుంచో కోరుతున్నామని, కానీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శిం చారు. ఉస్మానియా ఆసుపత్రి భవనం మూసి వేసి నాలుగేళ్ళు అయిందని, పక్కనే ఉన్న మరో భవనంలోకి ఆసుపత్రిని మార్చారని, విపరీతమైన రద్దీ కారణంగా ఇన్‌ఫెక్షన్‌ల శాంతం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిమాండ్లపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు. సకాలంలో ఉపకార వేతనాలు విడుదల చేయాలని, కాకతీయ మెడికల్ కళాశాలలో రోడ్ల నిర్మానం, వైద్యులకు కొత్త హాస్టల్ భవనాల నిర్మాణం చేపట్టాలని, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్లకు సవరించిన గౌరవ వేతనం నోటిఫికేషన్, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా సమస్యల పరిష్కారం, తగిన మౌళిక సదుపా యాల కల్పకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి కొత్త భవనానికి యూజీ ప్రాస్పెక్టస్‌కు 'నీట్'లో 15శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినందుకు సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు.

సంబంధిత అధికారుల నుంచి సరైన చర్యలు లేకపోవడంతో సమ్మె తప్ప మరోమార్గం లేదని స్పష్టమవుతోం దన్నారు. తమ డిమాండ్లన్నింటినీ పూర్తిస్థాయిలో పరిష్కరిం చకుంటే 24 నుంచి సమ్మెను ప్రారంభించి నిరవధికంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు.

# బోనాల జాతరకు రూ.20 కోట్లు మంజూరు: మంత్రి కొండా సురేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్22:** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆషాడ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది బోనాల నిర్వహణకు సిఎం రేవంత్‌రెడ్డి రూ.20 కోట్లను మంజూరు చేశారని ఆమె వెల్లడించారు. బోనాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు సిఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల నిర్వహణపై శనివారం సెక్రటేరియట్‌లో దేవాదాయ శాఖ కమిషనర్లు, ఇతర అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు.

# 10,851 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు

## వారంలో మరో 8వేల మందికి ప్రమోషన్ ఆర్డర్లు

### గతంలో ఎన్నడూ ఇంత మందికి ఒకేసారి పదోన్నతులులభించలేదు

**హైదరాబాద్, జూన్22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు మల్టీ జోన్-1, 2లో 10,851 మంది పదోన్నతులు కల్పించారు. వారం రోజుల్లో మరో 8వేల మంది ఉపాధ్యాయులకి పదోన్నతులు లభించనున్నాయి. మొత్తానికి 18,495 మంది పదోన్నతులను పొందనున్నారు. వారు కాకుండా సుమారు 12 వేల మంది వరకు బదలీలు పొందే అవకాశం ఉంది. పాఠశాల విద్యా శాఖలో ఇంత పెద్దమొత్తంలో గతంలో ఎప్పుడూ పదోన్నతులు పొందలేదని ఉపాధ్యాయ సంఘాల నేతలు చెబుతున్నారు. గత 7 సంవత్సరాలకిపైగా పదోన్నతులు నిలిచిపోయిన నేపథ్యంలో, కోర్టు కేసులతో ఆగిపోయిన పదోన్నతులు కూడా ఇప్పుడే జరగడంతో పెద్దమొత్తంలో ఉపాధ్యాయులకు పదోన్నతులు దక్కాయి. పదోన్నతులను కల్పించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం గురువులను సముచిత రీతిలో గౌరవించినట్టయింది. రెండు దశాబ్దాలుగా సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీ), భాషా పండితులు(ఎల్‌పీ), వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు(పీఈటీ) ఎదురుచూస్తున్న ప్రమోషన్ల కల నేరవేరింది. ప్రమోషన్లకు ఆటంకంగా హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఉన్న పలు చట్టపరమైన అడ్డంకులను పరిష్కరించడంతో ప్రమోషన్లకు మార్గం సుగమమైంది. ఫలితంగా 8630 మంది భాషా పండితులు, 1849 మంది పీఈటీలు ప్రమోషన్లు పొందడంతోపాటు నూతన స్థానాల్లో పోస్టింగ్‌లు దక్కించుకున్నారు. పదోన్నతుల ప్రక్రియ ఈ నెల 8 నుంచి ప్రారంభం కాగా ఇప్పటి వరకు.. మల్టీజోన్-1, 2 లో కలిపి 10,851 మంది ఉపాధ్యాయులు ప్రమోషన్లు పొందారు. మల్టీజోన్-2లో మరో 8 వేల మందికి వారం రోజుల్లో ప్రమోషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఎన్నడూలేనంత పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులకి రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్లు కల్పించింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రమోషన్ల ప్రక్రియను ప్రభుత్వం ఆన్‌లైన్‌లో పారదర్శకతతో పూర్తి చేసింది. భాషా పండితులు, పీఈడీలతో ఇతరులకి కలిపి మొత్తం 10,851 మంది ప్రమోషన్లు పొందారు. ఈ నెలాఖరు నాటికి పదోన్నతుల మొత్తం ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో మొత్తంగా 18,495 మందికి పదోన్నతులు లభించనున్నాయి. పదోన్నతులతోపాటు బదలీలను కూడా పూర్తి చేయనున్నారు. సుమారు 12 వేల మందికి పైగా ఉపాధ్యాయులు బదలీలు పొందనున్నారు. మొత్తంగా నెలాఖరు నాటికి సుమారు 30వేల మంది ఉపాధ్యాయులు బదలీలు, పదోన్నతులను పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల విషయంలో ప్రత్యేక చొరవ చూపడంతో హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఫలితంగా చట్టపరమైన అడ్డంకులను అధిగమించి ప్రమోషన్ల బాట పట్టింది. ఉపాధ్యాయుల అర్హతకు తగినట్టు ప్రమోషన్లు దక్కడంతో ప్రభుత్వ, స్థానిక సంస్థల పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన జరిగే అవకాశం ఏర్పడనుంది. ఇప్పటి వరకు ప్రమోషన్లు పొందిన వారు మల్టీజోన్-1లో స్కూల్ అసిస్టెంట్ నుంచి ప్రధానోపాధ్యాయులుగా 768 మందికి, ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా 10,083 మందికి కలిపి మొత్తం 10,851 మంది పదోన్నతులు లభించాయి. ఇక మల్టీజోన్-2లో స్కూల్ అసిస్టెంట్ల నుంచి ప్రధానోపాధ్యాయులుగా 768 మంది పదోన్నతులు పొందారు.

# 50యేళ్ల వడ్డీరహిత రుణాలు వినియోగించుకోండి

## రాష్ట్రాలకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ విజ్ఞప్తి

**న్యూఢిల్లీ, జూన్ 22:** రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర మద్దతు నిరంతరం ఉంటుందని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టంచేసారు. బడ్జెట్‌ముందస్తు సన్నాహక సమావేశాల్లో భాగంగా రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల ఆర్థికమంత్రులతో ఆమె భేటీ అయ్యారు. 2024-25 బడ్జెట్ రూపకల్పనపై వారి సూచనలు సలహాలు తీసుకున్నారు. అనంతరం ఆమెమ ఆట్లాడుతూ సకాలంలో జీఎస్టీ బకాయిలు చెల్లింపు, పన్నుల వాటా పంపిణీ ద్వారా రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం తోడ్పాటు ఎప్పుడూ ఉంటుం దన్నారు. వివిధ సంస్కరణలుచేపట్టేందుకు వీలుగా కేంద్రం అందిస్తున్న 50 ఏళ్ల వడ్డీరహిత రుణాలను అన్ని రాష్ట్రాలు వినియోగించుకోవాలని సీతారామన్ కోరారు. కొన్ని నిర్దిష్టమైన షరతులకు కట్టుబడి రాష్ట్రాలు ఈ అవకాశం వినియోగిం చుకోవచ్చన్నారు. స్పెషల్ అసిస్టెన్స్‌టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పేరిట కేంద్రం ఈప్రత్యేక పథకం తీసుకువచ్చింది. కొవిడ్ అనం తరం రాష్ట్రాలు మూలధన వ్యయాలను పెంచాలన్న లక్ష్యంతో 2020-21 సంవత్సరంలో ఈపథకం తొలుత ప్రవేశపెట్టిందన్నారు.

# 'పేక మేడలు' నుంచి 'బూమ్ బూమ్ లచ్చన్న'

'నా పేరు శివ', అంధగారం' తదితర హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్‌ను 'పేక మేడలు'తో హీరోగా అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా పేక మేడలు. ఎవరికీ చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్ విశ్వక్సేన్ చేతుల మీద విడుదల చేయగా టీజర్‌కు చాలా మంచి స్పందన లభించింది.

ఇప్పుడు ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ బూమ్ బూమ్ లచ్చన్న విడుదలైంది.

లక్కునీ వెంట కుక్క తోక లెక్క ఊపుకుంటూ వచ్చరో లచ్చన్న అంటూ సాగే ఈసాంగే సింగర్ మనో పాడగా లిరిక్స్ రాసింది భార్గవ్ కార్తీక్. స్మరణ్ సాయి అందించిన మ్యూజిక్ చాలా ఎట్రాక్టివ్‌గా కొత్తగా ఉంది. ఈ పాట అధ్యంతం వినోదా త్మకంగా చిత్రీకరించినట్టుగా తెలుస్తోంది. ఒక మంచి కాన్సెప్ట్, కంటెంట్ ఉన్న స్టోరీగా ఈ సినిమా ఖచ్చితంగా మంచి విజయం సాధిస్తుంది. ఈ సినిమా జులైలో విడుదల చేస్తున్నట్టు తెలిపారు మూవీటీం. నటీనటులు: వినోద్ కిషన్, అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగి రాజ్, అనూషనూతల, గణేష్‌తిప్పరాజు, నరేన్ యాదవ్. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్, నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఒపి, హరిచరణ్ కె, ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, సంగీత దర్శకుడు: స్మరణ్ సాయి, లైన్ ప్రొడ్యూసర్: అనూషా బోరా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కేతన్ కుమార్, పిఆర్ఓ: మధు విఆర్ తదితరులు.



# 'జయహో రామానుజ' సినిమా లిరికల్ సాంగ్స్

లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'జయహో రామానుజ'. ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్‌లో సాయిప్రసన్న, ప్రవళ్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా. సుమన్, ప్రవళ్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. రెండు భాగాలుగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ జులై 12న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 'జయహో రామానుజ' సినిమా లిరికల్ సాంగ్స్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ మాట్లాడుతూ, 'జయహో రామానుజ' సినిమా చేయాలనేది నా మిత్రుడు లయన్ సాయి వెంకట్ కల. 'జయహో రామానుజ' పాటలు చాలా బాగున్నాయి. ఈ సినిమా నా మిత్రుడికి గొప్ప విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, కులమతాలు సమాజంలో విభేదాలు తీసుకురావొద్దనే గొప్ప సందేశాన్ని వెయ్యేళ్ల కిందటే ఇచ్చిన గురువు రామానుజాచార్యులు. ఆయన జీవిత కథతో సినిమా చేయడం లయన్ సాయివెంకట్ చేసుకున్న అదృష్టం అన్నారు. దర్శకుడు వీర శంకర్ మాట్లాడుతూ, 'జయహో రామానుజ' చిత్ర సాంగ్స్ బిగ్ సీడీ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఈసినిమా సాంగ్స్ అన్నీ చాలాబాగున్నాయి. భక్తిని, చైతన్యాన్ని అందించేలా సంగీతసాహిత్యాలు కుదిరాయి. 'జయహో రామానుజ' సినిమా ఈ తరం ప్రేక్షకులు చూడాల్సిన సినిమా. ఇలాంటి సినిమా రూపొందించడం సాధారణ విషయం కాదన్నారు. ఎఫ్ డీసీ మాజీ ఛైర్మన్ అనిల్ కుర్మాచలం మాట్లాడుతూ, 'జయహో రామానుజ' చిత్ర పాటల విడుదల కార్యక్రమానికి నన్ను ఇన్వైట్ చేసిన లయన్ సాయి వెంకట్‌కి కృతజ్ఞతలు. పాటలు చాలా బాగున్నాయి అన్నారు. దర్శకుడు, హీరో డా.లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, ఈ రోజు మా'జయహో రామానుజ' సినిమా లిరికల్ సాంగ్స్ రిలీజ్ కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉంది. మా ఈవెంట్‌కు వచ్చిన అతిథులందరికీ కృతజ్ఞతలు. మహిళల్ని గౌరవించాలని, కులమతాలకు అతీతంగా ఉండాలని సందేశాన్ని ఇచ్చిన గొప్ప గురు భగవత్ రామానుజార్యుల వారు. ఆయన గొప్పదనం ఈ తరం వారికి తెలియజేయాలనే ఉద్దేశంలో జయహో రామానుజ చిత్రాన్ని రూపొందించారు. జులై 12 ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని అన్నారు.



# ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్

కళావేదిక - ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) విచ్చేశారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్. నందమూరి తారక రామారావు పేరిట సినిమా రంగంలో అన్ని విభాగాలలో ప్రఖ్యాతి గాంచిన సినీ నటి నటులకు 'కళావేదిక ఎన్టీఆర్ ఫిల్మ్ అవార్డ్స్' 2024, హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో నందు అవార్డుల ప్రధానోత్సవం అతిరథ మహారథుల సమక్షంలో జరుగును. 'కళావేదిక' (ఆర్.వి.రమణమూర్తి), 'రాఘవి మీడియా' ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహింపబడును. ఈ సందర్భంగా వేడుకకు విశిష్ట అతిథిగా రావాలన్న మా



అహ్వానాన్ని మన్నించి అంగీకరించినందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ(సీతక్క)కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కావున ఈ నెల 29న సినీ ప్రముఖులు, ఎన్టిఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా విన్నపం అన్నారు.

# 'కల్కి 2898 ఎడి' రిలీజ్ ట్రైలర్

మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ఎడి' ఫస్ట్ ట్రైలర్ మ్యాసీవ్ రెస్పాన్స్‌తో గ్లోబల్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆడియన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న రిలీజ్ ట్రైలర్ ఇప్పుడు విడుదల చేశారు మేకర్స్. ఫస్ట్ గ్లింప్స్ భారతీయ పురాణాలలో రూట్ అయిన 'కల్కి 2898 ఎడి' సినిమాటిక్ యూనివర్స్‌ని ప్రేక్షకులకు పరిచయం చేస్తే, తాజా ట్రైలర్ ఇంకా డీప్‌గా ఎపిక్ నెరేటివ్‌ని మహా అద్భుతంగా చూపింది. ట్రైలర్ వారి అద్భుతమైన అవతారాలలో లార్జర్ దెన్ లైఫ్ హీరోలను ప్రజెంట్ చేసింది. మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ 'అశ్వత్థామ'గా డేరింగ్ స్టంట్స్‌ని పెర్ఫామ్ చేశారు. ఉలగనాయగన్ కమల్ హాసన్ 'యాస్కిన్'గా గుర్తించలేని డెడ్లీ అవతార్‌లో కనిపించారు. 'బుజ్జి'తో కలిసి ప్రభాస్ 'భైరవ'గా బౌంటీ హంట్‌లో అదరగొట్టారు. దీపికా పదుకొణె 'సుమతి' పాత్రను పోషించింది, ప్రెగ్నెంట్ ఉన్నప్పుడు తన పాత్రలో ఇంటెన్స్ ఛాలెంజ్‌ని ఎదుర్కొంటుంది. దిశాపటానీ 'రాక్సీ'గా పవర్‌ఫుల్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకుంది. ట్రైలర్ కల్కి 2898 ఎడిలోని మూడు డిఫరెంట్ వరల్డ్స్‌ని పరిచయం చేసింది. కాశీ, మనుగడ కోసం పోరాడుతున్న చివరిగా మిగిలిన నగరం : కాంప్లెక్స్, ఉన్నత వర్గాలచే నియంత్రించబడే ఆకాశంలో ఒక స్వర్గం, మూడోది శంబాలా, కాంప్లెక్స్ ద్వారా హింసించబడిన వారికి ఆశ్రయం అందించే ఒక ఆధ్యాత్మిక భూమి. అవుట్ స్టాండింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, టాప్ క్లాస్ విఎఫ్ఎక్స్, బ్రీత్‌టేకింగ్ విజువల్స్‌తో ఈ మూవీ ఇండియన్ సినిమాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ ట్రైలర్ తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లీష్‌తో సహా పలు భాషల్లో అందుబాటులో ఉంది. 'కల్కి 2898 ఎడి' దర్శకుడు నాగ్ అశ్విన్ విజనరీ అప్రోజ్, అద్భుతమైన విజువల్స్, స్టోరీ టెల్లింగ్‌తో ఇండియన్ సినిమాని రిడిఫైన్ చేయగలదని ప్రామిస్ చేస్తోంది. ట్రైలర్‌లో మహా భారతానికి సంబంధించిన రిఫరెన్స్ స్టాండ్ అవుట్ మూమెంట్‌గా నిలిచింది. 'కల్కి 2898 ఎడి' ట్రూలీ పాన్ - ఇండియా మూవీ, దేశవ్యాప్తంగా ఉన్న టాప్ ట్యాలెంటెన్స్‌ని ఒక చోట చేర్చింది. ఇండియన్ బిగ్గెస్ట్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.



# 'తుఫాన్' సెకండ్ సింగిల్ రిలీజ్



హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జానర్‌లో 'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. 'తుఫాన్' సెకండ్ సింగిల్ 'వెతికా నేను నా జాడే' రిలీజ్ చేశారు. 'వెతికా నేనే నా జాడే' పాటకు భాష్యశ్రీ లిరిక్స్ అందించారు. మాష్మి నేహా పాడారు. హరి దపూషియా సంగీతాన్ని అందించారు. 'వెతికా నేనే నా జాడే నిలిచి దారిలో.. నా ఒళ్లే వెతికే నేడు కొత్త పేరునే, నాకు నేనై తప్పిపోయా గాలై సాగుతూ.. కాలం కరిగిపోయే తీరం చేరుతూ' అంటూ ఆలోచింపజేసే లిరిక్స్‌తో సాగుతుందీ పాట. 'తుఫాన్' సినిమాకు ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. నటీనటులు - విజయ్ ఆంటోనీ, శరత్ కుమార్, సత్యరాజ్, డాలీ ధనుంజయ, మేఘా ఆకాష్, మురళీ శర్మ, పృథ్వీ అంబర్, శరణ్య పొన్వన్నన్, తలైవాసల్ విజయ్ తదితరులు. టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్స్: షిమోనా స్టాలిన్, డిజైనర్: తండోరా చంద్రు, యాక్షన్ కొరియోగ్రాఫర్: సుప్రీమ్ సుందర్, ఆర్ట్ డైరెక్టర్: అరుముగ స్వామి, ఎడిటింగ్: ప్రవీణ్ కేఎల్, మ్యూజిక్: అచ్చు రాజమణి, విజయ్ ఆంటోనీ, డైలాగ్ రైటర్: భాష్య శ్రీ, పీఆర్వో: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), నిర్మాతలు: కమల్ బోరా, డి. లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా రచన, సినిమాటోగ్రఫీ, డైరెక్షన్: విజయ్ మిల్టన్ తదితరులు.

# 'పొట్టేల్' నుంచి 'బుజ్జి మేక'

సాహిత్ మోత్కూరి డైరెక్ట్ చేస్తున్న 'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవెల్ కాన్సెప్ట్ మూవీ. ఇప్పటి వరకు విడుదలైన కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింతగా పెంచింది. పల్లెటూరి వాతావరణంలో జరిగే సినిమాల్లో పండితే అద్భుతాలు సృష్టిస్తాయి. ఈ సినిమాలోని మొదటి 3 పాటలు చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి. ఇప్పుడు మేకర్స్ ఫోర్త్ సింగిల్‌ను విడుదల చేశారు. 'బుజ్జి మేక' సాంగ్ ఈ సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేసే పవర్‌ఫుల్ ట్రాక్. శేఖర్‌చంద్ర పవర్‌ఫుల్ కంపోజిషన్, కాసర్ల శ్యామ్ అందించిన ఎమోషన్ లిరిక్స్‌తో ఈ పాట మోస్ట్ హాంటింగ్‌గా ఆకట్టుకుంది. కాలభైరవ వోకర్స్ పాటకు ప్రాణం పోసాయి. ఎమోషన్‌ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. పాటలోని విజువల్స్ చాలా నేచరల్‌గా ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ బెస్ట్ వర్క్ అందించడంతో 'బుజ్జిమేక' హార్ట్ టచ్చింగ్ సాంగ్‌గా అలరించింది. పొట్టెల్ దర్శకుడిగా సాహిత్ మోత్కూరికి మూడో చిత్రం. ఇందులో యువచంద్ర కృష్ణతో పాటు అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. నిశాంక్‌రెడ్డి కుడితి, సురేష్‌కుమార్ సడిగే నిర్మాతలు, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ మోనిష్ భూపతి రాజు, ఎడిటింగ్ కార్తీక్ శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్షన్ నార్ని శ్రీనివాస్. త్వరలోనే ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు: యువ చంద్రకృష్ణ, ఆనన్యనాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: సాహిత్‌మోత్కూరి, నిర్మాతలు: నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగె, బ్యానర్లు: నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్, సంగీతం: శేఖర్‌చంద్ర, సినిమాటోగ్రాఫర్: మోనిష్ భూపతి రాజు, ఎడిటర్: కార్తీక్ శ్రీనివాస్, లిరిక్స్: కాసర్ల శ్యామ్, ఆర్ట్ డైరెక్టర్: నార్ని శ్రీనివాస్, ఫైట్స్: పృథ్వీ, రబిన్ సుబ్బు, పీఆర్వోవో: వంశీ శేఖర్, డిజిటల్ మీడియా: హ్యాష్‌ట్యాగ్ మీడియా.






# సాయి దుర్గ తేజ్ నూతన చిత్రం

విరూపాక్ష, బ్రో వంటి బ్లాక్ బస్టర్ విజయాల తరువాత సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ఇటీవల ప్రారంభమైంది. విరూపాక్ష, బ్రో 100 కోట్ల క్లబ్‌లో చేరిన కథానాయకుడు సాయి దుర్గ తేజ్ ఈసారి మరింత ఉత్సాహంతో, ఆత్యంత ప్రతిష్మాత్మకమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ల్యాండ్ మైన్‌లతో చుట్టుముట్టబడిన ఎడారి భూమిలో పచ్చని చెట్టుతో ఉన్న పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ పోస్టర్‌ను చూస్తుంటే ఓ యూనివర్సల్ కాన్సెప్ట్‌తో ఈ చిత్రం రూపొందుతున్నట్లు కనిపిస్తుంది. నిర్మాతలు మాట్లాడుతూ, ఈ చిత్రం కోసమే నిర్మించిన ఓ భారీ సెట్‌తో ప్రస్తుతం ఈ చిత్రం తొలి షెడ్యూల్ జరుగుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే తెలియజేస్తాం అన్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ఎస్‌డీటీ 18 రూపొందుతోంది.



# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' టైటిల్ సాంగ్

వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో రైటర్ మోహన్ దర్శకత్వంలో రూపొందుతున్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'. శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై లాస్యరెడ్డి సమర్పణలో వెన్నెపూస రమణరెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్ 'మా ఊరు శ్రీకాకుళం' టైటిల్ సాంగ్‌ని లాంచ్ చేశారు. సునీల్ కశ్యప్ ఈ సాంగ్ క్యాచి అండ్ టచ్చింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. శ్రీకాకుళం గురించి సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన లిరిక్స్ అద్భుతంగా ఆకట్టుకున్నాయి. మంగ్లీ ఎనర్జిటిక్ వోకల్స్ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి. విజువల్స్ సూపర్బ్‌గా వున్నాయి. సాంగ్ లాంచింగ్ సందర్భంగా డైరెక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ.. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' టైటిల్ సాంగ్ లాంచ్ చేయడం చాలా అనందంగా వుంది. టైటిల్ చాలా ఫన్నీగా వుంది. మోహన్ నాకు రైటర్‌గా ఉన్నప్పటి నుంచి పరిచయం. చాలా మంచి రైటర్ సాంగ్ చూశాను. మంగ్లీ అద్భుతంగా పాడింది. విజువల్స్ కూడా చాలా బావున్నాయి. వెన్నెల కిషోర్ నుంచి ఒక డిఫరెంట్ సినిమా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం. యూనిట్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ తెలిపారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని సమకూరుస్తున్నారు. మల్లికార్జున్ ఎన్‌డివొపిగా, అవినాష్ గుర్లింక ఎడిటర్‌గా పని చేస్తున్నారు. బేబీ ఫేం సురేష్ బిమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. రాజేష్ రామ్ బాల ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నటీనటులు : వెన్నెల కిషోర్, అనన్య నాగళ్ల, సీయాగౌతమ్, స్నేహ గుప్తా, రవితేజ మహాద్యం, బాహుబలి ప్రభాకర్, మురళీధర్ గౌడ్, బద్రం, అనీష్ కురివెళ్ల, నాగ మహేష్, మచ్చ రవి, ప్రభావతి, సంగీత, శుభోదయం సుబ్బారావు, శివమ్ మల్హోత్రా, వాజ్‌పేయ్‌ఐడ్రీం నాగరాజు, ఎంవీఎస్ కశ్యప్. రచన, దర్శకత్వం: రైటర్ మోహన్, బ్యానర్: శ్రీ గణపతి సినిమాస్, నిర్మాత: వెన్నెపూస రమణరెడ్డి, సమర్పణ: లాస్యరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాజేష్ రామ్ బాల, సంగీతం: సునీల్ కశ్యప్, డీవీపీ: మల్లికార్జున్ ఎన్, ఎడిటర్: అవినాష్‌గుర్లింక, ఆర్ట్ డైరెక్టర్: బేబీ సురేష్, స్టంట్స్: డ్రాన్ ప్రకాష్.



# అందానికి, ఆరోగ్యానికి అరగంట సైక్లింగ్ !



**అందంగా, ఆరోగ్యంగా, నాజూగ్గా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడమూ ముఖ్యమే! ఈ విషయానికొస్తే.. సైక్లింగ్ చక్కటి వ్యాయామం అంటున్నారు నిపుణులు.** రోజూ సైకిల్ తొక్కడ ద్వారా అన్ని శరీర భాగాలకు వ్యాయామం అంది త్వరగా బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యపరంగా మరెన్నో ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

★. సైక్లింగ్ ద్వారా గుండె సంబంధిత కండరాలకు చక్కటి వ్యాయామం అందుతుంది. వేగంగా సైకిల్ తొక్కేటప్పుడు కాళ్లకు అవసరమయ్యే శక్తిని అందించడానికి గుండె మరింత వేగంగా కొట్టుకుంటుంది. ఫలితంగా ఎక్కువ మొత్తంలో క్యాలరీలు ఖర్చువుతాయి. రోజూ 30 నిమిషాల పాటు సైకిల్ తొకనకడం వల్ల దాదాపు 75 నుంచి 670 అదనపు క్యాలరీలు ఖర్చవుతాయట!.

★. సైకిల్ తొక్కడం వల్ల శరీర భాగాలకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. అలాగే రక్తంలో ఉండే కొవ్వు శాతానినన తగ్గించేందుకు కూడా ఇది సహకరిస్తుంది. ఫలితంగా రక్తపోటు అదుపులో ఉంటుంది.



★ క్రమం తప్పకుండా సైకిల్ తొక్కే వారిలో రొమ్ముక్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు పలు అధ్యయ నాల్లో రుజువైంది.

★. సైకిల్ తొక్కేటప్పుడు శరీరంలోని ప్రధాన కండరాలన్నీ కలిసి పని చేస్తాయి కాబట్టి కండరాల సామ ర్థ్యాన్ని పెంచడానికి ఇదొక చక్కని వ్యాయామంగా ఉపకరిస్తుంది.

★ రోజూ సైకిల్ తొక్కడం వల్ల కీళ్ల కదలికల్లో ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. అందుకే ఆస్టియోపొరోసిస్, కీళ్ల సంబంధిత సమస్యలతో బాధపడే వారిని సైకిల్ తొక్కమని వైద్యులు సూచిస్తారు. ★. ఒత్తిడి, డిప్రెషన్.. వంటి మానసిక సమస్యల నుంచి బయటపడాలంటే రోజూ అరగంట సైకిల్ తొక్కాల్సిందే! □

# అమ్మాయిలెందరికో మార్గదర్శకం..

**చదువుకొని ఆడపిల్ల చేసేదేముంది అనే గ్రామంలో పుట్టిందామె. సంప్రదాయ సరిహద్దులను దాటి, స్కేట్‌బోర్డింగ్‌లో శిక్షణ తీసుకుంది. జాతీయ అంతార్జాతీయ స్థాయుల్లో స్వర్ణపతకాలను కైవసం చేసుకుంది. దేశంలోనే తన గ్రామాన్ని స్కేట్‌బోర్డింగ్ హాట్‌స్పాట్‌గా నిలిపింది. సినిమాగా రూపొందించిన ఈమె బయోగ్రఫీ అమ్మాయిలెందరికో మార్గదర్శక మైంది. భవిష్యత్తులో తనలాంటి క్రీడాకారిణులను తయారుచేయడానికి కృషి చేస్తోన్న ఆశాగోండ్ స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం..**



మా ఊళ్లో స్కేట్‌బోర్డుపై గాలిలోకి ఎగిరి కిందకు దూకుతుంటే మనసుకు స్వేచ్ఛగా, విముక్తి పొందినట్లుగా అనిపిస్తుందనే ఆశా గోండ్‌ది మధ్యప్రదేశ్‌లోని జన్‌వార్ గ్రామం ఆడప్లిలలకు విద్య అవసరం లేదనే సంప్రదాయ గిరిజన కుటుంబంలో పుట్టిందీమె. సమీప గ్రామమైన పన్నాలో హాస్టల్‌లో ఉండి అక్కడి స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదివేదాన్ని. ఓసారి మా గ్రామానికి వచ్చినప్పుడు స్కేట్‌పార్క్ అని ఏదో ఆటకు సంబంధించింది నిర్మించారని తెలిసి చూడ్డానికెళ్లా. అక్కడ చిన్న చిన్న పిల్లలు స్కేట్‌బోర్డ్‌పై వేగంగా దూసుకెళ్లిపోతున్నారు. చాలా ఆశ్చర్యమేసింది. ఆ ఆట గురించి నాకు తెలీదు. ప్రయత్నించడానికి ఆ బోర్డ్‌పై నిలబడి, బ్యాలెన్స్ చేయలేక వెంటనే దిగిపోయా. నేర్చుకోవాలనే ఆసిక్త కలిగింది. అక్కడే ఉన్న మేడమ్‌ను అడగమన్నారు. ఆమె పేరు ఉల్రిక్ రీన్‌హార్డ్ అని చెప్పారు. జర్మనీకి చెందిన ఓ సమాజిక కార్యకర్త అట. విద్య, క్రీడల ద్వారా ఆడపిల్లలను స్వేచ్ఛ పొందేలా చేయడానికి వచ్చారట. రూరల్ ఛేంజ్‌మేకర్స్ ఎన్జీవో నిర్వహిస్తూ, గ్రామాల్లో ఆడపిల్లలను శక్తిమంతులుగా మార్చడానికి కృషి చేస్తున్నారని తెలిసింది. అలా 2015లో రాష్ట్రప్రభుత్వం చేయూతతో 450 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇక్కడ స్కేట్ పార్కు ఏర్పాటు చేసి, స్కేట్‌బోర్డింగ్‌లో శిక్షణ ప్రారంభించారామె. నేనూ నేర్చుకుంటానని అడిగితే సరే అన్నారని చెబుతుంది ఆశా.

**అభ్యంతరం వచ్చింది...**

స్కేట్‌పార్కులో చేరడానికి ఆశా తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. పెళ్లి చేసుకోకుండా ఆటలేంటన్నారు. ఎలాగో ఒప్పించి ఆశా శిక్షణలో చేరితే, ఆడపిల్ల ఇలా రోడ్డులో విహరించ డమేంటని ఊళ్లోవాళ్లంతా ఆమె తల్లిదండ్రులను విమర్శించేవారు. దీన్నొక సవాల్‌గా భావించి, పట్టుదలగా రాణించడానికి కృషి చేశా. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచేసరికి అమ్మానాన్నలు సంతోషపడ్డారు. ఈ పార్కులో చేరాలంటే స్కూల్‌కెళ్లాలనే నిబంధన ఉంది. గ్రామీణప్రాంత పిల్లలకందరికీ క్రీడలతోపాటు విద్యకూడా ఉండాలనేది రీన్‌హార్డ్ ఉద్దేశమట. క్రమేపీ చుట్టుపక్కల గ్రామాలకూ ఈ క్రీడ విస్తరించిందం టోంది ఆశా.



**చలన చిత్రమైంది...**

2018లో చైనాలో జరిగిన ప్రపంచ స్కేల్ బోర్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది ఆశా. చైనాలో గెలుపు సాధించలేక పోయినా, ఆ అనుభవం నుంచి కొత్త పాఠాలు నేర్చుకున్నా. రెండుసార్లు విశాఖపట్నంలో స్కేట్‌బోర్డింగ్ ఇండియన్ నేషనల్ ఛాంపియన్‌షిప్స్‌లో స్వర్ణపతకాలను గెలుచుకున్నా. ఇండియన్ స్కేట్ బోర్డింగ్ ఛాంపియన్‌షిప్‌లో 11 మంది పిల్లలు పతకాలను కైవసం చేసుకొని ప్రపంచపటంలో మావూరి కీర్తిని చాటారు. స్కేట్‌పార్క్ ప్రారంభించిన మూడేళ్లలోనే మా గ్రామం స్కేట్‌బోర్డింగ్ హాట్‌స్పాట్‌గా మారింది. ప్రస్తుతం స్కేటింగ్‌లో శిక్షణనిస్తూ, బేర్‌ఫుట్ స్కేట్ బోర్డర్స్ ఎన్జీవోకు డైరెక్టరుగా ఉన్నా. లండన్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఇంగ్లిష్ చదువుకొని వచ్చా. దాన్ని ఇక్కడి పిల్లలకు నేర్పుతున్నానంటున్న ఆశా జీవితాన్ని ఆధారంగా 'స్కేటర్ గర్ల్' పేరుతో నెట్‌ఫ్లిక్స్ చిత్రాన్ని రూపొం దించింది. భవిష్యత్తులో మరిన్ని పతకాలను తెచ్చే క్రీడాకారులను తయారుచేసానతనంటున్న ఆశా కల నెరవేరాలని ఆశిద్దాం. □

# డైపర్ ఎలా వచ్చిందంటే !



**బుజ్జాయిలకి స్నానం చేయించి,** అందంగా ముస్తాబు చేసి, బట్టలు తొడిగితే ఒక పెద్ద పని యిపోయినట్టు ఉంటుంది ప్రతి తల్లికి. ఇన్ని చేసి పిల్లల తీరా బాత్‌రూం పోతే.. మళ్లీ మొదటికే వస్తుంది పని. కానీ నేటి కాలంలో డైవర్ల వినియోగం బాగా పెరిగాక. తల్లులకు కాస్త శ్రమ తప్పింది. అయితే. డైపర్లు కనిపెట్టింది ఎవరిని ఎప్పుడైనా ఆలోచించారా! మారియన్ డోనోవన్.. వాడి పారేసే డైపర్లను కనిపెట్టింది ఈమెనే. తన బిడ్డకి వస్త్రంతో చేసిన డైపర్లు వాడేదట. పక్క తడిపినప్పుడల్లా దుస్తులు మారుస్తూ విసిగిపోయిన ఈమె పరిష్కార మార్గాన్ని వెతికింది. 1946లో నైలాన్ పారాచూట్ వస్త్రంతో కుట్టు మెషీన్ మీద వాటర్ ప్రూఫ్ డైపర్లు రూపొందించింది. మార్కెట్‌లో దొరికే ఇతర ఉత్పత్తుల్లా కాకుండా పిల్లల చర్మానికి ఎలాంటి హానీ కలగకుండా వీటిని తయారు చేసిందట. అంతేకాదు, పిన్నులకు బదులుగా మెటల్ బటన్లు, అంటించే విధంగా ఉండే స్నాప్ ఫాస్ట్‌నర్స్ ఉపయోగించి మార్కెట్‌లోకి విడుదల చేసింది. 1951లో పేటెంట్ పొందిన తర్వాత, అదే సంవత్సరంలో ఒక మిలియన్ డాలర్లకు ఆ హక్కులను కెకో కార్పొరేషన్‌కి విక్రయించింది. □

# మల్టీపర్పస్ ఎగ్ బాయిలర్

వంటలన్నీ చకచకా చేసేవాళ్లు కూడా కోడిగుడ్డు ఉడకబెట్టే విషయంలో కొంచెం చిరాకుపడటం చూస్తుంటాం. మామూలుగా గుడ్లు మునిగేవరకూ నీళ్లు పోసి మీడియం ఫ్లేమ్ మీద ఏడెనిమిది నిమిషాలు ఉడికిస్తే సరిపోతుంది. కానీ పనుల ఒత్తిడిలో దాని సంగతి మర్చిపోతే కష్టమే. సరిగ్గా ఉడకకపోయినా, ఎక్కువ ఉడికిరాయిలా తయారైనా లాభంలేదు. ఈ సమస్యను నివారించే పరికరం ఎగ్ బాయిలర్ ఆటోమాటిక్ ఎలక్ట్రానిక్ కుకర్. చూసేందుకు ఫ్లాస్కులా ఉంటుంది. ఇందులో గుడ్లు ఉడికించవచ్చు. ఆమ్లెట్ వేసుకోవచ్చు. ఎగ్‌రోల్స్ లాంటివీ తయారుచేయొచ్చు. ఇందుకు ప్రత్యేకించి ప్యాన్ కానీ కడాయి కానీ అవసరం లేదు. నాన్ స్టిక్ కుకింగ్ ఛాంబర్ ఉన్న ఈ మల్టీ పర్పస్ పరికరాన్ని ఎక్కువ కాలం మన్నేలా రూపొందించారు. దీన్ని శుభ్రపరచడమూ సులువే. □





**చెలి చిట్కా**

**తేనెను కొంచెం వేడిచేసి ముఖమంతాపూసి అరగంట తర్వాత కడిగి వేయండి. తరువాత చల్లటి నీటిని జల్లులాగా ముఖము మీద వేస్తే మంచింది.** □

# చికెన్‌తో కొత్త రుచులు

ఇంట్లో చికెన్ ఉంటే.. దాంతో పులుసు పెట్టాలా లేదా వేపుడు చేయాలా అని ఆలోచిస్తాం లేదా గబగబా బిర్యానీ వండేస్తాం. కానీ చికెన్‌తో అవే కాదు మరికొన్ని రుచులూ చేసుకోవచ్చు.

## అచారీ చికెన్..

**కావలసినవి :** చికెన్: అరకేజీ, ఎండుమిర్చి: నాలుగు, ధనియాలు: రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు: పావుటేబుల్‌స్పూను, జీలకర్ర: టేబుల్‌స్పూను, మెంతులు: పావుచెంచా, సోంపు: ఒకటిన్నర చెంచా, ఉల్లిముక్కలు: కప్పు, టొమాటోముక్కలు: ముప్పావుకప్పు, నూనె: అరకప్పు, బిర్యానీ ఆకులు: రెండు, ఆవాలు: చెంచా, ఉల్లిపాయ ముక్కలు, రెండు కప్పులు, పచ్చిమర్చి తరుగు: చెంచా, కరివేపాకు రెబ్బలు: రెండు టొమాటోగుజ్జు: ఒకటిన్నర కప్పు, ఉప్పు: తగినంత, కారం: రెండు చెంచాలు, పసుపు: చెంచా, చింతంపడుగుజ్జు: రెండు చెంచాలు, కొత్తిమీర తరుగు: రెండు చెంచాలు.

**తయారీ విధానం :** జీలకర్ర ధనియాలు, ఎండుమిర్చి, మిరియాలు, దాల్చినచెక్క, యాలకులు, సోంపు , ఎండుకొబ్బరి, అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేయించి, చల్లారాక అన్నీ మిక్సీలో గ్రైండ్ చేయాలి. అదే బాణలిలో బిర్యానీ ఆకులు, ఆవాలు వేసి వేగాక ఉల్లిముక్కలు, పచ్చిమర్చి తరుగు, కరివేపాకు వేసి వేయించాలి. చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించి రుబ్బిన మసాలా టొమాటో గుజ్జు, ఉప్పు, కారం, పసుపు, కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. ఆపై చింతపండుగుజ్జు చేసి మరికాసేపు ఉడికించి దించేముందు కొత్తిమీర చల్లాలి.



రెండుటేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లి : టేబుల్‌స్పూను, పసుపు: పావుచెంచా, కారం: ఒకటిన్నరచెంచా, చక్కెర: ఒకటిన్నర చెంచా, పెరుగు: అరకప్పు, ఆవకాయ గుజ్జు: టేబుల్‌స్పూను, కొత్తిమీర తరుగు: పావుకప్పు, అల్లం తరుగు : చెంచా.

**తయారీ విధానం :** ఎండుమిర్చి, ధనియాలు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, సోంపు నూనె లేకంఉడా వేయించి తీసుకోవాలి. చల్లారాక మిక్సీలో పొడి చేసుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి నూనె వేసి, వేడయ్యాక ఉల్లిముక్కలు, అల్లంవెల్లుల్లి ముద్ద, ముందుగా చేసుకున్న పొడి వేయాలి. రెండు నిమిషాలయ్యాక టొమాటో గుజ్జు, కారం, పసుపు, తగినంత ఉప్పు, చక్కెర వేసి బాగా కలపాలి. అన్నీ వేగాక గిలకొట్టి పెరుగు,దాని తరువాత చికెన్ ముక్కలు, అరకప్పు వేణ్నీళ్లు పోయాలి. చికెన్ పూర్తి ఉడికాక ఆవకాయ గుజ్జు, కొత్తిమీర తరుగు, అల్లం తరుగు వేసి బాగా కలిపి దింపేయాలి.

## చికెన్ రోస్ట్...



**కావలసినవి :** చికెన్: కేజీ, పసుపు: పావుచెంచా, కారం: పావు చెంచా, ధనియాలపొడి: పావుచెంచా, వెల్లుల్లి రెబ్బలు: అయిదు, పచ్చిమిర్చి: అయిదు, ఉప్పు: తగినంత, ఉల్లిపాయలు: మూడు, టొమాటో : ఒకటి 'పేస్టులా చేసుకోవాలి) కరివేపాకు రెబ్బలు: మూడు, గరంమసాలా: పావుచెంచా, మిరియాలపొడి: పావు చెంచా, నిమ్మకాయ: ఒకటి, నూనె: వేయించేందుకు సరిపడా.

**తయారీ విధానం :** చికెన్‌ని కడిగి చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. మిక్సీలో పసుపు, కారం, ధనియాలపొడి, చెంచి నిమ్మరసం, వెల్లుల్లి తరుగు, మూడు పచ్చిమర్చి ముక్కలు, తగినంత ఉప్పువేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని చికెన్ ముక్కలపైన వేసి బాగా కలపాలి. గంట తరువాత స్టౌమీద బాణలి పెట్టి టేబుల్‌స్పూను నూనె వేసి ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో కప్పు నూనె వేసి చికెన్ ముకనకలినన వేయించి తీసుకవోఆలి. మరో బాణలిలో రంఎడు టేబుల్‌స్పూన్ల నూనె వేసి మిగిలిన పచ్చిమర్చి కరివేపాకు వేయించాలి. నిమిషం తరువాత టొమాటో గుజ్జువేసి.. ముందుగా వేయించుకున్న చికెన్ ముకనకల్ని వేయాలి. చికెన్ ముక్కలు టొమాటో గుజ్జు పట్టాక ఉల్లిపాయ ముక్కలు, గరంమసాలా, మరియాలపొడి మిగిలిన నిమ్మరసం వేసి బాగా కలిపి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి.

## చెట్టినాడ్ పెప్పర్ చికెన్

**కావలసినవి:** చికెన్ : అరకేజీ, జీలకర్ర: చెంచా, ధనియాలు: రెండు చెంచాలు, ఎండుమిర్చి: అయిదు, మిరియాలు: మూడుచెంచాలు, దాల్చినచెక్క: చిన్న ముక్క, యాలకులు: నాలుగు, సోంపు: చెంచా, ఎండుకొబ్బరిపొడి: పావుకప్పు, అల్లం: చిన్న ముక్క, వెల్లుల్లి రెబ్బలు: పది నూనె:



## చిల్లీ చైనీస్ చికెన్..

**కావలసినవి :** చికెన్: అరకేజీ, మొక్కజొన్నపిండి: రెండు టేబుల్‌స్పూన్లు, సోయాసాస్ : నాలుగు టేబుల్‌స్పూన్లు, గుడ్డు: ఒకటి, ఉల్లిపాయలు: రెండు, నూనె: కప్పు, ఎండుమిర్చి: ఆరు, వెల్లుల్లి తరుగు: రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం తరుగు: చెంచా, టొమాటో కెచప్: రెడు టేబుల్‌స్పూన్లు, క్యాప్సికం: రెవగు ఉప్పు: తగినంత.

**తయారీవిధానం :** చికెన్‌ని చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఓ గినెననలో చికెన్ ముక్కలు, మొక్కజొన్నపిండి, సోయాసాస్, గుడ్డు సొన వేసి అనిననంటినీకలిపి పెట్టుకవోఆలి. స్టౌమీద బాణలి పెట్టి రెండు టేబుల్‌స్పూన్లనూనె వేసి ఎండుమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, అల్లంవెల్లుల్లి తరుగు వేసి వేయించాలి. అవివేగాక టొమాటో కెచప్, తగినంత ఉప్పు వేసి ఓసారి కలిపి దింపేయాలి. మరోబాణలిని పొయ్యిమీద పెట్టి మిగిలిన నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి టొమాటోసాస్‌లో వేయాలి. తరువాత అన్నింటినీ కలిపి స్టౌమీద పెట్టి క్యాప్సికం ముక్కలు, కప్పు వేడి నీళ్లు పోసి స్టౌని సిమ్‌లో పెట్టాలి. మిశ్రమం కాస్త చికనకబడ్డాక దింపేయాలి. □



# వేకువజామున ప్రార్థన

**'దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును'** (కీర్తన 63:1), 'తెల్లవారకమునుపే మొఱ్ఱపెట్టితిని, నీ మాటలమీద నేను ఆశపెట్టుకొని యున్నాను' (కీర్తన 119: 147), 'హెబ్రీ స్త్రీలు ఐగుప్తు స్త్రీలవంటివారు కారు, వారు చురుకైనవారు' (నిర్గమ 1:19). వేకువజామున లేదా తెల్లవారకముందే నిద్రనుంచి లేచి దేవుడి సన్నిధిలో గడపడం ప్రతి క్రైస్తవుడు చేయాల్సిన ముఖ్యమైన పని. నిద్రనుంచి లేచిన వెంటనే మనం దేవుడికి ప్రార్థించాలి, లేదా స్తుతించాలి. దేవుడితో సహవాసంతోనే మనం ఆ దినాన్ని ప్రారంభించాలి. చాలామంది విశ్వాసులకు ఇది ఒక అలవాటుగానే ఉంటుంది. క్రైస్తవులు వారివారి సామర్థ్యం బట్టి కొందరు రాత్రి రెండుగంటలకు, మరికొందరు మూడుగంటలకు, ఇంకొందరు నాలుగు లేదా ఐదుగంటలకు లేచి ప్రార్థిస్తుంటారు. ఇదెంతో మంచి అలవాటు, తప్పనిసరిగా మనం పాటించాల్సిన నియమం. కొందరు ఆలస్యంగా నిద్రలేస్తారు, మరికొందరు నైట్‌డ్యూటీ చేసుకుని, రాత్రంతా నిద్రలేకుండా ఉండడం బట్టి వారు వేకువజామున దేవుడి సన్నిధిలో గడపలేకపోవచ్చు. కాని రోజులో ఏదో ఒక ఖచ్చితమైన సమయాన్ని దేవుడి సన్నిధిలో ఏకాంతంగా గడపడం ప్రతి విశ్వాసి అలవర్చుకోవాలి.



బైబిల్‌ను చదవడం, దేవుడిని స్తుతించడం, ప్రార్థించడం ఇవన్నీ మన అనుదిన జీవితంలో తప్పనిసరైన జీవన విధానంగా ఉండాలి. దీనికి కావాల్సింది బలం, శక్తి కాదుకాని, చురుకుగా ఉండడం అలవర్చుకోవాలి. హెబ్రీస్త్రీలు చురుకైనవారని దేవుడి వాక్యం సెలవిస్తున్నది. ప్రతి విశ్వాసి చురుగ్గా ఉండాలి. అప్పుడే మనం దేవుడితో విజయవంతంగా సాగిపోగలం. దేవుడికి సోమరులు, బద్ధకస్తులు, నిర్లక్ష్యపరులు అంటే ఏమాత్రం ఇష్టం ఉండదు. నిరంతరం చురుగ్గా ఉండాలి. సరే ప్రార్థన అనేది మనకెంతో అవసరం. మన పనులన్ని అయిపోయాక ఏదో టైమ్ ఉంటే ప్రార్థనలో గడపడం కాదుకాని, పనులన్నింటిని పక్కనపెట్టి మొదట దేవుడికి, ప్రార్థనకు ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే మనం చేసే ఏపనుల్లోనైనా విజయాన్ని సాధించగలం. కష్టాలు, బాధలు ఏవైనా వాటన్నింటినీ దేవుడిపై వేసి, ముందుకుసాగిపోగలం. రాత్రి ఆలస్యంగా నిద్రపోతే, ఉదయాన్నే లేవడం ఎవరికైనా కష్టమే. కాబట్టి ప్రార్థన విషయంలో రాజీపడకుండా, వీలైనంత త్వరగా నిద్రపోయి, ఉదయం లేచి, ప్రార్థించాలి. ఉద్యోగం చేసే మహిళలు ఇంటా, బయట పనులు చేస్తున్నప్పుడు సహజంగానే అలసిపోతుంటారు. వేకువజామున లేచి ప్రార్థించడం కష్టమైనపనే. అయినా మన బలహీనతలు దేవుడికి తెలుసు కాబట్టి, కాసేపైనా వేకువజామున దేవుడి సన్నిధిలో గడపాలి. దేవుడి సేవ చేసే సేవకులు నిరంతరం వాక్యపరిచర్య కోసం ఆయాస్థలాలకు, ఊర్లకు, దేశాలకు తిరుగుతుంటారు. వారెంతో బిజీగా ఉంటారు. అయినా వారు వేకువజామున దేవుడికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతలో ఏమాత్రం రాజీపడరు. శరీరం బలహీనమైనా, వారు బలమైన ఆత్మగలవారు కాబట్టి, మొండిగానైనా దేవుడికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను ఇస్తారు. అందుకే వారి సేవ అనేకులకు ఆశీర్వాదకరంగా, దేవుడికి మహిమకరంగా ఉంటుంది. మనం కూడా ఇతరులకు మేలు చేసేవారంగా, దేవుడికి మహిమకరంగా జీవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# దోశ ప్రింటర్

ప్రింటర్ అవసరమైన కథనాలు కాపీలు తీస్తాం. అది మనందరికీ తెలి సిందే! దోశలు కూడా అలా తీయొచ్చు అంటే దోశ బొమ్మల ప్రింటవుట్ కాదండోయ్. అసలైన దోశలే. ఇదెక్కడి చోద్యం అనుకుంటున్నారా? అలాంటి పరికరం నిజంగానే ఉంది మరి. ఇందులో పిండిని లోడ్ చేస్తే చాలు. 360 డిగ్రీల ఫుడ్ గ్రేడ్ కోటెడ్ రోలర్ లోంచి నిమిషంలో దోశలు డౌన్‌లోడ్ అవు తాయి. ఎంత మందం గా కావాలి. ఏ మాత్రం వేగాలి మొదలైన కంట్రోల్ బటన్‌లు కూడా ఉన్నా యి. దీన్ని కొను క్కున్నా మంటే చెమటలు కక్కుతూ దోశలు వేయాల్సి పనేలేదు. ఎంచక్కా మీట నొక్కితే చాలు. కరకరలాడే దోశలు వచ్చేస్తాయి. □



# వెస్టిండీస్ ఆల్‌రౌండ్ షో

## 9 వికెట్ల తేడాతో విక్టరీ.. వరల్డ్ కప్ సెమీస్ నుండి అమెరికా ఔట్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, సూపర్ 8లో వెస్టిండీస్ బోణీ కొట్టింది. అమెరికాను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి సెమీస్‌కు వెళ్లకుండా ఇంటి దారి పట్టించింది. అమెరికా నిర్దేశించిన 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వెస్టిండీస్ 1 వికెట్ కోల్పోయి 10.5 ఓవర్లలోనే ఛేదించింది. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ వేదికగా టాస్ గెలిచిన వెస్టిండీస్ అమెరికాను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. బ్యాటింగ్ చేసిన అమెరికా 19.5 ఓవర్లలో 128 పరుగులకే ఆలౌట్ అయింది. విండీస్ బౌలర్లు పసికూన అమెరికాకు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బంతులేస్తూ వికెట్లు పడగొట్టారు. అమెరికా జట్టు ఓపెనర్లలో స్టీవెన్ టేలర్ 7 బంతుల్లో 2 పరుగులతో పూర్తిగా నిరాశపరచగా, ఆండ్రీస్ గౌస్ 16 బంతుల్లో 29 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించాడు. వన్‌డౌన్ బ్యాటర్ నితీష్ కుమార్ 19 బంతుల్లో 20 పరుగులు, 2 ఫోర్లు చేసి ఫర్వాలేదనిపించాడు. మిగిలిన వాళ్లలో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్క్‌ను అందుకోలేకపోయారు. ఆరోన్ జాన్స్ 11 బంతుల్లో 11 పరుగులు, కోరే ఆండర్సన్ 15 బంతుల్లో 7 పరుగులు, మిలింద్ కుమార్ 21 బతుల్లో 19 పరుగులు, వ్యాన్ షల్క్‌వ్యాక్ 17 బంతులోలన 18 పరుగులు, నోష్ట్ కెంజీ 1 పరుగు చేయగా, హర్మీత్ సింగ్ ఒక్క పరుగు కూడా చేయ లేదు. ఈ క్రమంలో కేవలం 128 పరుగులకు మాత్రమే పరిమితమైంది. వెస్టిండీస్ బౌలర్లలో పేసర్లు ఆండ్రీ రసెల్ 3 వికెట్లు, అల్జారి జోసెఫ్ 2 వికెట్లు పడగొట్టగా, స్పిన్నర్లలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోస్టన్ ఛేజ్ 3/19తో పొదుపుగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీయగా, గుడకేశ్ మోతీకి 1 వికెట్ దక్కింది. ఇక లక్ష్య ఛేదనలో అమెరికా నిర్దేశించిన 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వెస్టిండీస్ 1 వికెట్ కోల్పోయి 10.5 ఓవర్లలోనే అధిగమించింది. విండీస్ ఓపెనర్ షాయి హోప్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 39 బంతుల్లోనే 4 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరో ఓపెనర్ జాన్సన్ చార్ల్స్ 14 బంతుల్లో 15 పరుగులు, 2 ఫోర్లు, నికోలస్ పూరన్ 12 బంతుల్లో 27 పరుగులు, 1 ఫోర్లు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా నిలిచాడు. షాయి హోప్‌తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.

**విండీస్‌కు సజీవంగా సెమీస్ ఆశలు**

సొంత గడ్డపై జరుగుతున్న సూపర్-8 మ్యాచ్‌లో గ్రూప్ 2లో భాగైన వెస్టిండీస్ తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో ఓడింది. ఈ క్రమంలో తమ రెండో మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసిన కరేబియన్ జట్టు అమెరికాను ఓడించి జయభేరి మోగించింది. షాయి హోప్ విధ్వంసకర ఇన్నింగ్స్ కారణంగా కేవలం 10.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన వెస్టిండీస్ నెట్ రన్ రేటును +1.814తో భారీగా పెంచుకుంది. గ్రూప్-2లో 4 పాయింట్లు, నెట్ రన్ రేటు +0.625తో టాపర్‌గా దక్షిణాఫ్రికా, 2 పాయింట్లు, నెట్ రన్ రేటు +0.412తో ఇంగ్లండ్ ఉండగా, అమెరికాపై గెలుపుతో వెస్టిండీస్ ఆ రెండు జట్ల కంటే మెరుగైన స్థితిలో నిలిచింది. అంతేకాకుండా టీ 20 వరల్డ్ కప్ సెమీస్ ఆశలను సజీవం చేసుకుంది. ఇదే సమయంలో అమెరికా ఆడిన రెండింట ఓడి టోర్నీ నుండి దాదాపు నిష్క్రమించింది.

# వరల్డ్‌కప్‌లో భారత్ మహిళా ఆర్చర్లకు గోల్డ్ మెడల్



**ఢిల్లీ:** వరల్డ్ కప్‌లో భారత్ ఆర్చరీ స్టార్ త్రయం సురేఖ, అదితి, పర్నీత్ గోల్డ్ మెడల్ సాధించింది. టర్కీ వేదికగా వరల్డ్ కప్‌లో మహిళల కాంపౌండ్ ఆర్చరీ విభాగంలో ఎస్తోనియాతో శనివారం జరిగిన మ్యాచ్ మూడో స్టేజ్‌లో వెన్నెం జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్నీత్ కౌర్‌లకు వరల్డ్ కప్‌లో హ్యాట్రిక్ పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ త్రయం ఎస్తోనియాకు చెందిన టాప్ సీడ్ లిసెల్ జాట్మా, మీరీ మరితా, మారిస్ టెట్స్‌మన్‌తో తలపడి 232-229 తేడాతో నెగ్గారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్, మేలో షాంఘైలో జరిగిన వరల్డ్ కప్ స్టేజ్ 1, స్టేజ్ 2లోనూ ఈ త్రయం స్వర్ణ పతకం సాధించడం విశేషం.

# టెన్నిస్ టోర్నీ సెమీస్‌లో తెలంగాణ ప్లేయర్ సహజ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నీలో తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. అమెరికాలోని కన్సాస్ రాష్ట్రంలోని విచిటా సిటీలో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీలో భాగంగా జరిగిన సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లోసహజ6-1,6-1తో పోలాండ్‌కు చెందిన ఒలివియా లిస్సెర్‌పై విజయం సాధించింది. గంటా 44 నిముషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదు సార్లు బ్రేక్ చేసింది.




# యూరోప్ ఫుట్‌బాల్ ఛాంపియన్స్ ఫైనల్లో స్పెయిన్



**ఢిల్లీ:** యూరోపియన్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో స్పెయిన్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి చేరుకుంది. ఇప్పటికే ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో మూడుసార్లు విజేత స్పెయన్ తాజాగా నాకౌట్‌కు చేరకుంది. జర్మనీలోని గెల్సెన్‌కిర్చెన్‌లో జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో స్పెయిన్ 1-0తో డిఫెండింగ్ ఛాంప్ ఇటలీపై విజయం సాధించింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకువెళ్లింది. 55వ నిముషంలో రికార్డో కలఫియోరి స్పెయిన్ విన్నింగ్ గోల్ అందించాడు. అలాగే ఇంగ్లండ్, డెన్మార్క్ మధ్య జరిగిన గ్రూప్-సి మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. ఇక గ్రూప్-ఈ పోరులో ఉక్రెయిన్ 2-1తో స్లొవేకియాను ఓడించింది. మరోవైపు కోపా అమెరికా టోర్నీలో డిఫెండింగ్ ఛాపియన్ అర్జెంటీనా శుభారంభం చేసింది. గ్రూప్-ఎ మ్యాచ్‌లో 2-0తో కెనడాపై గెలిచింది. జులియన్ అల్వారెస్ 49వ నిముషం, లువాటరో మార్టినెజ్ 88వ నిముషంతో చెరో గోల్ చేశారు. ఈ రెండు గోల్స్‌కు కెప్టెన్ లియోనల్ మెస్సీ సపోర్టు ఇచ్చాడు.

# ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులే లక్ష్యం

## క్రికెట్, కబడ్డీ, చెస్ క్రీడలు చేర్చే ఆలోచన

### ఒలింపిక్స్ కమిటీతో ఇండియా చర్చలు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఒలింపిక్స్-2036 క్రీడలకు గాను ఆతిథ్య హక్కులు దక్కించుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. ఈ లక్ష్యంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. దీనికి సంబంధించి అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ (ఐఓసీ)తో హోస్టింగ్ బిడ్ గురించి కీలక చర్చలు త్వరలో జరగనున్నాయి. ఈ హోస్టింగ్ బిడ్ దక్కించుకునేందుకు భారత్ క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంఒసి) ఒక సమగ్ర నివేదికను సైతం సిద్ధం చేసింది. అంతేకాకుండా ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్, కబడ్డీ, చెస్, ఖోఖో, స్క్వాష్, యోగాలను చేర్చాలనే ప్రతిపాదనతో ఉంది. ఒలింపిక్స్ హక్కులు, కొత్త క్రీడలను చేర్చే అంశాలపై 2024 పారిస్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీతో భారత్ కీలక చర్చలు జరపనుంది. ఒక వేళ భారత్ 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు పొందినట్లయితే ఈ 6 రకాల క్రీడలను ఒలింపిక్స్‌లో ప్రదర్శించే అవకాశం కలగనుంది. ఫలితంగా ఒలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య కూడా పెరిగే వీలుంటుంది. అయితే ఆతిథ్య హక్కులు పొందడం అంత సులువేం కాదు. హోస్టింగ్ రైట్స్ కోసం ఇప్పటికే భారత్‌తో పాటు, ఇండోనేసియా, పోలెండ్, మెక్సికో, టర్కీ దేశాలు బిడ్ వేసే పనిలో ఉన్నాయి. దీంతో ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు సాధించడంలో ఆయా దేశాలతో భారత్ పోటీ పడాల్సి ఉంటుంది. కాగా వచ్చే ఏడాది అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీకి కొత్త అధ్యక్షుని ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నిక తర్వాతే ఆతిథ్య హక్కులపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అంతర్జాతీయ ఒలింపిక్స్ నిబంధనల ప్రకారం ఆతిథ్య దేశానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ క్రీడలను చేర్చాలని ప్రతిపాదించే హక్కు ఉంటుంది. ప్రతిపాదించే క్రీడలు ఆ దేశంలో బాగా ప్రసిద్ధి చెంది, మిగిలిన ఖండాల్లోనూ ఆ ఆటలు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల బిడ్ విజయవంతం అయితే ప్రతిపాదించిన ఈ 6 ఈవెంట్లను 2032 ఒలింపిక్స్‌లో భారత్ ప్రవేశపెట్టనుంది.

# అఫ్ఘాన్‌తో భారత్ హోం మ్యాచ్‌లు

## వన్డే, టి 20 సిరీస్‌ల షెడ్యూల్ ఖరారు



**ఢిల్లీ:** దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత ఆఫ్ఘనిస్థాన్ మరోసారి భారత్‌లో తమ హోమ్ మ్యాచ్‌లు ఆడనుంది. ఉత్తరప్రదేశ్ వేదికగా బంగ్లాదేశ్‌తో వన్డే, టీ 20 సిరీస్ ఆడనుంది. జూలై 25వ తేదీ నుండి అగస్టు 6 వరకూ ఈ సిరీస్ సాగనుంది. జూలై 25వ తేదీన మొదటి వన్డే, 27న రెండో వన్డే, 30న మూడో వన్డే జరగనుంది. అలాగే అగస్టు 2, 4, 6 తేదీల్లో టీ 20 సిరీస్ ఆడనుంది. ఇందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డుకు అనుమతినిచ్చింది. ఆఫ్గన్ సిరీస్ తర్వాత టీమిండియా బాంగ్లాదేశ్‌తో సెప్టెంబరులో టెస్టు సిరీస్ ఆడనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగగా తొలి టెస్టు సెప్టెంబరు 19 నుండి 23 తేదీ వరకూ చెన్నైలో జరగనుందగా, రెండో టెస్టు సెప్టెంబరు 27 నుండి అక్టోబరు 1వ తేదీ వరకూ కాన్పూర్ వేదిక కానుంది. కాగా తమ దేశంలోని పరిస్థితుల దృష్ట్యా ఆఫ్గనిస్థాన్ 2019లో భారత్ వేదికగా వెస్టిండీస్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడింది. నాడు వెస్టిండీస్‌తో టెస్టు మ్యాచ్‌తో పాటు, మూడు మ్యాచ్‌ల వన్డే, టీ 20 సిరీస్‌లను లక్నోలోని ఏకనా స్టేడియం వేదికగా ఆఫ్గనిస్థాన్ ఆడింది. ఇప్పుడు మరల ఉత్తరప్రదేశ్‌లో భారత్‌తో తలపడనుంది.

# ఐపిఒకు అలైడ్ బ్లెండర్స్

**ముంబై, జూన్ 22:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ మేకర్ అలైడ్ బ్లెండర్స్ కంపెనీ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఈ కంపెనీ ఉత్పత్తులు ఇప్పటికే దేశంలో చాలా మంది కస్టమర్లను కలిగి ఉన్నాయి. తాజాగా కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1500 కోట్లను దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి సమీకరించాలని చూస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ ఇష్యూ జూన్ 25న ప్రారంభం కానుంది. ఇన్వెస్టర్లు బెట్టింగ్ వేసేందుకు జూన్ 25 నుంచి 27 వరకు అవకాశం ఉంది. అయితే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఇది ఒకరోజు ముందుగానే అందుబాటులో ఉండనుంది. ఇష్యూ తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.7,860 కోట్లుగా ఉండనుందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలో ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను షేరుకు రూ.267-281గా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ఇష్యూను పరిశీలిస్తే ఇందులో రూ.వెయ్యి కోట్లకు తాజా ఈక్విటీ షేర్ల జారీ ఉండగా, మిగిలిన రూ.500 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుందని కంపెనీ వెల్లడించింది. ఒఎఫ్ఎస్ కింద బీనా కిషోర్ ఛబ్రియా, రేషమ్ ఛబ్రియా, జితేంద్ర హేమ్‌దేవ్, నీషా కిషోర్ ఛబ్రియా తమ షేర్లను విక్రయిస్తారు. తాజా ఐపిఒ ద్వారా కొత్తగా సేకరించిన మొత్తంలో రూ.720 కోట్లను కంపెనీ రుణాల చెల్లింపుకు వినియోగించనున్నట్లు వెల్లడైంది. ఒక భాగం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది.




అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ రుణాలు మొత్తం రూ.808కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే రుణ భారాన్ని తగ్గించుకునేందుకు ఐపిఒ సొమ్మును లిక్కర్ కంపెనీ వినియోగించాలనిచూస్తోంది. అలైడ్ బ్లెండర్స్ భారత్‌తో పాటుగా అంతర్జాతీయంగా మద్యపానీయాలతయారీ, మార్కెటింగ్, విక్రయ వ్యాపారంలోఉంది. కంపెనీ ఉత్పత్తిపోర్ట్‌ఫోలియోలో విస్కీ,బ్రాందీ, రమ్, వోడ్కాతో సహావివిధ రకాల భారతీయులు తయారు చేసిన విదేశీ మద్యం ఉన్నాయి. కంపెనీ ఇప్పటికే ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ,స్టెర్లింగ్ రిజర్వ్ విస్కీ, జాలీరోజర్ రమ్, క్లాస్ 21 వోడ్కా వంటి బ్రాండ్ల కింద తన విక్రయాలను నిర్వహిస్తోంది.


# పోస్టల్ కస్టమర్లకు అలర్ట్..

**న్యూఢిల్లీ, జూన్ 22:** దేశంలోని కోట్లాది మంది గ్రామీణ, పట్టణ ప్రజలు ఎన్ని బ్యాంకింగ్ సంస్థలు వచ్చినా ఇప్పటికీ వారు నమ్మేది పోస్టల్ సర్వీసులే. అయితే ఈ సారి స్కామర్లు పోస్టల్ వినియోగదారులను టార్గెట్ చేయడంతో చాలా మంది నష్టపోతున్నారు. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. మోసగాళ్లు ఇప్పటికే దేశంలో అనేక కొత్త పద్ధతులను వినియోగించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అనేక ప్రభుత్వ సంస్థల పేర్లను ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. అయితే తాజాగా వీరు ఇండియా పోస్ట్ పేరును పెద్ద స్థాయిలో మోసాలకు వినియోగించడం వెలుగులోకి వచ్చింది. ఈ కొత్త రకం మోసంలో ముందుగా ఇండియా పోస్ట్ పేరుతో మోసగాళ్లు ప్రజలకు మెసేజ్ పంపిస్తున్నారు. వారు ఆ మెసేజ్‌లో ఒక వెబ్ లింక్ పంపుతారు. మీకు పార్శిల్ డెలివరీ కోసం 48 గంటల్లో చిరునామాను ఇవ్వాలని మోసగాళ్లు సదరు మెజేజ్ ద్వారా అడుగుతున్నారు. ఇండియా పోస్ట్ పేరుతో ప్రజలకు వస్తున్న ఈ ఫేక్ మెసేజ్‌పై ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలను హెచ్చరిస్తోంది. ఈ వ్యవహారంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ ద్వారా ప్రజలను జాగ్రత్తగా ఉండాలని కోరుతూ ఒక పోస్ట్ షేర్ చేసింది. నేరగాళ్లు పంపిస్తున్న ఫేక్ మెసేజ్‌లోని లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అందువల్ల ఇలాంటి మెసేజ్‌లతో జాగ్రత్తగా ఉండాలని వారు కోరుతున్నారు. చిరునామాను అప్‌డేట్ చేయాలంటూ ఇండియా పోస్ట్ పేరుతో సైబర్ మోసగాళ్లు పంపిన లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే అవకాశాలున్నాయి. వారు పంపిన లింక్ ద్వారా వ్యక్తుల ఫోన్లలోకి మాల్వేర్ చేర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ ప్రైవేట్ డేటా చోరీకి గురై ప్రజలను అప్రమత్తంగా చేస్తోంది. ఇండియా పోస్ట్ ఇలాంటి సందేశాలను కస్టమర్లకు పంపదని పిఐబి వెల్లడించింది.



# 200% పెరిగిన స్టార్టప్స్

**ముంబై, జూన్ 22:** భారత అంతరిక్ష రంగం సాధించిన ఘనత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచ దేశాలు భళా భారత్ అనే రేంజ్‌లో సక్సెస్ సొంతం చేసుకుంది. అగ్ర రాజ్యాలు సైతం అందుకోలేని కీర్తి సంపాదించింది. వరుస విజయాలతో అలరారుతున్న ఈ రంగంలోకి అడుగుపెట్టేందుకు పలుస్టార్టప్ కంపెనీలు సైతం ముందుకు వచ్చాయి. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా దేశీయ అంతరిక్ష రంగం రూపురేఖలు మారిపోయాయి. అంతరిక్ష రంగం అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాలే కారణమని సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. దాని ఫలితంగానే గత రెండేళ్లలో స్పేస్ స్టార్టప్‌ల సంఖ్య ఏకంగా 200 రెట్లు పెరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తమ ప్రభుత్వం ప్రోత్సహించినట్లు గుర్తు చేశారు. 2021తో పోలిస్తే 2030 నాటికి గ్లోబల్ స్పేస్ ఎకానమీలో భారత్ వాటా 4 రెట్లు పెరగనుందని భావిస్తున్నట్లు చెప్పారు. అంతరిక్ష విభాగానికి సంబంధించి 100 రోజుల ప్రణాళిక, దేశ స్పేస్ రంగం ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తు అవకాశాలు, ఇతర మిషన్ల గురించి నిర్వహించిన సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులను సమీక్షించారు. కేవలం గత 8 నెలల్లోనే దాదాపు వెయ్యి కోట్లు ఈ రంగంలోకి పెట్టుబడులుగా వచ్చినట్లు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని భరోసా ఇచ్చారు. ప్రధాని మోడీ ప్రకటించిన 'అమృత్ కాల్' సమయంలో 'సబ్కా ప్రయాస్'లో భాగంగా అంతరిక్ష రంగంలో 450 ఎంఎస్ఎంఇలు నెలకొల్పబడ్డాయన్నారు. ప్రపంచ స్పేస్ ఇండస్ట్రీలో భారత అంతరిక్ష రంగం వాటా 2 శాతంగా ఉన్నట్లు తెలిపారు. ఇది 2030 నాటికి 8, 2047 నాటికి 15శాతానికి చేరుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఈ రంగంలో భారీ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉన్నట్లు చూస్తున్నామన్నారు.




# క్రెడ్-ఫోన్‌పేపై ఆర్‌బిఐ కొత్త రూల్స్

**ముంబై, జూన్ 22:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. అయితే ఈ సారి ఆ ప్రభావం ఫిన్ టెక్ కంపెనీలతో పాటు క్రెడిట్ కార్డు యూజర్లపై కూడా పడుతోంది. దేశంలోని ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్ పే, క్రెడ్, బిల్ డెస్క్, ఇన్ఫిబీమ్ అవెన్యూస్ వంటి సంస్థలపై ఆర్‌బిఐ తాజా నిర్ణయం ప్రభావం ప్రతికూలంగా పడుతోంది. రిజర్వ్ బ్యాంకు ప్రస్తుతం దేశంలోని క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులను ఆర్‌బిఐ కేంద్రీకృత బిల్లర్ నెట్‌వర్క్ ద్వారా మళ్లించాలని అన్ని ఫిన్‌టెక్, బ్యాంకింగ్ సంస్థలను ఆదేశించింది. కొత్త నిబంధనలు జులై 1 నుంచి అమల్లోకి రాబోతున్నాయి. దేశంలోని క్రెడిట్ కార్డుల వ్యాపారంలో అగ్రగామిగా కొనసాగుతున్న ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలైన యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు ఇప్పటి వరకు క్రెడిట్ కార్డు చెల్లింపుల కోసం ఆర్‌బిఐ పేర్కొన్న విధంగా బిబిపిఎస్‌ని ప్రారంభించలేదు. వాస్తవానికి ఈ బ్యాంకులు సంయుక్తంగా దేశంలో దాదాపు 5 కోట్ల కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులను కస్టమర్లకు జారీ చేసిన విషయం విదితమే. అయితే జూన్ 30 లోపు అన్ని క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులను భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా పూర్తి చేయాలని ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు స్పష్ట మైన ఆదేశాలను జారీచేసింది. వాస్తవానికి ఫోన్ పే, క్రెడ్ వంటి ఫిన్ టెక్ కంపెనీలు ఇప్పటికే బిబిపిఎస్ సభ్యులుగా ఉన్నప్పటికీ, క్రెడిట్ కార్డులను జారీచేసిన ఆర్థిక, బ్యాంకింగ్ సంస్థలు తమ తరపు నుంచి ఆదేశాలను పాటించనందున జూన్ 30 తర్వాత సదరు ఫిన్ టెక్ సంస్థలు బిల్లులను ప్రాసెస్ చేయలేవని వెల్లడైంది. ఈ ఫిన్‌టెక్‌లు సజావుగా నడవాలంటే రుణదాతలు జూన్30లోపు ఆర్‌బిఐ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. అయితే ఆర్‌బిఐ తన నిబంధనను పాటించేందుకు 90 రోజులు గడువు కావాలని ఒక ప్రధాన చెల్లింపుల సంస్థ సిఇఒ కోరినట్లు తెలుస్తోంది.



# వాణిజ్యం

# కంది, శనగపప్పు నిల్వలపై పరిమితులు

**న్యూఢిల్లీ, జూన్ 22:** కంది, శనగ పప్పు నిల్వలపై కేంద్రం పరిమితులు విధించింది. టోకు వర్తకులు 200 మెట్రిక్ టన్నులు, రిటైలర్లు 5 మెట్రిక్ టన్నులు, ప్రి రిటైల్ అవుట్‌లెట్‌లో 5 మెట్రిక్ టన్నులు, బిగ్ చెయిన్ రిటైలర్లు డిపోల్లో 200 మెట్రిక్ టన్నులకు మించి నిల్వలు ఉంచుకోవడానికి వీల్లేదని కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. శనగపప్పుతో పాటు కాబూలీ శనగలకు ఈ నిల్వల పరిమితులు వర్తిస్తాయని తెలిపింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వచ్చి సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపింది. మిల్లర్లు చివరి మూడు నెలల ఉత్పత్తి, వార్షిక మిల్లింగ్ సామర్థ్యంలో 25 శాతం ఏదిఎక్కువైతే అంతవరకూ నిల్వ ఉంచుకోవచ్చని పేర్కొంది. దిగుమతిదారులు కస్టమ్స్ క్లియరెన్స్ వచ్చిన 45రోజులకు మించి దిగుమతి చేసుకున్న సరుకును నిల్వ ఉంచడానికి వీల్లేదని తెలిపింది. అన్ని వ్యాపార సంస్థలూ తమ వద్ద ఉన్న నిల్వల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించింది. ఒకవేళ ప్రస్తుతం విధించిన పరిమితులకు మించి ఎవరి దగ్గరైనా నిల్వలు ఉంటే జులై 12 నాటికి పరిమితులకు లోబడి వాటిని తీసుకురావాలని పేర్కొంది. నిత్యావసరాల ధరలను నియంత్రణలో ఉంచడానికే ఈ పరిమితి విధించినట్లు కేంద్రం తెలిపింది.



# సమ్మెకు పిలుపునిచ్చిన టాటా ఉద్యోగులు!

**ముంబై, జూన్ 22:** టాటాలకు ఒకదాని తర్వాత మరొక వ్యాపారంలో కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. 2024 టాటాలకు కలిసిరాలేదని చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు ఇండియాలోని వ్యాపారాల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రూప్ ప్రస్తుతం ఇతర దేశాల్లోని వ్యాపార కార్య కలాపాల్లో ఎదురైన సమస్యలతో సతమతమవుతోంది. వివరాల్లోకి వెళితే, బ్రిటన్‌లోని టాటా గ్రూప్ నిర్వహి స్తున్న టాటా స్టీల్ కంపెనీలో కష్టాలు పెరిగాయి. బ్రిటన్ లోని టాటా స్టీల్‌లో పనిచేస్తున్న దాదాపు 1500 మంది ఉద్యోగులు జులై 8 నుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. అయితే మరోపక్క యాక్సిస్ సెక్యూరిటీస్ కంపెనీ షేర్లకు తాజా టార్గెట్ ధరను రూ.197కి పెంచుతూ తన అంచనాలను ప్రకటించింది. దీనికిముందు బ్రిటన్ టాటా స్టీల్ కంపెనీ అందులో పని చేస్తున్న దాదాపు 2800 మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తోంది. టాటా స్టీల్ యుకె కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేసే లక్ష్యంతో బ్రిటన్‌లోని ఉక్కు కార్మికులు సమ్మె చేయడం 40యేళ్లలో ఇదే తొలిసారని యునైట్ యూనియన్ పేర్కొంది. ప్రస్తుతం టాటాస్టీల్ యుకెలో 8వేల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. మొత్తం కోత విధించిన దాదాపు 2,500 ఉద్యోగాలు వచ్చే 18నెలల్లో పోయే అవకాశం ఉందని కంపెనీ జనవరిలో తెలిపింది. 500 మిలియన్ పౌండ్ల ప్రభుత్వ డబ్బు మద్దతుతో తక్కువ కార్బన్ ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్‌లకు మారడం ద్వారా నష్టపోతున్న యుకె వ్యాపారాన్ని తట్టుకునేందుకు టాటా గ్రూప్ జనవరిలో మూసివేతలను ప్రకటించింది. యూనియన్ సమ్మె నిర్ణయంపై టాటా స్టీల్ ప్రతినిధి స్పందిస్తూ, సమ్మె చర్యకు పిలుపునిచ్చేందుకు యూనైట్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం తమను నిరాశకు గురి చేసినట్లు పేర్కొన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.